
RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక

VOICE OF INDIAN



Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి: 19 సంచిక:192 హైదరాబాద్, శనివారం, 1 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## 'నాకు సొంతిల్లు లేదు కానీ.. అదే ఎ కల': దిల్లీ ఎన్నికల ప్రచారంలో మోదీ

దిల్లీ: తనకు సొంతిల్లు లేదని, కానీ ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఉండాలన్నది తన కల అని ప్రధాని నరేంద్రమోదీ ( అన్నారు. తన రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవడానికి ఆమ్‌ఆద్మీపార్టీ (%ూూా%) దేశ రాజధానిని ఒక ఏటీఎంలా మార్చిందని



విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దిల్లీలోని ద్వారకా ప్రాంతంలో మోదీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆప్‌పై విమర్శలు గుప్పించారు.

"నాకు సొంతిల్లు లేకపోయినా.. ప్రతి పేదవాడికి కాంక్రీట్ ఇల్లు ఉండాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని ఆప్ అడ్డుకుంటోంది. దిల్లీలో పేదల కోసం కేంద్రం నిర్మించిన ఇళ్లను ఆప్ కేటాయించడం లేదు. కోట్ల రూపాయలతో శీష్‌మహల్‌ను నిర్మించుకున్నవారికి ఈ పేదల బాధ అర్థంకాదు. పేదల సొంతిల్లు కలను తీర్చేందుకు ఇక్కడ భాజపా ప్రభుత్వం ఏర్పడాలి" అని మోదీ అన్నారు.

"మేము దిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన వెంటనే ఆప్ అవినీతిపై చర్యలు తీసుకుంటాం. దోపిడీకి పాల్పడిన వారిని జవాబుదారీ చేస్తాం. వారు తీసుకున్న వాటిని వెనక్కి రప్పిస్తాం. అసెంబ్లీ మొదటి సెషన్‌లోనే కాగ్ నివేదికను సమర్పిస్తాం. అది ఆప్ సర్కార్ కుంభకోణాలను బయటపెడుతుంది'' అని వ్యాఖ్యానించారు. దేశాన్ని పాలించే అవకాశాన్ని తనకు ప్రజలు పలుమార్లు కల్పించారని, అలాగే దిల్లీని పరిపాలించే అవకాశాన్ని ఇవ్వాలని ఓటర్లను కోరారు. ఆప్ అందరితో గొడవలు పెట్టుకోవడంలో బిజీగా ఉ ందని మండిపడ్డారు. యమునా నదిని విషతుల్యం చేశారంటూ అరవింద్ కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి మోదీ ఈ విధంగా వ్యాఖ్యానించారు.

దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ దిల్లీలో యమునా నది కాలుష్యంపై రగడ నానాటికి ముదురుతోంది. ఎన్నికలను ప్రభావితం చేయడానికి హరియాణా ముఖ్యమంత్రి కుట్రచేస్తున్నారని కేజ్రీవాల్ ఆరోపించారు. "జనవరి 15 తర్వాత ఆశ్చర్యకరంగా నీటిలో అమ్మోనియం మోతాదు అధికమైనట్లు గుర్తించాం. దానికి మమ్మల్ని బాధ్యులను చేయాలని కుట్ర పన్నినట్లు పసిగట్టిన సీఎం ఆతిశీ ఈ విషయం ప్రజలకు తెలిసేలా చేశారు. మేం చేస్తున్న పోరాటం వల్ల ఇప్పుడు నీటిలో అమ్మోనియం స్థాయిలు 2.1కు తగ్గాయి. దీన్నిబట్టి ఇందులో హరియాణా ప్రభుత్వ హస్తం ఉన్నట్లు స్పష్టమవుతోంది" అని కేజ్రీవాల్ అన్నారు.

## ఫామ్‌హౌస్‌లో ఉండి చెప్పటం కాదు.. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం: రేవంత్‌రెడ్డి

%మొగిలిగిద్ద: ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను భారాస అప్పుల రాష్ట్రంగా మార్చిందని సీఎం రేవంత్‌రెడ్డి ( ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు.

"రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ.18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధికారంలోకి వచ్చిన



60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. మీలాగా మాట తప్పే వ్యక్తిని కాదు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని అనేక హామీలు ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌ది. పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు వెళ్తే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి.. ఇక్కడి ప్రాజెక్టులను పండబెట్టారు"

సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు

"కేసీఆర్ రద్దైన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. భారాస పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చాం. సోషల్ మీడియాలో నాకంటే ఎక్కువ లైక్‌లు వచ్చాయంటున్నారు. కేంద్రమంత్రి, సీఎంగా చేసిన కేసీఆర్ సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొంటే. మీరో.. నేనో తేల్చుకుందాం. ప్రజలు బాధపడుతున్నారని కేసీఆర్ అంటున్నారు. ఎవరూ బాధపడటం లేదు. రూ.2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ రూ.10లక్షలు, రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నాం" అని సీఎం వివరించారు.

## కేజ్రీవాల్‌కు బిగ్ షాక్.. ఎన్నికల వేళ ఏడుగురు ఎమ్మెల్యేలు రాజీనామా

దిల్లీ: మరో ఐదు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల ( పోలింగ్ జరగనున్న వేళ దిల్లీలో కేజ్రీవాల్ (ు గట్టి షాక్ తగిలింది. భాజపాతో నువ్వా నేనా అన్నట్లుగా పోటీ నెలకొన్న అత్యంత కీలక సమయంలో ఏడుగురు ఎమ్మెల్యేలు ఆమ్ ఆద్మీ పార్టీని వీడారు.



పార్టీలో తమ ప్రాథమిక సభ్యత్వాలకు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు భావనా గౌర్, మదన్‌లాల్ కేజ్రీవాల్‌పైనా, పార్టీపైన విశ్వాసం కోల్పోయినట్లు తెలిపారు. ఈ మేరకు ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు లేఖలు పంపారు. 'మీ పట్ల, పార్టీ పట్ల విశ్వాసం కోల్పోయాను. అందువల్లే ఈ నిర్ణయం తీసుకున్నా. దయచేసి నా రాజీనామాను ఆమోదించండి' అని కేజ్రీవాల్‌కు రాసిన లేఖలో భావనా గౌర్ పేర్కొన్నారు.

ఆప్‌లో అవినీతి, ఇతర అంశాలను లేవనెత్తుతూ పలువురు ఎమ్మెల్యేలు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టారు. తనతో పాటు, మరో ఆరుగురు ఎమ్మెల్యేలు ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ఎమ్మెల్యే మదన్‌లాల్ తెలిపారు. రాజీనామా చేసిన వారిలో త్రిలోక్‌పురి ఎమ్మెల్యే రోహిత్ మెహ్రౌలియా, జనక్‌పురి ఎమ్మెల్యే రాజేశ్ రిషి, కస్తూర్బానగర్ ఎమ్మెల్యే మదన్‌లాల్, మెహ్రౌలి ఎమ్మెల్యే నరేశ్ యాదవ్‌తో పాటు పవన్ శర్మ (ఆదర్శ్‌నగర్) బీఎస్ జూన్ (బిజ్వాసన్) ఉన్నారు. వీరంతా తమ రాజీనామా లేఖలను దిల్లీ అసెంబ్లీ స్పీకర్ రాం నివాస్ గోయెల్‌కు పంపినట్లు మదన్‌లాల్ వెల్లడించారు.

అయితే, ఈసారి ఎన్నికల్లో తిరిగి పోటీ చేసేందుకు వీరెవరికీ ఆప్ నుంచి అవకాశం రాకపోవడం గమనార్హం. మొత్తం 70 స్థానాలు ఉన్న దిల్లీ అసెంబ్లీకి ఫిబ్రవరి 5న ఎన్నికల పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన భుజంగరావు, రాధాకిషన్‌రావు

ని భుజంగరావు, మాజీ ఓఎస్డీ పి.రాధాకిషన్‌రావులు శుక్రవారం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. వీరిద్దరికీ గురువారం హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

రూ.లక్ష వ్యక్తిగత బాండుతోపాటు అంతే మొత్తానికి మరో రెండు పూచీకత్తులను సమర్పించాలని ఆదేశించింది. పాస్‌పోర్టులు కింది కోర్టులో స్వాధీనం చేయాలంది. 8 వారాలపాటు ప్రతి సోమవారం దర్యాప్తు అధికారి ముందు హాజరుకావాలని షరతు విధించింది. చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు వ్యక్తిగత బాండుతో పాటు పూచీకత్తులు సమర్పించడంతో ఇవాళ సాయంత్రం ఇద్దరినీ జైలు నుంచి





విడుదల చేశారు. భుజంగరావు, రాధాకిషన్‌రావు ఇద్దరూ దాదాపు 10 నెలలుగా చంచల్‌గూడ జైల్లోనే ఉన్న విషయం తెలిసిందే.



## సోనియా గాంధీ వ్యాఖ్యలు సరికాదు: రాష్ట్రపతి భవన్

దిల్లీ: బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలను రాష్ట్రపతి కార్యాలయం తప్పుబట్టింది. దేశంలోనే అత్యున్నత వ్యక్తి గౌరవానికి భంగం వాటిల్లేలా ఆమె ప్రవర్తించారని పేర్కొంది. రాష్ట్రపతి ప్రసంగంపై కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు దురదృష్టకరమని తెలిపింది. ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. కాంగ్రెస్ నేతలు మాట్లాడకుండా ఉండాల్సిందని హితవు పలికింది.

"నిజాన్ని ఎవరూ దాచలేరని రాష్ట్రపతి కార్యాలయం చెప్పదలచుకుంది. ప్రసంగం సమయంలో రాష్ట్రపతి అలసిపోయినట్లు కాంగ్రెస్ నేతలు చేసిన వ్యాఖ్యలు అవాస్తవం. ఆమె అసలు అలసిపోలేదు. అణగారిన వర్గాలు, మహిళలు, రైతుల కోసం మాట్లాడుతున్నప్పుడు ఆమెకు అలసట దరిచేరదు. రాష్ట్రపతి ప్రసంగంపై వ్యాఖ్యలు చేసిన నాయకులకు భారతీయ భాష, యాసలతో పరిచయం లేకపోయి ఉండొచ్చు. అందుకే రాష్ట్రపతి అలసిపోయినట్లు వాళ్లకు అనిపించొచ్చు. ఏదేమైనా రాజ్యాంగబద్ధంగా అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తి గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. ఎట్టిపరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదు" అని రాష్ట్రపతి భవన్ ఓ ప్రకటనలో తెలిపింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం పూర్తయిన అనంతరం సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను మీడియా పలకరించింది.

## ఎన్టీఆర్ మార్గ్ లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ వాకథాన్ కార్యక్రమం ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్‌శుక్రవారం నాడు ఎన్టీఆర్ మార్గ్ లో రోడ్ సేఫ్టీ అవేర్నెస్ కార్యక్రమం జరిగింది. రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పై ప్లకార్డులు ప్రదర్శిస్తూ వాకథాన్ లో విద్యార్థులు ,రవాణా శాఖ అధికారులు పాల్గోన్నారు. రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ ర్యకార్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బలమూరి వెంకట్ , రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, , కార్పొరేటర్ విజయారెడ్డి , రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ , జేటీసీ లు తదితరులు పాల్గోన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రహదారి భద్రత మన అందరి బాధ్యత. ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల మన అందరికీ అవగాహన కలిగించుకున్నాం. రోజూ వారి జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్న వారిని ఒక్కరినైన కాపాడితే మన జీవితంలో మనకి తృప్తిని ఇచ్చేది గా భావిస్తాం.. 25 సంవత్సరాలలో రాజకీయంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నాం. ఇది రవాణా శాఖ ముఖ్యమైన కార్యక్రమం. కేంద్ర మంత్రి గడ్కారీ రోడ్డు భద్రత వారోత్సవాలు నుండి ప్రాధాన్యత ను పెంచి రోడ్డు భద్రత మాసోత్సవాలు చేశారుదాదాపు 15 లక్షల మంది విద్యార్థులను ప్రజలను భాగస్వామ్యం చేసి 33 జిల్లాల్లో అనేక కార్యక్రమాలు చేసిన రవాణా శాఖ అధికారులకు అభినందనలు. ప్రభుత్వం చేయాల్సిన కార్యక్రమాలు చేస్తుంది.

భారత శక్తి
VOICE OF INDIAN

# ఈ సారైనా సామాన్యుడికి పెద్ద పీట వేస్తారా

2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే కసరత్తు పూర్తయింది. హల్వా వండే కార్యక్రమం కూడా పూర్తి కావడంతో.. దేశవ్యాప్తంగా ఫిబ్రవరి ఒకటో తేదీన నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ గురించే సర్వత్రా ఆసక్తి నెలకొంది. బడ్జెట్ విషయంలో చాలావరకు మనకు తెలియని పదాలే ఉంటాయి. అయితే ఇందులో బ్లాక్ బడ్జెట్ అనేది ప్రత్యేకంగా ఉంటుంది.. ఇది దేశ ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా ప్రభావితం చేయగలదు.. 1971 లో భారత్- పాకిస్తాన్ మధ్య యుద్ధం జరిగినప్పుడు.. దేశ ఆర్థిక రంగం తీవ్రమైన ఒడిదుడుకులు ఎదుర్కొంది. ఆ సమయంలో దేశ ఖజానా తీవ్రంగా ప్రభావితమైంది. అదే సమయంలో కరువు, ఇతర ప్రకృతి వైపరీత్యాలు దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. వ్యవసాయ ఉత్పత్తులు కూడా క్షీణించాయి. పంటల కొరత తీవ్రంగా ఉండడంతో ఆహార ధాన్యాలు ఉత్పత్తి దారుణంగా పడిపోయింది. ఫలితంగా దేశాన్ని కరువు, ఆకలి ఇబ్బంది పెట్టాయి. భారత ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్రంగా ఒత్తిడి తీసుకొచ్చాయి. నాటి ఆర్థిక శాఖ మంత్రి యశ్వంతరావు బి. చవాన్ 1973-74 కాలంలో ఆర్థిక బడ్జెట్ ప్రవేశపెట్టారు. నాటి బడ్జెట్లో 550 కోట్ల ఆర్థిక లోటు గురించి ఆయన ప్రకటించారు. దీంతో దేశ ఆర్థిక పరిస్థితి మరింత అనిశ్చితంగా ఉందని నాడు అందరికీ అర్థమయిపోయింది. 550 కోట్ల లోటు బడ్జెట్ అంటే ఆ రోజుల్లో చాలా పెద్దదని ఇప్పటి ఆర్థిక నిపుణులు చెబుతుంటారు.నాడు బడ్జెట్ ప్రవేశ పెట్టుకుంటూ చవాన్ కీలక వ్యాఖ్యలు చేశారు.." కరువు, ప్రకృతి వైపరీత్యం, యుద్ధం వల్ల దేశ ఆర్థిక పరిస్థితి దిగజారింది. కరువు కారణంగా దేశంలో ఆహార ధాన్యాలు ఉత్పత్తి తగ్గిపోయింది. తద్వారా బడ్జెట్ లోటు పెరిగింది. కరువు, ద్రవ్యలోటు వల్ల దేశ ఆర్థిక విధానాలు ఎదుర్కొన్నాయి. ఈ బడ్జెట్లో అందువల్లే ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకుంది.. బొగ్గు గనులు, బీమా కంపెనీలు, ఇండియన్ కాపర్ కార్పొరేషన్ వంటి కీలక రంగాలను జాతీయీకరణ పరిధిలోకి తీసుకొస్తున్నాం. దీనికోసం 56 కోట్లు కేటాయిస్తున్నామని" చవాన్ వెల్లడించారు.. నాడు బొగ్గు గనులను జాతీయం చేయడం వల్ల దేశంలో కిందన రంగం అభివృద్ధి చెందింది.. ఆ నిర్ణయం దేశ ఆర్థిక స్థితిపై తీవ్రమైన ప్రభావం చూపించాయి.. నాడు ప్రధానమంత్రిగా ఉన్న ఇందిరాగాంధీ ఈ బడ్జెట్ ను బ్లాక్ బడ్జెట్ గా పేర్కొన్నారు. నాడు తీసుకున్న నిర్ణయాలు, ప్రణాళికలు దేశ అభివృద్ధిపై ప్రభావం చూపించాయి. అనిశ్చితి నుంచి.. పెట్టుబడులను కోల్పోయే భయం నుంచి.. వృద్ధి తగ్గడం నుంచి ఉపశమనం కల్పించాయి. ఆ తర్వాత ప్రభుత్వం ఖర్చులను పూర్తిగా తగ్గించుకు. ఆర్థిక క్రమశిక్షణను పాటించింది. ఫలితంగా దేశంలో తాత్కాలిక పేదరికాన్ని తగ్గించడానికి నాటి బడ్జెట్ ఒక సంజీవని లాగా పని చేసింది.ఇక 2025లో బడ్జెట్ గురించి రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆర్థిక విధానాలు, ప్రణాళికలపై ప్రభుత్వం మరింత లోతుగా వెళుతున్నట్టు తెలుస్తోంది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడతారు.. బడ్జెట్ కోసం ఇప్పటికే వివిధ రంగాల నుంచి, పరిశ్రమల అధిపతుల నుంచి ప్రభుత్వం ప్రతిపాదనలను స్వీకరించింది.. అయితే ఈసారి బడ్జెట్లో పన్ను మినహాయింపు, చైనా నుంచి వచ్చే వస్తువులపై విధించే సుంకాలే ప్రధాన అంశాలుగా ఉంటాయని తెలుస్తోంది.2020 నాటి బడ్జెట్లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కొత్త పన్ను విధానం ద్వారా పన్ను రేట్లను తగ్గించారు. అందులో చాలా మినహాయింపులు ఇచ్చారు. దీంతో పన్నుల ప్రక్రియను సులభతరం చేశారు. సంప్రదాయ పన్ను ప్రయోజనాలను వదులు కోవడానికి సిద్ధంగా ఉన్న వారికి స్వల్ప పన్ను రేట్లు ఇస్తామని వాగ్దానం చేశారు. దీంతో ప్రత్యామ్నాయంగా ఆరు శ్లాబ్లతో కూడిన పన్ను విధానాన్ని తీసుకు వచ్చారు. అయితే 2021, 2022 బడ్జెట్లో కొత్త పన్ను విధానం అమలు చేయలేదు. కానీ 2023 బడ్జెట్లో గణనీయమైన మార్పులను తీసుకు వచ్చారు. ఇక 2024 బడ్జెట్లో మాత్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మరి ముఖ్యంగా జీతం తీసుకునే ఉద్యోగులు, పెన్షనర్లకు లబ్ది చేకూర్చారు. దీంతో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 75,000కి పెంచారు. అలాగే ప్రైవేట్ రంగంలో పని చేసే ఉద్యోగులు.. నేషనల్ పెన్షన్ సిస్టమ్లో పెట్టుబడుల కోసం వారి ప్రాథమిక జీతంలో 14% వరకు తగ్గింపునకు అర్హులుగా నిర్ణయించారు.అయితే 2025లోఇంకా సరళతరమైన పన్నువిధానాన్ని తీసుకొస్తారన్న అంచనాతో పాటు గంపెడాశతో ఉన్నారు ఉద్యోగులు. మామూలుగా వేతన జీవుల వెతలు తీరాలంటే.. ప్రస్తుత స్లాబ్ విధానంలో కొన్ని మార్పులు చేయాలని కోరుతున్నారు. రూ. 10లక్షల లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ లేకుండా.. రూ. 10లక్షలకు పైన ఉన్నవారికి మాత్రమే టాక్స్ విధించాలని కోరుతున్నారు. అంటే రూ. 10లక్షలకు పైగా ఆదాయం ఉన్నవారికి 10శాతం రూ. 20లక్షలకు పైగా ఉన్నవారికి 20శాతం.. రూ. 30లక్షలకు పైగా ఉన్నవారికి 30శాతం టాక్స్ విధానం ప్రవేశపెడితే అన్ని వర్గాలకు లాభదాయకమని ప్రజల నుంచి వస్తున్న ప్రధాన డిమాండ్.ఐటీ ఫైల్ చేసినవాళ్ల లెక్కలు చూస్తే.. 2014లో 3కోట్ల 65లక్షలమంది ఐటీ ఫైల్ చేయగా.. అది 2024కు రెట్టింపు అయింది. గతేడాది 7కోట్ల 53లక్షలమంది ఐటీ రిటర్న్లు ఫైల్ చేశారు. ఐటీ ఫైల్ చేసిన వాళ్లు డబుల్ అయితే.. ప్రభుత్వానికి టాక్స్ రూపంలో వచ్చే ఆదాయం నాలుగు రెట్లు పెరిగింది. 2019-20కాలంలో కార్పొరేట్ పన్ను రూ. 5లక్షల56వేల 876 కోట్లుంటే.. ఆదాయ పన్ను రూ. 4లక్షల95వేల 654కోట్లు మాత్రమే ఉండేది. అయితే కేంద్రం తీసుకొచ్చిన కొత్త పన్ను విధానం..

# బడ్జెట్ సెషన్ కు జగన్



విజయవాడ, జనవరి 31

అధికారం వేరు. అపోజిషన్ రోల్ వేరు. పవర్లో ఉన్నప్పుడు ఆదేశాలు ఇస్తే అంతా అధికారులు చూసుకుంటారు. అపోజిషన్లోకి వచ్చే సరికి సీన్ మారిపోతుంది. అధికారులు ప్రతిపక్ష పార్టీని పట్టించుకోరు. పార్టీ నేతలు సైలెంట్ అయిపోతారు. అలాంటప్పుడే అధినేత అన్నింటికి ముందుండి పోరాడాలి. క్యాడర్, లీడర్లలో ధైర్యం కల్పించాలి.అప్పుడే ప్రజా సమస్యలపై పోరాడేందుకు, ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు ప్రజలు, పార్టీ నేతలు అందరూ కలసి వస్తారు. ఇప్పటి దాకా ఇలాంటి వ్యూహం రచించడంలో ఫెయిల్ అయిన జగన్..ఇప్పుడు అలాంటి మాస్టర్ ప్లానే వేస్తున్నారట. గతంలో అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉండాలని భావించిన జగన్..ఇప్పుడు రూటు మార్చినట్లు చెబుతున్నారు.ఏపీలో కూటమి సర్కార్ పవర్లోకి వచ్చి ఏడు నెలలు గడిచిపోతుంది. ఇప్పటికే మూడు విడతలుగా సమావేశం అయింది. తొలిసారి సమావేశాలు జరిగినపుడు సభ్యులు అంతా ప్రమాణం చేశారు. దానికి జగన్ సహా ఆయన పార్టీ ఎమ్మెల్యేలు అందరూ హాజరయ్యారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగానికి జగన్, ఆ పార్టీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు.తర్వాత పది రోజుల పాటు జరిగిన కీలక అసెంబ్లీ సమావేశాలకు మాత్రం ఆయన హాజరు కాలేదు. ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదనే శాసనసభ సమావేశాలకు వెళ్లడం లేదంటూ చెప్పుకొచ్చారు జగన్. ప్రెస్మీట్ల ద్వారానే ఎప్పటికప్పుడు కూటమి ప్రభుత్వ తీరును ఎండగడుతామంటూ చెప్పుకొచ్చారు. కానీ ఇప్పుడు వ్యూహం మారిందంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. అసెంబ్లీ బడ్జెట్ సెషన్కు హాజరవడమే బెటర్ అనే ఆలోచనకు వచ్చినట్లు చెబుతున్నారు.ఫిబ్రవరి మూడోవారం నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరిగే అవకాశం ఉంది. ఈసారి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది ప్రభుత్వం. సేమ్టైమ్ ఈ మధ్యే వైసీపీకి కీలక నేతలు గుడ్బై చెప్పేశారు. విజయసాయిరెడ్డి లాంటి నేతలు పార్టీని వీడిన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా..బడ్జెట్ సెషన్కు హాజరు కావాలని జగన్ భావిస్తున్నారటగతంలో వైసీపీ అసెంబ్లీకి దుమ్మా కొట్టడంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అసెంబ్లీ సమావేశాలకు హాజరుకానప్పుడు ఎమ్మెల్యేలుగా ఎందుకు గెలవడం రాజీనామాలు చేయవచ్చు కదా అని కాంగ్రెస్ సహా కొన్ని పార్టీలు విమర్శించాయి. ఒక విధంగా చూస్తే అసెంబ్లీకి వెళ్ళకుండా ఉండిపోవడంతో వైసీపీకి మైనస్ అయిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. ప్రతిపక్షానికి ప్రధాన పోరాట క్షేత్రమే అసెంబ్లీ అన్నట్లుగా ఉంటుంది. అసెంబ్లీ సమావేశాలను వేదికగా మార్చుకునే వైసీపీ ప్రభుత్వం మీద పోరు ప్రకటించి..బంపర్ విక్టరీ కొట్టారు సీఎం చంద్రబాబు.ఇలాంటి విషయాలన్నీ పరిగణలోకి తీసుకున్న వైసీపీ అధినాయకత్వం బడ్జెట్ సెషన్కు అటెండ్ అయితే ఎలా ఉంటుందని ఆలోచిస్తుందట. ఒకవేళ ప్రభుత్వం తీరును నచ్చక వాకౌట్ చేసినా..లేక నిరసన తెలిపితే మార్షల్స్ ఎత్తికెళ్లినా..మీడియా కవరేజ్ వస్తుందని..ఇదంతా పబ్లిక్లోకి వెళ్లేందుకు అవకాశం ఉంటుందని భావిస్తున్నారట. ప్రెస్మీట్ల ద్వారా తమ వాయిస్ బలంగా ప్రజల్లోకి వెళ్లడం లేదని అనుకుంటున్నారట. అందుకే అసెంబ్లీకి వెళ్లాలా.? వద్దా అని దానిపై పార్టీ ముఖ్యులతో మాట్లాడి డిసైడ్ కానున్నట్లు తెలుస్తోంది.ఇక బడ్జెట్ సెషన్కు హాజరుపై జగన్ నిర్ణయం మార్చుకోవడం కూడా రాజకీయ వ్యూహంలో భాగమేనని అంటున్నారు. ఈసారి కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ను ప్రవేశపెట్టబోతోంది. దాంతో ఏయే రంగాలకు ఎంత కేటాయింపులు ఉంటాయన్నది స్పష్టం చేయనున్నారు. కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ మీద కూడా బడ్జెట్లో ప్రస్తావన ఉంటుందా లేదా అన్నది కూడా చర్చగా ఉంది.వీటిన్నింటిపై కూడా అసెంబ్లీ వేదికగానే జగన్ ఏపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారని అంటున్నారు. అంతేకాదు గత ప్రభుత్వంలో తప్పులు జరిగాయని పదే పదే ఆరోపిస్తున్న వాటికి కూడా ఆయన అసెంబ్లీలో జవాబు చెబుతారనే వాదన కూడా వినిపిస్తుంది. వైసీపీ బడ్జెట్ సెషన్కు హాజరైతే మాత్రం ఈసారి హాట్ హాట్గానే సభ జరిగే అవకాశం ఉంది.ఫిబ్రవరి 3న ఫీజు రీయింబర్స్మెంట్పై భారీ ఆందోళనకు సిద్ధమైంది వైసీపీ. అదే రోజు జగన్ లండన్ నుంచి ఏపీకి రానున్నారు. ఈ నేపథ్యంలో భారీ ఆందోళనను వాయిదా వేశారు. ఫిబ్రవరి 4న పార్టీ ముఖ్యులతో జగన్ ప్రత్యేక సమావేశం కానున్నారు. ఆ మీటింగ్లో అసెంబ్లీ సెషన్కు హాజరుపై డెసిషన్ తీసుకుంటారని తెలుస్తోంది. శాసనసభ సభా సమావేశాల్లో మాట్లాడేందుకు సమయం ఇవ్వకపోతే..లేక ప్రభుత్వం తాము అడిగిన సబ్జెక్ట్ మీద చర్చకు సిద్ధపడకపోతే సెషన్ నుంచి వాకౌట్ చేసి..జిల్లాల పర్యటనలకు సిద్ధపడితే ప్రజల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుందని అంచనా వేస్తున్నారట.అసెంబ్లీకి వెళ్లకుండా ప్రెస్మీట్లకే పరిమితమై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే పెద్దగా ప్రయోజనం ఉండటం లేదన్న భావనలో వైసీపీ ఉందట. ఇప్పటికే శాసనమండలికి ఎమ్మెల్సీలు హాజరవుతున్నారు. ప్రతిపక్ష నేతగా బొత్స అక్కడ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో జగన్ కూడా తనతో పాటు పదకొండు మంది ఎమ్మెల్యేలతో బడ్జెట్ సెషన్కు హాజరవడమే బెటర్ అనే ఆలోచనకు వచ్చినట్లు చెబుతున్నారు.వైసీపీ ఓడాక జరిగే తొలి బడ్జెట్ సెషన్లో ఆ పార్టీ ఏ విధమైన అంశాలను లేవనెత్తబోతుంది? కూటమి ప్రభుత్వాన్ని ఎలా ఎదుర్కొంటుంది.? కూటమి ఎమ్మెల్యేలను నిలువరించి జగన్ ప్రభుత్వాన్ని క్వశ్చన్ చేయగలరా.? అనేవి ఆసక్తి రేపుతున్నాయి. జగన్ అసెంబ్లీకి వస్తారా లేదా.? జిల్లాల పర్యటనలు, ఆందోళనలతో జనాల్లోకి వెళ్తారా.? అనేది వేచి చూడాలి మరి.

# పంచ గ్రామాలకు శాశ్వత పరిష్కారం

విశాఖపట్టణం, జనవరి 31 ఎంతో కాలం నుండి అపరిష్కృతంగా ఉన్న సింహాచలం పంచ గ్రామాల సమస్యకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.పంచగ్రామాల్లో సింహాచలం భూముల్లో ఉన్న 12,149 ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయం అమోదం తెలిపింది. ఇందుకు ప్రత్యామ్నయంగా దాదాపు రూ.5,300 కోట్ల విలువ చేసే 610 ఎకరాల ప్రభుత్వ భూమిని సింహాచల దేవస్థానానికి ఇచ్చేందుకు ప్రభుత్వం సంసిద్దత వ్యక్తం చేసినట్టు రెవిన్యూ మంత్రి తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి సింహచల దేవ స్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమస్యకు సంబందించి గతంలో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.పై పలువురు కోర్టుకు వెళ్లారు. ప్రస్తుతం కోర్టులో ఉన్న ఆ కేసులను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం త్వరలోనే చర్యలు చేపడుతుందని మంత్రి వివరించారు.2014-19 మధ్య కాలంలో ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడుఅక్రమ నిర్మాణాలను క్రమబద్ధకరించేందుకు జి.ఓ.నెం. 338, 296 లను జారీ చేశామని ఈ జీవోల కింద విశాఖలో 70 వేల మంది క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్నట్టు మంత్రి వివరించారు. జి.ఓల ప్రకారం రెండేళ్ల కాల వ్యవధిలో ఆ భూములపై లబ్దిదారులకు అన్ని హక్కులు దక్కేలా కన్వేయన్సు డీడ్ కూడా ఇవ్వాలని నిర్ణయించారు.గత ప్రభుత్వం ఆ జి.ఓలను పట్టించుకోకుండా లబ్దిదారులకు న్యాయం చేసే విధంగా స్పందించ లేదని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని స్థానిక శాసన సభ్యులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయడంతో ఆయన సానుకూలంగా స్పందించారని మంత్రి వివరించారు.జి.ఓ.ను 2017లో జారీ చేసిన నేపథ్యంలో అప్పటి నుండే ఈ భూములను క్రమబద్ధీకరించాలని, అప్పటి నుండి రెండేళ్ల కాలవ్యవధి పూర్తి అయిన వాటికి కన్వేయన్సు డీడ్లును కూడా జారీచేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అదే విధంగా రైతులు సాగు చేసుకునే భూములు, కొన్ని కాళీ స్థలాలకు సంబందించి కోర్టులో పలు కేసులు ఉన్నందున, వాటిని కూడా పరిష్కరించరించేందుకు దశల వారీగా ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు.అర్బన్ ల్యాండ్ సీలింగ్లో అదనపు భూములు ఏవైనా ఆక్రమణకు గురైనా, వాటిని పి.ఓ.టి. చట్టం ప్రకారం పదేళ్ల కాల వ్యవధిలో అలియనేట్ చేయాల్సి ఉందని, అయితే అటు వంటి భూములకు కూడా రెండేళ్ల కాలవ్యవధిలోనే కన్వేయన్సు డీడ్లును ఇచ్చేందుకు ఈ సమావేశంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.గాజువాక ఇనాం భూముల క్రమబద్దీకరణకు సంబందించి తమ ప్రభుత్వం 2018లో జి.ఓ.నెం.301 ను జారీచేయగా ఆ జి.ఓ. ప్రకారం దాదాపు 7 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని, ఈ ప్రక్రియ కూడా పూర్తి కాకుండా అపరిష్కృతంగా ఉన్నందున, తిరిగి ఆ జి.ఓ.ను కూడా సవరించి నూతన మార్గదర్శకాలతో నూతన జి.ఓ.ను జారీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు.సింహాచలం దేవస్థానం భూమి సుమారు 420 ఎకరాలు ఆక్రమణకు గురై వాటిలో దాదాపు 12,149 ఇళ్లను నిర్మించుకున్నారని పల్లా శ్రీనివాసరావు చెప్పారు. ఆ ఇళ్లను క్రమబద్ధీకరించేందుకు గతంలో తమ ప్రభుత్వం జి.ఓ.నెం.229 నూ జారీ చేస్తూ 420 ఎకరాల ప్రభుత్వ భూమిని మరో చోట ఇచ్చేందుకు, క్రమబద్ధీకరణ క్రింద వచ్చే ఫీజును కూడా దేవస్థానానికి ఇచ్చేందుకు నిర్ణయించారని చెప్పారు.ఆక్రమణకు గురైన దేవస్థానం భూమి విలువకు తగిన భూమిని ఇవ్వాలని కోరుతూ కొంత మంది కోర్టుకు వెళ్లారని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు 420 ఎకరాలకు బదులుగా 610 ఎకరాలు (సమాన రిజిస్ట్రేషన్ విలువతో) సింహాచలం దేవస్థానానికి బదలాయించాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. దీని రిజిస్ట్రేషన్ విలువ దాదాపు రూ.5,300 కోట్ల వరకూ ఉందన్నారు. పెదగంట్యాడ, గాజువాక, గొల్లలపాలెం తదితర ప్రాంతాల్లో సింహాచలం దేవస్థానానికి 610 ఎకరాల భూమి ఇస్తున్నామన్నారు.దేవస్థానానికి అవసరమైన చందనం చెట్లను పెంచుకునేందుకు అవకాశం ఉన్న చోట భూమి ఇస్తున్నామన్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కోర్టులో కౌంటరు ఫైల్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. రెండు మూడు మాసాల్లో ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గం దొరుకుతుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. గాజువాకలో ఇనాం భూమిని క్రమబద్ధకరించేందుకు కూడా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ భూముల క్రమ బద్దీకరణకు సంబందించి 2015-16 సంవత్సరంలో జి.ఓ. నెం. 301 ను జారీ చేయడం జరిగిందని, దాని కట్ ఆఫ్ తేదీ 2017 తో ముగిసిందన్నారు. అయితే ఆ కట్ ఆఫ్ తేదీని 31.12.2023 వరకూ పొడిగస్తూ నూతన జి.ఓ. ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఇందు వల్ల మరో ఆరు వేల మందికి లబ్ది చేకూరే అవకాశం ఉందన్నారు.

========================

# హిందూపురంలో క్యాంపు రాజకీయాలు

అనంతపురం, జనవరి 31, (న్యూస్ పల్స్)

రాష్ట్రంలో హిందూపురం నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం. టిడిపి ఆవిర్భావం తర్వాత ఆ పార్టీకి అంతా ఏకపక్షమే. అందుకే మరోసారి తన మార్కును చూపించాలని ఎమ్మెల్యే బాలకృష్ణ భావిస్తున్నారు,ఏపీలో ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా జరగనున్నాయి. క్యాంపు రాజకీయాలకు తెర లేవనుంది. మున్సిపాలిటీలతో పాటు నగరపాలక సంస్థలకు సంబంధించి చైర్మన్లు, వైస్ చైర్మన్ ల ఎంపిక జరగనున్న సంగతి తెలిసిందే. వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న పాలకవర్గాల నియామకానికి ఎలక్షన్ కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో చాలా మున్సిపాలిటీలకు సంబంధించి క్యాంపు రాజకీయాలు ప్రారంభమయ్యాయి. తాజాగా హిందూపురం నియోజకవర్గంలో అదే పరిస్థితి నెలకొంది. హిందూపురం మున్సిపాలిటీకి గత కొంతకాలంగా చైర్పర్సన్ లేరు. అధికారులే మున్సిపాలిటీని నడుపుతూ వచ్చారు. అయితే ఇక్కడ చైర్పర్సన్ ఎన్నికకు ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అయితే ఇక్కడ వైసీపీకి మెజారిటీ ఉంది. ఈ ఎన్నికలకు ముందు.. తరువాత పరిణామాలు శరవేగంగా మారాయి. అందుకే ఇప్పుడు సీన్ రివర్స్ అవుతోంది. చైర్ పర్సన్ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా మారింది.మున్సిపల్ ఎన్నికల్లో హిందూపురం మున్సిపాలిటీని వైసీపీ గెలుచుకుంది. ఇక్కడ 38 వార్డులకు గాను 30 వార్డులను వైసిపి ఏకపక్షంగా కైవసం చేసుకుంది. తెలుగుదేశం పార్టీ ఎనిమిది వార్డులకు పరిమితం అయ్యింది. దీంతో మున్సిపల్ పీఠం వైసిపి చేజిక్కించుకుంది. అయితే ఈ ఎన్నికల్లో బాలకృష్ణ హిందూపురం




నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. హ్యాట్రిక్ విజయం సాధించారు. హిందూపురం మున్సిపాలిటీ పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు బాలయ్య బాబు. పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు సైతం శ్రీకారం చుట్టారు. దీంతో వైసీపీకి చెందిన పలువురు కౌన్సిలర్లు టిడిపి వైపు చూశారు. దీంతో 12 మంది వైసీపీ కౌన్సిలర్లను తన వైపునకు లాగేస్తారు బాలయ్య. దీంతో టిడిపి బలం 20 మంది కౌన్సిలర్లకు చేరింది. మున్సిపాలిటీలో టిడిపికి లైన్ క్లియర్ అయింది.మరోవైపు అక్కడ మున్సిపల్ చైర్ పర్సన్ తనంతట తాను రాజీనామా చేయడంతో.. ఎన్నిక అనివార్యంగా మారింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు ఈసీ నిర్ణయించింది. దీంతో తెలుగుదేశం పార్టీ ముందుగానే జాగ్రత్త పడింది. 20 మంది కౌన్సిలర్లతో పటిష్టంగా కనిపిస్తున్న టిడిపి.. వారందరినీ క్యాంపునకు తరలించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 3న మున్సిపల్ కార్యాలయానికి నేరుగా చేరుకునేలా ప్రణాళిక రూపొందించింది. మొత్తానికైతే హిందూపురం మున్సిపల్ కార్యాలయం పై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఖాయమని తేలింది.హిందూపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి అక్కడ గెలుస్తూనే ఉంది టిడిపి. ఈ ఎన్నికల్లో నందమూరి బాలకృష్ణ ఓడించాలని వైసీపీ చాలా విధాలుగా ప్రయత్నాలు చేసింది. సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయితే హిందూపురం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. రకరకాలుగా ప్రయోగాలు చేశారు. కానీ అవేవీ వర్కౌట్ కాలేదు. అయితే అప్పట్లో మున్సిపల్ ఎన్నికల్లో ఏకపక్ష విజయం దక్కేసరికి.. సార్వత్రిక ఎన్నికల్లో అదే రిపీట్ అవుతుందని వైసిపి భావించింది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతింది. ఇప్పుడు ఏకంగా మున్సిపల్ పీఠాన్ని వదులుకునే పరిస్థితి వచ్చింది

# ముదురుతున్న వాకింగ్ వివాదం

విజయవాడ, జనవరి 31 విజయవాడలో లయోలా గ్రౌండ్స్‌లో వాకింగ్ వివాదం ముదురుతోంది. నగరం మధ్యలో ఉన్న ఆంధ్రా లయోలా కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతి కోసం వాకర్ సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నాయి. సున్నితమైన ఈ వ్యవహారంలో ప్రభుత్వం నెలల తరబడి ఉదాసీనంగా వ్యవహరించడంతో ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. నగరం మధ్యలో ఉన్న ఈ కాలేజీ దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉంటుంది. 1950వ దశకంలో మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్ర రాష్ట్రం అవతరించే సమయంలో లయోలా కాలేజీకి అంకురార్పణ జరిగింది. ఆంధ్ర రాష్ట్రంలో ఏర్పాటైన ఈ విద్య సంస్థ ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యుత్తమ కళాశాలల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. క్యాథలిక్ మైనార్టీ విద్యా సంస్థగా.. జెస్యూట్ మిషనరీల ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా నడుస్తున్న లయోలా అనుబంధ సంస్థల్లో ఆంధ్రా లయోలా కాలేజీ ఒకటి. ఈ సంస్థకు దేశ వ్యాప్తంగా 391 పాఠశాలలు, 62 కాలేజీలు, 4 యూనివర్సిటీలు ఉన్నాయి. దేశంలో నాలుగు లక్షల మంది విద్యార్థులు లయోలా విద్యా సంస్థల్లో చదువుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నత విద్యాభ్యాసం కోసం మద్రాసు వెళ్లాల్సిన రోజుల్లో విజయవాడ కేంద్రంగా తెలుగు ప్రజల కోసం ఈ కాలేజీని ఏర్పాటు చేశారు. అప్పట్లో విద్య ప్రాధాన్యతను గుర్తించిన విజయవాడ నగరానికి చెందిన ప్రముఖులు, భూస్వాములు ఈ సంస్థకు భూములను సేకరించడానికి సహకరించారు. కాలేజీ నిర్మాణానికి దేశవిదేశాల నుంచి ఎంతోమంది దాతలు ఉదారంగా విరాళాలు ఇచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విద్యా వ్యాప్తిలో లయోలా కాలేజీ గణనీయమైన గుర్తింపు ఉంది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఈ కాలేజీలో చదువుకున్నారు. ఉమ్మడి ఏపీలో ప్రైవేట్ కాలేజీల హవా మొదలు కాక ముందు లయోలాలో అడ్మిషన్ పొందడాన్ని గౌరవంగా భావించేవారు. దీనికి తీవ్రమైన పోటీ ఉండేది. ఒకప్పుడు విజయవాడ నగరానికి దూరంగా ఉన్న లయోలా కాలేజీ పట్టణీకరణ నేపథ్యంలో ప్రస్తుతం విజయవాడ నగరం మధ్యలోకి చేరింది. చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై దాదాపు 100ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కాలేజీలో ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, సాంస్కృతిక కేంద్రాలు ఉన్నాయి. అధ్యాపకులకు శిక్షణ ఇచ్చే కేంద్రం కూడా ఉంది. కాలేజీ ఆవరణలో ఇంటర్, డిగ్రీ, పీజీ విద్యార్థులకు వేర్వేరుగా హాస్టళ్లు ఉన్నాయి. డిగ్రీ, పీజీ విద్యార్థినులకు కూడా హాస్టళ్లు ఉన్నాయి. విద్యార్థినుల భద్రతా కోణంలో కూడా లయోలా వాకర్ల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తోంది. నగరం నడి బొడ్డున ఉన్న కాలేజీకి చెందిన విలువైన స్థలాలను కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు చాన్నాళ్లుగా ఉన్నాయి. ఇప్పటికే కాలేజీ స్థలాన్ని లీజుకు తీసుకున్న సంస్థలు వాటిని ఖాళీ చేయకుండా వివాదాలు సృష్టించడంతో? కాలేజీ ప్రాంగణంలో ప్రైవేట్ కార్యక్రమాలను కట్టడి చేయడం మొదలైనట్టు లయోలా యాజమాన్యం చెబుతోంది. లయోలా కాలేజీ పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న స్థానిక ప్రజలు కొన్నేళ్లుగా కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేస్తున్నారు. మొదట్లో పదుల సంఖ్యలో ఉన్న వాకర్లు ఇప్పుడు వందల సంఖ్యకు చేరుకున్నారు. కోవిడ్ 19 ప్రబలిన తర్వాత కాలేజీ ప్రాంగణంలో వాకింగ్ చేయడంపై కాలేజీ యాజమాన్యం ఆంక్షలు విధించింది. ఈ క్రమంలో కాలేజీలో వాకింగ్‌కు అనుమతించాలంటూ వాకర్ల సంఘాలు కొన్ని నెలలుగా ఆందోళనలు చేస్తున్నారు. కాలేజీలోకి తమను అనుమతించాలని వాకర్ అసోసియేషన్లు కొన్ని నెలలుగా కాలేజీ ఎదుట నిరసనలు నిర్వహిస్తున్నాయి. ఈ క్రమంలో కాలేజీ గేట్లను ధ్వంసం చేయడం, బలవంతంగా ప్రవేశించడం, కాలేజీ ఎదుట నిరసనలకు దిగడ వంటి చర్యలకు పాల్పడ్డారని కాలేజీ యాజమాన్యం చెబుతోంది. వాకింగ్‌కు అనుమతించకపోవడంతో వాకర్ అసోసియేషన్లు? పోలీసులకు, ప్రభుత్వ శాఖలకు, స్థానిక రాజకీయ నాయకులకు ఫిర్యాదు చేయడంతో కాలేజీలో వాకింగ్ చేయడానికి అనుమతించాలని తీవ్ర స్థాయిలో ఒత్తిళ్లు, బెదిరింపులు ఎదురైనట్టు లయోలా చెబుతోంది. ఈ క్రమంలో కాలేజీ యాజమాన్యం కళాశాల ప్రాంగణంలోకి ప్రైవేట్ వ్యక్తులను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. దీంతో వివాదం మొదలైంది. క్రమంగా ఇది కాస్త రాజకీయ రగడగా మారింది. ఆంధ్రా లయోలా గ్రౌండ్స్‌లోకి వాకర్లను అనుమతించాల్సిందేనని విజయవాడ పోలీస్ ఉన్నతాధికారులతో పాటు , స్థానిక రాజకీయ నాయకుల నుంచి ఒత్తిళ్లు ఎదురైనా సంస్థ వెనక్కి తగ్గలేదు. విద్యాబోధన, సాంకేతిక పరిశోధనలు, సామాజిక సేవకు మాత్రమే కాలేజీ కట్టుబడి ఉంటుందని, కాలేజీ నిర్వహణలో ప్రైవేట్ వ్యక్తుల జోక్యాన్ని కాలేజీలో అనుమతించేది లేదని స్పష్టం చేయడంతో వివాదం ముదిరింది. వాకర్ అసోసియేషన్లు రాజకీయ అనుబంధ కార్యక్రమాలకు పాల్పడుతున్నారని కాలేజీ వాదనగా ఉంది. కాలేజీలో నడిచే వారి సంఖ్య పెరగడంతో పాటు తమకు సంబంధం లేకుండా కాలేజీ పేరుతో వాకర్ల అసోసియేషన్ ఏర్పాటు చేసుకుని, వారే సభ్యత్వ రుసుములు వసూలు చేయడం, ఉప సంఘాల ఏర్పాటు, వ్యవస్థీకృత కార్యక్రమాలు నిర్వహించడం, కాలేజీ ప్రాంగణాన్ని పబ్లిక్ పార్క్‌గా మార్చేయడం, రాజకీయ కార్యక్రమాలకు వేదికగా మార్చడంతో సంస్థ ఆశయాలు, లక్ష్యాలకు ప్రతిబంధకంగా మారిందని కాలేజీ చెబుతోంది. ఇటీవల కాలేజీలో నడక కోసం కొందరు సామాజిక బల ప్రయోగానికి పాల్పడటం, రాజకీయ బలంతో బెదిరింపులకు దిగారని కాలేజీ చెబుతోంది. భద్రతా కారణాలతో ఉన్నత హోదాలో ఉన్న ప్రభుత్వ అధికారులను మాత్రమే ప్రస్తుతం కాలేజీలో వాకింగ్‌కు అనుమతించినట్టు చెబుతున్నారు. 2024 జూన్ నుంచి స్థానిక రాజకీయ నాయకులు, ఇతర వాకర్లు కాలేజీలోకి వాకింగ్‌కు అనుమతించాలని సిఫార్సు చేయడం మొదలైందని లయోలా ఆరోపిస్తోంది. వాకింగ్‌కు అనుమతించక పోవడంతో పోలీసుల సహకారంతో కాలేజీ ఆస్తులకు నష్టం కలిగిస్తామని బెదిరింపులకు పాల్పడ్డారని, కాలేజీ సీసీ కెమెరాలు తొలగించి దౌర్జన్యం చేశారని, జిల్లా యంత్రాంగం, పోలీసులు వాకర్లతో కలిసి కాలేజీపై ఒత్తిడి చేశాయని చెబుతోంది. ఇప్పటికే లీజుకు ఇచ్చిన లయోలా ఆస్తులపై వివాదాలు తలెత్తడంతో, వాకర్ల డిమాండ్ల వెనుక దురుద్దేశాలను గుర్తించి అనుమతించడం లేదని ఆ సంస్థ చెబుతోంది. కాలేజీలోకి బలవంతంగా ప్రవేశిస్తున్న వారిపై ప్రభుత్వ యంత్రాంగాలకు ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని కాలేజీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు లయోలా సంస్థలకు భూములను విరాళంగా ఇవ్వలేదని, 1952-53లో లయోలా కాలేజీ సొసైటీ కృష్ణా-గుంటూరు జిల్లాల పేరిట కొనుగోలు చేసి వాటిని రిజిస్ట్రేషన్ చేసినట్టు పేర్కొన్నారు. కాలేజీకి భూముల కొనుగోలుకు సహకరించిన దాతల కుటుంబాలతో తమకు సత్సంబంధాలు ఉన్నాయని, కళాశాల భవనాలను దేశవిదేశాల్లో ఉన్న దాతల సాయంతో నిర్మించినట్టు చెబుతున్నారు. కేవలం వ్యక్తిగత కారణాలతోనే వివాదాన్ని పెద్దది చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. వాకర్లను అనుమతించక పోవడం వెనుక పార్టీల ప్రమేయం ఉందనే ఆరోపణల్ని కాలేజీ తోసిపుచ్చింది. ఏ రాజకీయ పార్టీతో తమకు సంబంధం లేదని వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఎయిడెడ్ కాలేజీలపై తీసుకున్న నిర్ణయాలను న్యాయస్థానంలో సవాలు చేసినట్టు పేర్కొన్నారు. అడ్మిషన్లు, స్కాలర్‌షిప్‌లు, పరిపాలనా వ్యవహారాల్లో మైనార్టీ విద్యా సంస్థల హక్కుల్ని కాపాడాలని కోర్టుల్లో సవాలు చేసినట్టు చెబుతున్నారు. వాకర్ల నుంచి తాము ఎలాంటి ప్రవేశ రుసుము వసూలు చేయలేదని లయోలా స్పష్టం చేసింది. వాకర్లు నిర్వహించే కార్యక్రమాలు, ఉప సంఘాలు ఏర్పాటు, కుల సమావేశాలు, పార్టీల వారీగా విభజన తీసుకురావడం సంస్థ ఆశయాలకు భంగం కలిగించేదిగా ఉండటంతోనే వాకర్లను అనుమతించడం లేదని చెబుతున్నారు. ప్రస్తుత వివాదానికి బయటకు కనిపించని కారణాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. లయోలా కాలేజీ విడుదల చేసిన వీడియోతో ఆ కాలేజీ పూర్వ విద్యార్థుల నుంచి మద్దతు లభిస్తోంది. వాకింగ్ సదుపాయాల కోసం ప్రభుత్వాలను డిమాండ్ చేయకుండా వేల మంది విద్యార్థులు చదువుకునే కాలేజీ ఎదుట నిరసనలు, దౌర్జన్యాలకు పాల్పడటాన్ని ప్రశ్నిస్తున్నారు. సున్నితమైన ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పూర్వ విద్యార్థులు కోరుతున్నారు. లయోలా విద్యా సంస్థల విషయంలో జరుగుతున్న పరిణామాలు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.

==================

## ప్రకాశంపై పవన్ గురి...

ఒంగోలు, జనవరి 31

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూటే సపరేట్. రాజకీయాల్లోకి అడుగిడిన సమయం నుండి, ఇంతింతై వటుడింతై అన్న చందంగా పార్టీ అధ్యక్షుడి హోదా నుండి డిప్యూటీ సీఎంగా భాద్యతలు చేపట్టారు. పార్టీ విజయానికి అండగా నిలిచిన జనసేన క్యాడర్ ను మరింతగా బలోపేతం చేసేలా ఇటీవల పవన్ పావులు కదుపుతున్నారు. అందుకే జనసేన పార్టీ క్యాడర్ తో కూడ పవన్ తరచూ టచ్ లో ఉంటున్నారట. అయితే పవన్ కన్ను ప్రకాశం జిల్లాపై పడిందని తాజా పరిస్థితులను చూస్తే అర్థమవుతుంది. వైసీపీకి టాటా చెప్పిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి జనసేనలో చేరిన విషయం తెలిసిందే. వైసీపీ హయాంలో మంత్రిగా కూడ బాలినేని భాద్యతలు నిర్వహించారు. జగన్ కుటుంబానికి సమీప బంధువైన బాలినేని చేరికతో, ప్రకాశంలో వైసీపీకి బిగ్ షాక్ తగిలింది. అయితే బాలినేని వెళ్లిన వెంటనే, దిద్దుబాటు చర్యల్లో భాగంగా జగన్ కూడ, జిల్లా వైసీపీ అధ్యక్ష బరిలోకి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిని రంగంలోకి దింపారు. కానీ జనసేనలో చేరిన బాలినేనికి పవన్ కళ్యాణ్ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. మొన్నటి వరకు భాలినేనికి ఎమ్మెల్సీ దక్కనున్నట్లు ప్రచారం కూడ సాగింది. ఈ ప్రచారంపై బాలినేని క్లారిటీ కూడ ఇచ్చారు. తమ అధినేత పవన్ చెప్పినట్లుగా వింటానని, పార్టీ కార్యకర్తగా పని చేసేందుకు కూడ తాను సిద్ధమన్నారు. ఇక్కడి వరకు ఓకే గానీ ఇటీవల ప్రకాశం జిల్లాలో జనసేనలోకి భారీ చేరికలు ఉన్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఇటీవల పవన్ కళ్యాణ్ ను బాలినేని కలిసిన సమయంలో పార్టీ చేరికల గురించి పెద్ద చర్చ సాగిందట. ఫిబ్రవరి 5న ఒంగోలులో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సిద్ధమైన బాలినేనికి, తాను కచ్చితంగా బహిరంగ సభలో పాల్గొంటానని పవన్ హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. పార్టీపరమైన కార్యక్రమం కావడంతో బాలినేని కూడా తన బలాన్ని నిరూపించుకునేందుకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుంటారని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అయితే ఇప్పటికే భారీ చేరికలకు బాలినేని స్కెచ్ వేసి సక్సెస్ అయ్యారని, ఇక బహిరంగ సభ జరగడమే తరువాయి అంటూ ప్రకాశం జిల్లాలో చర్చలు ఊపందుకున్నాయి. ఈ చేరికలు ఏ పార్టీ నుండి ఉంటాయన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఏదిఏమైనా జిల్లాలో జనసేన క్యాడర్ ను బలోపేతం చేసుకోవాలన్న లక్ష్యంతో.. పవన్ కన్ను ప్రకాశం జిల్లాపై పడిందని పొలిటికల్ టాక్ నడుస్తోంది. అయితే పవన్ ప్రకాశం పర్యటన గురించి అధికారిక ప్రకటన విడుదల కావాల్సి ఉంది.

## మెగా ఫ్యామిలీకా.... నల్లారి వారికా....

తిరుపతి, జనవరి 31, (

విజయసాయి రెడ్డి రాజీనామాతో ఏపీ నుంచి ఓ రాజ్యసభ సీటు ఖాళీ అయ్యింది. ప్రస్తుతం అసెంబ్లీలో ఉన్న బలాబలాల నేపథ్యంలో ఆ సీటు కూటమిలోని పార్టీకే దక్కే ఛాన్స్ ఉంది. దీంతో టీడీపీ, జనసేన, టీడీపీ నుంచి ఒకరికి రాజ్యసభ పదవి వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎవరికి ఈ ఛాన్స్ దక్కుతుందోనన్న చర్చ ఏపీ పాలిటిక్స్ లో జోరుగా సాగుతోంది. అయితే.. కూటమి నుంచి బీజేపీకి ఈ సీటు కేటాయించడం దాదాపు ఖాయమైందన్న టాక్ వినిపిస్తోంది. అయితే.. చిరంజీవి లేదా మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డిలో ఒకరిని రాజ్యసభకు పంపించాలని బీజేపీ వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. చిరంజీవికి ఇస్తే జనసేన కూడా ఫుల్ హ్యాపీ అవుతుందన్న చర్చ బీజేపీలో సాగుతుందని సమాచారం. ఏపీలో ఎన్నికల నాటి నుంచి చిరంజీవి బీజేపీకి చాలా దగ్గర అవుతున్నారు. అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ ను గెలిపించాలని స్వయంగా వీడియో విడుదల చేశారు మెగాస్టార్. సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్ రెడ్డి కోసం కూడా ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేశారు ఆయన. ఇటీవల ఢిల్లీలోని కిషన్ రెడ్డి నివాసంలో జరిగిన సంక్రాంతి వేడుకలకు చీఫ్ గెస్ట్ గా హాజరైన చిరంజీవి స్పెషల్ అట్రాక్షన్ గా నిలిచారు. దీంతో చిరంజీవి బీజేపీలోకి లోకి ఖాయమన్న ప్రచారం మొదలైంది. ప్రస్తుతం రాజ్యసభ సీటు ఖాళీ అయిన నేపథ్యంలో ఆయనకు ఛాన్స్ పక్కా అన్న చర్చ సాగుతోంది. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి సైతం రాజ్యసభ ఛాన్స్ కోసం ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది. గత పార్లమెంట్ ఎన్నికల సమయంలో రాజంపేట నుంచి ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన కిరణ్ కుమార్ రెడ్డి ఓటమి పాలయ్యారు. ఒక వేళ ఆయన గెలిస్తే కేంద్ర మంత్రి పదవి ఖాయమన్న ప్రచారం కూడా సాగింది. అయితే.. రాష్ట్రంలో పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఆయనను రాజ్యసభకు పంపించే ఛాన్స్ ఉందన్న ప్రచారం కూడా సాగుతోంది. దీంతో చిరంజీవికి రాజ్యసభ అవకాశం వరిస్తుందా? లేక కిరణ్ కుమార్ వైపు బీజేపీ మొగ్గుచూపుతుందా? లేదా మరో కొత్త వ్యక్తికి ఛాన్స్ వస్తుందా? అన్న అంశం మరికొద్ది రోజుల్లో తేలనుంది

## 5మేడ్చల్ లో రహదారి భద్రతా మాసోత్సవాలు

కుత్బుల్లాపూర్‌మేడ్చల్ జిల్లా రవాణా శాఖ ఆద్వర్యంలో జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధి గా కుత్బుల్లాపూర్ ఎం.ఎల్.ఏ వివేకానంద,,అల్వాల్ ట్రాఫిక్ ఏ.సి.పి వెంకట్ రెడ్డి,,, మేడ్చల్ జిల్లా రవణాశాఖ అధికారి రఘు నందన్ గౌడ్ మరియు ,సిబ్బంది పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా రవాణాశాఖ కార్యాలయ ఆవరణలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవం -2025 సందర్భంగా రవాణా శాఖ సిబ్బంది మరియు ట్రాఫిక్ పోలీసుల సంయుక్తంగా బైక్ ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాల దారులకు,,హెల్మెట్ ప్రాదాన్యతనిస్తూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించి,రోడ్ల పై వాహనాలు నడిచేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని ఉద్దేశంతో పలు ప్రదేశాలలో అవగాహన సదస్సులు నిర్వహించారు.. ఈ ర్యాలీ సుచిత్ర చీ రోడ్డు నుండి కొంపల్లి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భాద్యతతో రోడ్డు భద్రతా ప్రమాణాలను పాటించాలని లేకపోతో ఒక నిండు ప్రాణాలు బలైపోతే కుటుంబం మొత్తం అనాధలౌతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది,

# మారుతున్న సామాజిక లెక్కలు

కర్నూలు, జనవరి 31, (

గత ఎన్నికల్లో వైసీపీకి కేవలం పదకొండు స్థానాలు మాత్రమే వచ్చాయి. అంటే జగన్ పార్టీపై జనంలో ఎంత అసంతృప్తి ఉందో ఇట్టే అర్థమవుతుంది. జగన్ పార్టీ ఓటమికి అనేక కారణాలున్నప్పటికీ గత ఎన్నికల్లో చివరకు జగన్ సొంత సామాజికవర్గమైన రెడ్డి సామాజికవర్గం కూడా దూరమయింది. దీనికి అనేక కారణాలున్నాయి. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత నా ఎస్సీలు.. నా బీసీలు.. నా ఎస్టీలు.. నా మైనారిటీలు అంటూ నినాదం ఎత్తుకుని తనను అందలం ఎక్కించిన సొంత సామాజికవర్గాన్ని విస్మరించారన్న విమర్శలు అప్పట్లో బలంగా వినిపించాయి. కాంట్రాక్టులు, పదవుల పంపకాల్లోనూ వారిని పక్కన పెట్టడంతో ద్వితీయ శ్రేణి నేతలందరూ జగన్ కు గత ఎన్నికల్లో దూరమయ్యారు. గ్రామాల్లో బలంగా ఉన్న ఒక సామాజికవర్గం దూరమవ్వడానికి జగన్ చేజేతులా చేసుకున్నదేనని అందరూ అంగీకరించే విషయమే. మనోడయినా.. మనకు ఉపయోగపడనప్పుడు ఎందుకంటూ అనేక మంది బహిరంగంగానే వ్యాఖ్యానించారు. పనిచేసేది..కష్టపడేది.. జేబుల చిలుం వదిలించుకునేది తామయితే అధికారంలోకి రాగానే తమను దూరం పెట్టి తమను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేశారని కూడా విమర్శలు రెడ్డి సామాజికవర్గం నుంచి బలంగా వినిపించాయి. ఎంతలా అంటే కనీసం కాంట్రాక్టు బిల్లులు కూడా తమకు చెల్లించకుండా ముప్పుతిప్పలు పెట్టారని, చంద్రబాబు సర్కార్ లోనే తమకు న్యాయం జరిగిందని కొందరు బహిరంగంగానే వ్యాఖ్యానించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడే అనేక మంది ఆ సామాజికవర్గం నేతలు దూరమయ్యారు. పోలింగ్ బూత్ లవద్ద పట్టించుకోలేదు. ప్రచారంలో పెద్దగా పాల్గొనలేదు. జనాన్ని పోగేసుకోవడానికి గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎంతో ఖర్చు చేయాల్సి వచ్చింది. గత ఎన్నికల్లో జగన్ కు పట్టున్న రాయలసీమ జిల్లాల్లోనూ వైసీపీని సింగిల్ డిజిట్ కే పరిమితం చేశారంటే అది రెడ్లు కొట్టిన దెబ్బేనని జగన్ కూడా అంగీకరిస్తున్నారు. రెడ్డి సామాజికవర్గానికి చెందిన ఏ నేత పనిచేయకపోవడం వల్లనే కడప జిల్లాలో కూడా మూడు సీట్లు మాత్రమే దక్కాయన్నది కాదనలేని వాస్తవం. కడప, కర్నులూ, అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో రాజకీయాలను రెడ్డి సామాజికవర్గం శాసిస్తుంది. అటువంటి చోటనే గత ఎన్నికల్లో పట్టుతప్పడం జగన్ పై ఆ సామాజికవర్గం ఆగ్రహమే కారణమని చెప్పకతప్పదు. అయితే తాజాగా జరుగుతున్న రాజకీయ పరిణామాలను చూసి జగన్ పై ఒకింత సాఫ్ట్ కార్నర్ మళ్లీ మొదలయింది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కొడుకును ఇన్ని కష్టాలు పెడుతున్నారంటూ కొందరు తిరిగి యాక్టివ్ అవుతున్నారన్న వార్తలు వస్తున్నాయి. జగన్ ను అధికారంలోకి తేలేకపోతే తాము ఇక జీవితంలో రాలేమన్న భావన రెడ్లలో బాగా పెరిగిపోయింది. అందుకే ఇప్పుడు తిరిగి పార్టీ జెండాలను పట్టుకునేందుకు సిద్ధమయ్యారంటున్నారు. కష్ట సమయంలో అండగా ఉండేందుకు సిద్ధమయ్యారన్న వార్తలు కొంత ఊరట కలిగిస్తున్నప్పటికీ జగన్ వైఖరిలో ఈసారైనా మార్పు వస్తుందా? రాదా? అన్న భయం మాత్రం వారిలో అక్కడక్కడా కనిపిస్తుందంటున్నారు. వరసగా పార్టీ నేతలను వీడిపోయేలా చేయడంలో ప్రత్యర్థులు సక్సెస్ కావచ్చు కాని గ్రౌండ్ లో గ్రిప్ తిరిగి పెంచుకుంటామన్న ధీమా వైసీపీ నేతల్లో కనిపిస్తుంది.

## ఏసీబీ వలలో మరో అవినీతి అధికారి

నూజివీడు

ఏలూరు జిల్లా నూజివీడు పట్టణం లో ఎంప్లాయిస్ కాలనీలో గురువారం రాత్రి ఏసీబీ రైడింగ్ తీవ్రసంచలనం కలిగించింది. సోషల్ వెల్ఫేర్ కాలేజీ హాస్టల్ వార్డెన్ నాగమణి 30 వేల రూపాయలు నగదు లంచం తీసుకుంటూ పట్టుపడ్డారు. హాస్టల్లో స్వీపర్ గా విధులు నిర్వర్తిస్తున్న ఝాన్సీ అనే ఉద్యోగి నుండి లంచం డిమాండ్ చేయడంతో ఏలూరు లో ఏసీబీ ని ఆశ్రయించినట్లు ఎసిబి డిఎస్పి సుబ్బరాజు వెల్లడించారు..కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసిబి డిఎస్పి సుబ్బరాజు వివరించారు. ఈ కేసు దర్యాప్తులో ఏలూరు ఏసీబీ సీఐ ఎం బాలకృష్ణ, కే శ్రీనివాస్, రాజమండ్రి సీఐ ఎన్వి భాస్కరరావు పాల్గొన్నారు..

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తెలుగు సినిమా హీరో విశ్వక్ సేన్

తిరుమల

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలుగు సినిమా హీరో విశ్వక్ సేన్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో స్వామివారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయక మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించగా స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

## పెనుగొండ లో సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

పెనుగొండ

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేరుకున్నారు. ముఖ్యమంత్రి కి మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ, ఏపీఐఐసీ చైర్మన్ టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు స్వాగతం పలికారు..

# మార్చిలో మెగా డీఎస్సీ

విజయవాడ, జనవరి 31 (న్యూస్ పల్స్)

ఏపీలో మెగా డిఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు తీపి కబురు? డిఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు వెలువడుతుంతో తెలియక చేస్తున్న ఉద్యోగాలు మానేసి గత ఏడాది జులై నుంచి పరీక్షలకు సిద్దం అవుతున్న అభ్యర్థులకు టీడీపీ సర్కార్ అలెర్ట్ చేసింది. ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే వచ్చే విద్యా సంవత్సరం మొదలయ్యేలోపు పరీక్షల నిర్వహణ, నియామక ప్రక్రియ పూర్తి చేయాలని యోచిస్తున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో డిఎస్సీ నోటిఫికేషన్ విడుదలలో కొంత జాప్యం జరిగినా ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారమే నోటిఫికేషన్ వెలువడుతుందని చెబుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే మార్చ్ 15 తరువాత డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. మే మొదటి వారంలో డిఎస్సీ పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జూన్, జూలై నెలలలో పోస్టింగ్స్ ఇచ్చేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. గత ఏడాది జూన్12న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 16వేల పోస్టులతో మెగా డిఎస్సీ నోటిఫికేషన్‌పై సంతకం చేశారు. గత నవంబర్‌లో నోటిఫికేషన్ వెలువరించే సమయంలో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వివాదం తెరపైకి వచ్చింది. మందకృష్ణ మాదిగ అభ్యంతరాల నేపథ్యంలో నోటిఫికేషన్ వాయిదా పడింది. ఆ తర్వాత వర్గీకరణపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏక సభ్య కమిషన్‌ను ఏర్పాటు చేశారు. కమిషన్ పదవీ కాలాన్ని పొడిగించినా ఫిబ్రవరిలోనే కమిషన్ నివేదిక ప్రభుత్వానికి చేరే అవకాశం ఉంది. జిల్లా యూనిట్‌గా రిజర్వేషన్లను ఖరారు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగుల్లో సామాజిక వర్గాల వారీగా ఉద్యోగుల జాబితాను ప్రభుత్వం కమిషన్‌కు అందించింది. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా జనాభాను కూడా గుర్తిస్తున్నారు. ప్రతి ఇంటిని మ్యాపింగ్ చేసి కులాల వారీగా జనాభాను ధృవీకరిస్తున్నారు. ఈ క్రమంలో ఎస్సీ జనాభాపై జిల్లాల వారీగా రిజర్వేషన్ల అమలును కొలిక్కి తెచ్చి నోటిఫికేషన్ వెలువరించే అవకాశాలు ఉన్నాయి.

====================

## రుద్రాపూర్ జాతీయ క్రీడల్లో ఆశీర్వాద్ కు కాంస్య పతకం

హైదరాబాద్

ఉత్తరాఖండ్ రుద్రాపూర్ లో జరుగుతున్న జాతీయ క్రీడలు 2025లో తెలంగాణ కు చెందిన ఆశీర్వాద్ సక్సేనా 28120 కిలోమీటర్ల సైక్లింగ్ రోడ్ రేస్ లో కాంస్య పతకం సాధించారు. ఆశీర్వాద్ ను కోచ్ విజయభాస్కర్ రెడ్డిని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ఫోన్లో మాట్లాడి అభినందించారు.

======================

## ఆసియా తొలి మహిళ వ్యోమగామి కల్పనా చావ్లా -నేడు ఆమే వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మరియు ఇండో-అమెరికన్ మహిళ వ్యోమగామిగా చరిత్ర సృష్టించిన కల్పనా చావ్లా కొలంబియా స్పేస్ షటిల్ ప్రమాదంలో మరణించి నేటికి సరిగ్గా 22 ఏళ్లు. 2003 ఫిబ్రవరి 1 న అంతరిక్షం నుంచి తిరిగివస్తూ కొలంబియా నౌక ప్రమాదానికి గురికావడంతో అమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు ప్రాణాలు కోల్పోయారు. కల్పనా చావ్లా 1962 మార్చి 17 న హరియాణాలోని కర్నాల్‌లో ఓ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు.లింగవివక్షతను అధిగమించి తల్లి సహకారంతో ఆమె తన కలలను సాకారం చేసుకున్నారు. కల్పన అంటే ఆలోచన లేదా ఊహ. చిన్ననాటి నుంచే ఆకాశంలో విహరించాలనే కోరికతో కల్పన తన పేరును సార్థకం చేసుకున్నారు. పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన కల్పనా చావ్లా ఎంఎస్ కోసం 1980లో అమెరికా వెళ్లారు.టెక్సాస్ యూనివర్సిటీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తయిన తర్వాత, 1988లో కొలరాడో యూనివర్సిటీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో పీహెచ్ పట్టాను స్వీకరించారు. అదే ఏడాది నాసా పరిశోధన కేంద్రంలో చేరిన కల్పన పవర్ లిఫ్ట్ కాంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ విభాగంలో వైస్-ప్రెసిడెంట్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత నాసాకు వైస్-ప్రెసిడెంట్‌గా సేవలు అందించారు.తొలిసారిగా 1997లో కొలంబియా నౌక ద్వారా అంతరిక్షయానం చేసిన కల్పనా చావ్లా చరిత్ర సృష్టించారు. అంతరిక్షంలో 376 గంటలు గడిపి భూమిచుట్టూ 252 సార్లు పరిభ్రమించి 6.5 మైళ్లు తిరిగారు. అంతరిక్షయానం చేసిన తొలి భారతీయ మహిళగానే కాదు, తొలి ఆసియా మహిళగానూ కల్పన రికార్డులకెక్కారు. 2003 జనవరిలో రెండోసారి అంతరిక్షంలోకి వెళ్లి 16 రోజులు గడిపి 80 ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించారు.ఆ తర్వాత యాత్ర ముగించుకుని వస్తుండగా 2003 ఫిబ్రవరి 1 న కొలంబియా వ్యోమనౌక కూలిపోవడంతో ఆమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు దుర్మరణం పాలయ్యారు. ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్ జీన్ పియరీ హ్యారీసన్‌ను 1983లో కల్పన వివాహం చేసుకున్నారు. ఆమె గౌరవార్థం తమిళనాడు ప్రభుత్వం కల్పనా చావ్లా పురస్కారాన్ని 2003 నుంచి ఏటా ప్రకటిస్తోంది. దీన్ని వివిధ రంగాల్లో 15 మంది శక్తివంతమైన మహిళకు అందజేస్తుంది. భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్‌కు కల్పనా చావ్లా పేరు పెట్టారు.

## పొల్లాల్లో దూసుకుపోయిన ఆర్టీసీ బస్సే పలువురికి గాయాలు

రాజన్న సిరిసిల్ల జనవరి 31,

గంభీరావుపేట మండలం గోరంటాల శివారులో ఆర్టీసీ బస్సుకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. బస్సు అదుపు తప్పి పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. బస్సులో 70 మంది ప్రయాణికులు వున్నారు. వారిలో పలువురికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను సిరిసిల్ల ఆసుపత్రికి తరలించారు. కామారెడ్డి నుంచి కరీంనగర్ కు ఆర్టీసీ బస్సుచ వెళుతోంది. గోరంటాల శివారులోని పెద్దమ్మ టెంపుల్ స్టేజ్ వద్ద డౌన్ లో డ్రైవర్ న్యూటల్ చేసాడు. కంట్రోల్ కాకపోవడంతో సడెన్ గా బ్రేక్ వేయగా టైర్ పేలడంతో అదుపు తప్పి పంటపొలంలోకి దూసుకు వెళ్లింది బస్సు.

## బావిలో పడిన నక్క

యాదాద్రి జనవరి 31,

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామం లో నీళ్లు లేని బావిలో నక్క పడింది.. నక్కను చూసేందుకు గ్రామంలోని ప్రజలు బావి దగ్గరకు వెళ్లి చూస్తున్నారు. గ్రామంలో ఎక్కడ అడవి లేకపోయినా నక్క ఎక్కడ నుండి వచ్చిందని స్థానికులు అనుకుంటున్నారు.. ఈమధ్య గ్రామాల్లోకి అడవి జంతువులు వస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నయి.నక్కను బావిలో నుండి తీయడానికి గ్రామస్తులు ప్రయత్నిస్తున్నారు.. స్థానిక ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చిన గ్రామస్తులు..

## ట్రాక్టర్ బోల్తా? మహిళా కూలీ మృతి

ఖమ్మం

బోనకల్ గ్రామ సమీపంలోని సాగర్ కెనాల్ వద్ద కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడింది. బోనకల్ నుండి ఏపీలోని సరిహద్దు గ్రామం లింగాలకు మిర్చి కోతకు 20 మంది కూలీలు వెళుతున్నారు. ఘటనలొఓ బోనకల్ గ్రామానికి చెందిన యార్లగడ్డ వరమ్మ(60) అక్కడిక్కడే మృతి చెందింది. మరో 10 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం వుంది.

## ఐటీసీ కార్మికుల ఎన్నికలకు సర్వం సిద్ధం

భద్రాద్రికొత్తగూడెంబూర్గంపాడు మండలం ఐటిసి ట్రేడ్ యూనియన్ ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేసారు. ఎంప్లాయిస్ ,బదిలీతు మొత్తం 1,253 మంది ఓటు హక్కును వినియోగించుకో నున్నారు. ఉదయం ఆరు గంటల నుండి పోలింగ్ ప్రారంభమైంది 4 గంటలతో ముగుస్తుంది. ఐదు గంటల నుండి ఓట్ల లెక్కింపు అనంతరం అధికారికంగా ఫలితాలు వెల్లడి అవుతోంది. రెండు బూతులలో ఓట్లు ప్రక్రియ కొనసాగుతుంది. ఐటీసీ కార్మిక సంఘ ఎన్నికలు కాస్ట్లీ ఎన్నికలుగా కొనసాగిన పరిస్థితి వుంది. ఎటువంటి అవాంతరాలు ఏర్పడకుండా పూర్తిస్థాయిలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసారు .

==================

# యమునా నది చుట్టూ రాజకీయాలు

న్యూఢిల్లీ, జనవరి 31, ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచార ఘట్టం చివరి అంకానికి చేరింది. అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్‌ల అభ్యర్థులు, నేతలు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు జరనున్న ఎన్నికల్లో 699 మంది అభ్యర్తులు బరిలో నిలుస్తున్నారు. ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య త్రిముఖ పోటీ నెలకొనగా.. కొన్ని స్థానాల్లో స్వతంత్రులు గట్టి పోటీ ఇస్తున్నారు. ఓటర్ల మూడ్‌ను నిర్ణయించేది కావడంతో మూడు ప్రధాన పార్టీలు చివరి రౌండ్ ప్రచారాన్ని అత్యంత కీలకంగా భావిస్తున్నాయి.ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం సంచలన వ్యాఖ్యలు చేశారు. హర్యానాలోని యమునా నదిలో విషం కలుపుతున్నారని ఆయన ఆరోపించారు. కేజ్రీవాల్ వ్యాఖ్యలపై రాజకీయ దుమారం మొదలైంది. దీనిపై స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. హర్యానా ప్రజలు దేశభక్తులని, వారిపై ఇలాంటి ఆరోపణలు సరికాదని ప్రధాని అన్నారు. కేజ్రీవాల్ చేసిన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా.. దీనిపై వివరణ ఇవ్వాలని కేజ్రీవాల్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. మొత్తానికి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో నీరు, విషం అంశాలు కీలకంగా మారాయి.మద్యం అంశం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారాంశంగా మారింది. లిక్కర్ స్కామ్‌ను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తొలిసారిగా ఆమ్ ఆద్మీ పార్టీని ఇరుకున పెట్టారు. పట్‌పర్‌గంజ్ స్థానంలో కాంగ్రెస్ అభ్యర్థి అనిల్ చౌదరి తరపున ప్రచారానికి వచ్చిన రాహుల్.. మద్యం కుంభకోణానికి మనీష్ సిసోడియా సూత్రధారి అంటూ ధ్వజమెత్తారు. అరవింద్ కేజ్రీవాల్‌ను కార్నర్ చేసిన అర్వింద్ కేజ్రీవాల్.. శీష్ మహల్‌లో నివసించే వారికి ప్రజల కష్టాలు కనిపించడం లేదన్నారు. ప్రధాని మోదీ, కేజ్రీవాల్ దొందూ దొందే అన్నారు. అద్దాల మేడల్లో ఉంటున్న వారు ఇతరుల ఇళ్లపై రాళ్లు రువ్వుతున్నారంటూ ఆప్ కౌంటర్ ఇచ్చింది. శీష్ మహల్ ను ప్రధాని నరేంద్ర మోదీ కూడా టార్గెట్ చేశారు. మురికివాడలను ప్యాలెస్‌లుగా మారుస్తామంటూ అధికారంలోకి వచ్చిన వారు అద్దాల ప్యాలెస్‌లో నివసిస్తున్నారంటూ అర్వింద్ కేజ్రీవాల్‌ను టార్గెట్ చేశారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో వినిపిస్తున్న మరో కీలక అంశం ఉచిత హామీలు. ఢిల్లీ ప్రజలకు 15 హామీలను ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. ఆప్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఈ హామీల గురించి చెబుతున్నారు. ఆ పార్టీకి చెందిన బడా నాయకులు కూడా హామీలను ప్రస్తావిస్తూ ఓట్లు అడుగుతున్నారు.పట్పర్‌గంజ్ ర్యాలీలో ప్రధాని మోదీ కూడా హామీల గురించి ప్రస్తావించారు. బీజేపీ మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేరుస్తుందని ప్రధాని చెప్పారు. బీజేపీ హామీలను మోదీ హామీలుగా పరిగణించాలని..ప్రతి పని పూర్తి అవుతుందని చెప్పారు.ఢిల్లీ ఎన్నికల చివరి రౌండ్‌లో కాంగ్రెస్ కూడా 5 హామీలతో ప్రచారం చేస్తోంది. రూ.500 గ్యాస్ సిలిండర్, మహిళలకు రూ.2500 భృతి వంటి హామీలను కాంగ్రెస్ ప్రచారాస్త్రాలుగా మలుచుకుంది.ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 2015 నుంచి ఆప్ ఇక్కడ అధికారంలో కొనసాగుతోంది. మరోసారి అక్కడ అధికార పగ్గాలు కైవసం చేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అయితే కేజ్రీవాల్‌ను అక్కడ గద్దె దించి అధికార పీఠాన్ని సొంతం చేసుకోవాలని కమలనాథులు పట్టుదలగా ఉన్నారు. ఢిల్లీలో మెరుగైన ఫలితాలతో పరువు నిలుపుకోవాలని కాంగ్రెస్ ఆశిస్తోంది.

# అమెరికాలో అక్రమ వలసదారులకు ఇక నరకమే.

న్యూఢిల్లీ, జనవరి 31, (న్యూస్ పల్స్)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. అధికారం చేపట్టిన మరుసి రోజు నుంచే అక్రమ వలసదారులపై కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికే 7,300 మందిని వెనక్కి పంపించారు. అక్రమ వలసదారులను గ్రహాంతర వాసులతో పోస్తున్నారు. తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇక అక్రమ వలసదారులు నరకం చూడనున్నారు.అమెరికాలోని అక్రమ వసదారులను గుర్తించి వారం రోజులుగా స్వదేశాలకు పంపిస్తున్న అధ్యక్షుడు ట్రంప్.. ఇప్పుడ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్రమ వసలదారులను వెనక్కు పంపించే ప్రసిక్తి లేదని స్పష్టం చేశారు. అక్రమ వలసదారులను ఫెడరల్ అధికారులు అదుపులోకి తీసుకుని తరలించేందుకు అవసరమైన లేకెన్ రిలే చట్టానికి అక్కడి చట్ట సభలు ఆమోదించాయి. ఆ ఫైల్‌పై ట్రంప్ తలి సంతకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా పౌరులకు ముప్పు కలిగించే క్రిమిల్స్‌ను విడిచిపెట్టమని స్పష్టం చేశారు. కొందరిని దేవం నుంచి పంపిస్తాం. అయితే కొందరు అత్యంత క్రూరులు ఉన్నారు. వారిని స్వదేశానికి పంపించే ప్రసక్తి లేదు. వాళ్లను నరకంలాంటి గ్వాంటనామో జైలుకు తరలిస్తాం. సుమారు 30 వేల మంది కోసం అక్కడ బెడ్లు సిద్ధం చేయించే ఆదేశాలు త్వరలో జారీ చేస్తామని స్పష్టం చేశారు.క్యూబాలోని గ్వాంటనామో బేలో ఈ జైలు ఉంది. నావల్ స్టేషన్ గ్వాంటనామో బే పరిధిలో ఉంది. అమెరికా మిలటరీ ప్రిజన్. భూమ్మీద నరకంగా ఈ జైలును అభివర్ణిస్తారు. ఉగ్రవాదుల బంధీఖానాగా దీనికి పేరుంది. సెప్టెంబర్ 11 దాడుల తర్వాత 2012లో అప్పటి అధ్యక్షుడు బుష్ ఈ జైనులు ప్రారంభించారు. 9/11 దాడుల్లో పాల్గొన్నవాళ్లను అమెరికా ఇక్కడే నిర్బంధించింది. ఇక్కడి ఖైదీలను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తుంటారు. 2025, జనవరి నాటికి ఈ జైలులో 48 దేశాలకు చెందిన 780 మందిని బందీలుగా ఉంచారు. అయితే 756 మందిని వెనక్కి పంపించారు. కస్టడీలో 9 మంది చనిపోయారు. ఇంకా కేవలం 15 మంది మాత్రమే ప్రస్తుతం ఇక్కడ ఉన్నారు.ఈ జైలును 2002 నుంచి దశలవారీగా నిర్మించబడిన గ్వాంటనామో బే నిర్బంధ శిబిరం (తరచుగా గిట్మో అని పిలుస్తారు, ఇది నావికా స్థావరానికి కూడా ఒక పేరు) ముస్లిం మిలిటెంట్లను ఉంచడానికి ఉపయోగించబడింది. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్ మరియు ఇతర ప్రాంతాలలో అమెరికా దళాలకు పట్టుబడిన తీవ్రవాదులను ఇందులోనే ఉంచారు. ఆఫ్ఘనిస్తాన్ (1996?2001)ను పాలించిన ఇస్లామిక్ ఛాందసవాద వర్గమైన తాలిబాన్ కోసం పోరాడేవారు, అల్? ఖైదా నాయకుడు ఒసామా బిన్ లాడెన్, అతని అనుచరులు. చివరికి అనేక దేశాలకు చెందిన వందలాది మంది ఖైదీలు ఎటువంటి అభియోగాలు లేకుండా, వారి నిర్బంధాలను సవాలు చేసే చట్టపరమైన మార్గాలు లేకుండా శిబిరంలో ఉంచబడ్డారు.

# విదేశాల్లో జగన్ - విజయసాయిరెడ్డి సన్యాసం

న్యూఢిల్లీ, జనవరి 31,

అసెంబ్లీ లేదా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమవుతూ ఉంటే ఆ పార్టీలకు చెందిన ఎంపీలందరికీ అధ్యక్షుడు దిశానిర్దేశం చేయడం సాధారణ ప్రక్రియ. రాష్ట్రం కోసం అనుసరించాల్సిన వ్యూహాలను అధినేత ఎంపీలకు సూచించి పంపిస్తారు. గతంలో ముగ్గురు ఎంపీలే ఉన్నప్పటికీ చంద్రబాబు ప్రతి పార్లమెంట్ సమావేశానికి ముందు పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించేవారు. రెండు రోజుల కిందట కూడా ఎంపీలతో సమావేశం అయ్యారు. వారు పార్లమెంట్ లో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. అయితే వైసీపీ ఎంపీలకు మాత్రం కనీసం సూచనలు సలహాలు ఇచ్చేవారు లేకుండా పోయారు. వైసీపీ అధ్యక్షుడు జగన్ తన కుమార్తె గ్రాడ్యుయేషన్ డే కోసం కోర్టు అనుమతితో లండన్ పర్యటనకు వెళ్లారు. నెలాఖరు వరకు కోర్టు పర్మిషన్ ఇచ్చింది. 31వ తేదీన ఆయన ఇండియాకు రానున్నారు. ఆ రోజున పాస్ పోర్టు కోర్టులో సరెండర్ చేయాల్సింది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ రావొచ్చు. అయితే పార్లమెంట్ సమావేశాలు అదే రోజున ప్రారంభమవుతున్నాయి. పార్లమెంట్ లో ఎం చేయాలన్నది వీడియో కాన్ఫరెన్స్ అయినా ఎంపీలకు దిశానిర్దేశం చేయలేదు. ఇక ఢిల్లీలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న విజయసాయిరెడ్డి రాజకీయ సన్యాసం తీసుకుని ఆయన వ్యవసాయంలోకి దిగిపోయినట్లుగాఫోటోలు పెట్టారు. ఇప్పుడు వైసీపీ ఎంపీలకు ఎవరూ దిశానిర్దేశం చేసేవారు లేరు. లోక్ సభలో వైసీపీకి నలుగురు సభ్యులు ఉన్నారు. రాజ్యసభలో పదకొండు మంది ఉండాల్సింది నలుగురు రాజీనామా చేశారు. ఇప్పటికీ ఏడుగురు సభ్యులు ఉన్నారు. పార్లమెంట్ లో మోదీ ప్రభుత్వం కీలక బిల్లులు ప్రవేశపెట్టబోతోంది. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు జేపీ నుంచి స్పీకర్ కు చేరింది. ఆ బిల్లుపై ఓటింగ్ జరగాల్సి ఉంది. అలాగే మరికొన్ని కీలక బిల్లులు రానున్నాయి. వన్ నేషన్ - వన్ ఎలక్షన్ బిల్లు పార్లమెంట్ ముందుకు వస్తే.. రాజ్యసభలో వైసీపీ మద్దతు బీజేపీకి అవసరం అవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ బీజేపీపై ఒత్తిడి పెంచేందుకు అవసరమైన వ్యూహాలను అమలు చేయవచ్చు. కానీ పార్లమెంట్ కు హాజరవడం తప్ప లోపల ఏమి మాట్లాడాలో కూడా సరైన దిశానిర్దేశం లేక.. ఎంపీలు కిందా మీదా పడే అవకాశం ఉంది.

కూటమిలో టీడీపీ, జనసేన పార్టీ ఉన్నప్పటికీ.. ఆ కూటమికి వైసీపీ మద్దతు ప్రకటించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీజేపీని వ్యతిరేకించే పరిస్థితి లేదని ఎక్కువ మంది భావిస్తున్నారు. అంతర్గతంగా అయినా జాతీయ పార్టీల జోలికి వెళ్లవద్దని ఎవరిపైనా విమర్శలు చేయవద్దన్న సంకేతాలు ఎంపీలకు వెళ్లినట్లుగా చెబుతున్నారు. కూటమి ప్రభుత్వాన్ని విమర్శించవచ్చు కానీ..ఇతర జాతీయ అంశాలపై స్పందించే అవకాశాలు ఉండకపోవచ్చని అంటున్నారు.

## మేడ్చల్ ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం.

మేడ్చల్ మేడ్చల్ ఓఆర్ఆర్ పై రోడ్డు ప్రమాదం జరిగింది. లారీని కారు ఢీకొన్న ఘటనలో ఒకరి మృతి చెందారు. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున కారు దుండిగల్ వైపు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. కారులో ప్రయాణిస్తున్న సంగమేశ్వర్ (25) ఘటన స్థలంలోనే మృతి చెందాడు. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకునే దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు భారతీయ తీర రక్షణ దళ దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతీయ తీర రక్షణ దళం 1977 ఫిబ్రవరి 1న ఏర్పాటైంది. 1978 ఆగస్టు 18న తీరరక్షక దళ చట్టాన్ని చేయడంతో ఈ రక్షణ దళం భారత యూనియన్ సాయుధ బలంలో ఒక భాగంగా రూపొందింది. 10 ఓడరేవులు, 3,700 కి.మీ. తీరప్రాంత సరిహద్దులను శత్రువుల బారి నుంచి కాపాడడం, తీరం వెలుపల ఉన్న పారిశ్రామిక స్థావరాలను రక్షించడం, ఆపదలో ఉన్న మత్స్యకారులను రక్షించడం, స్మగ్లింగ్ వ్యతిరేక చర్యలలో కస్టమ్స్ శాఖకు తోడ్పాటు అందిస్తూ, సముద్ర సంబంధ వాతావరణ రక్షణ మొదలైనవి ఈ దళం విధులు. 1960లలో స్మగ్లింగ్ కార్యకలాపాలు ఎక్కువ అవటం కారణంగా కస్టమ్స్ శాఖ వారికి తీర గస్తీకి నౌక దళం అవసరం ఏర్పడింది. ఇందు కారణంగా భారతీయ ప్రభుత్వం నౌక, వైమానిక దళ అధికారులతో సమితిని ఏర్పాటు చేసింది. 1971 ఆగస్టులో సమితి తన నివేదికను ప్రభుత్వానికి అందించింది. ఈ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తీర రక్షణకు కావాల్సిన వనరులను నౌక దళానికి సమకూర్చింది. కొంత కాలం తరువాత అప్పటి నౌక దళాధిపతి అడ్మిరల్ కోహ్లీ ఒక స్వతంత్ర బలగ ఏర్పాటునకు రక్షణ శాఖ కార్యదర్శికి ప్రతిపాదించారు. ఇందు కారణముగా సెప్టెంబర్ 1974, రుస్తుంజి సమితి ఏర్పాటు అయింది. సమితి నివేదిక కారణంగా, 1978 ఆగస్టు 18న పార్లమెంట్ తీర్మానం ఆధారంగా భారతీయ తీరరక్షక దళం ఏర్పాటైంది. వైస్ అడ్మిరల్ వి ఏ కామత్ మొదటి అధిపతి గా నియమించబడ్డారు. ఏర్పాటు సమయంలో ఏడు నౌకలు కేటాయించబడ్డాయి. అప్పటి నుండి దళంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. కోస్ట్ గార్డ్ దేశం యొక్క సముద్ర ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు జాతీయ భద్రతను ప్రోత్సహించడానికి నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

## జంగారెడ్డిగూడెంలో పిచ్చి కుక్క స్వైరవిహారం

ఏలూరు జనవరి 31జంగారెడ్డిగూడెంలో పిచ్చి కుక్క స్వైరవిహారం చేసింది. స్థానిక సిఎన్ఆర్ మాల్ వద్ద 8 మందిపై పిచ్చి కుక్క దాడి చేసింది. ఒక మహిళ ముఖంపై ,మరో వ్యక్తి చెవి కన్నుపై పిచ్చికుక్క కరవడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఆ ఇద్దరిని వైద్యులు ఏలూరు ఆసుపత్రికి రిఫర్ చేసారు. పిచ్చికుక్క బాధిత కుటుంబీకులు అందోళనలో వున్నారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సత్కారం.

గోదావరిఖని:రామగుండం ఏరియా 1 జియం కార్యలయం యస్.అండ్.పి.సి డిపార్ట్మెంట్ నందు జూనియర్ ఇన్స్ పెక్టార్ గా 37 సంవత్సరములుగా విధులు నిర్వహించి ఈ రోజు పదవి విరమణ పొందుతున్న జాటోత్ ఉమేష్ రామగుండం ఏరియా -1 జియం కార్యలయం సమావేశ హాలు నందు ఆర్జీ. 1 యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై వారికి పూలమాలలు మరియు శాలువాలతో సన్మానించి వారికి జ్ఞాపికను అందజేసి వారు చేసిన సేవలను కొనియాడారు.

ఈ సందర్భముగా యస్.ఓ.టు జియం గోపాల్ సింగ్ మాట్లాడుతూ వారు క్రమశిక్షణతో, స్నేహపూర్వకంగా మెదిలి అందరి మన్ననలను పొందారని, పదవి విరమణ అనేది అనివార్యమని, ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందుతారని, వారి శేష జీవితం సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు. అనంతరం సెక్యూరిటీ మరియు వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులు కుటుంబ సభ్యులు, సన్నిహితులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, సీనియర్ సెక్యూరిటి ఆఫీసర్ వీరా రెడ్డి, కార్పోరేటర్ మహాంకాళి స్వామి, ఎన్విరాన్ మెంట్ డిజియం ఆంజనేయ ప్రసాద్, డిజియం ఎస్టేట్ కుమారా స్వామి, డిజియం పారేస్ట్ కర్ణ, యస్.అండ్.పి.సి ఫిట్ సెక్రటరి రెడ్డి వెంకటస్వామి, బాస్కర్, జూనియర్ ఇన్స్ పెక్టర్ అక్బర్ అలీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ పథకాలలకు మళ్లీ బ్రేక్ ?

హైదరాబాద్, జనవరి 31 (న్యూస్ పల్స్)

తెలంగాణలో అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచినా.. చాలా హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదు. దీంతో విపక్షాలనుంచి ఒత్తిడి పెరుగుతోంది. మరోవైపు ప్రజల్లో కూడా ప్రభుత్వంపై అసంతృప్తి పెరుగుతోంది. దీనిని పసిగట్టిన రేవంత్ సర్కార్ కొత్తగా నాలుగు పథకాలను ప్రారంభించింది. జనవరి 26న వీటిని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. ఇందులో ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ పథకాలు ఉన్నాయి. అయితే ప్రారంభించిన నాలుగు రోజులకే వీటికి బ్రేక్ పడింది. రాష్ట్రంలోని మూడు ఎమ్మెల్సీస్థానాలకు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో నిబంధనల ప్రకారం పథకాలను నిలిపివేయాల్సి ఉంటందని ఎన్నికలక కమిషన్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని తెలిసే తూతూ మంత్రంగా పథకాలను ప్రారంభించినట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. కోడ్ వంకటో ఇప్పుడు వాటిని పక్కన పెట్టిందని ప్రచారం జరుగుతోంది. ఏడాదంతా వరుసగా ఎన్నికలు ఉండడంతో పథకాలు అమలు ఇప్పట్లో అమలయ్యే అవకాశం లేదన్న చర్చ కూడా జరుగుతోంది.ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో రైతులకు యాసంగి పంటలకు అందిస్తామన్న పెట్టుబడి సాయం రైతుభరోసా డబ్బులు మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో ఇప్పటికే వరినాట్లు పూర్తయ్యాయి. అయినా పెట్టుబడి అందలేదు. గత యాసంగి, వానాకాలం పాత పద్ధతిలోనే రైతుబంధు అందించింది. ఈ యాసంగి నుంచి రూ.6 వేల చొప్పును పెట్టుబడి ఇవ్వాలని నిర్ణయించింది. కానీ, ఇప్పుడు ఎన్నికల కోడ్‌రావడంతో రైతు భరోసాను కొనసాగిస్తారా లేదా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పథకం ప్రారంభించిన మూడు రోజులు గడిచినా.. కొంత మంది ఖాతాల్లోనే డబ్బులు జమయ్యాయి.పేదల సొంత ఇంటి కల నెరవేర్చడానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తెలిపింది. ఎన్నికల సమయంలోనే హామీ ఇచ్చింది. అయితే 14 నెలలుగా పథకం అమలు కాలేదు. దీంతో పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. సర్వేలు, గ్రామసభలు నిర్వహించి ఎట్టకేలకు జనవరి 26న పథకం ప్రారంభించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కానీ ఇప్పుడు ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిధులు విడుదల ఏయలేని పరిస్థితి. దీంతో ఇదిరమ్మ ఇళ్లకు మరోసారి బ్రేక్ పడింది. ఈ ఏడాది కూడా మోక్షం కలుగకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ పరిస్థితి కూడా ఇంతే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఆగిపోయిన పథకాలు ఈఏడాదిలో తిరిగి ప్రారంభించే పరిస్థితి లేదు. ప్రస్తుతం అమలులోకి వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మార్చి మొదటి వారంలో ముగుస్తుంది. ఆ తర్వాత మరోసారి ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు మున్సిపల్, జీహెచ్ఎంసీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. దీంతో ఏడాదంతా కోడ్‌తోనే గడిచిపోయే అవకాశం ఉంది. దీంతో ఈ ఏడాది కొత్త పథకాలు అమలయ్యే అవకాశం కనిపించడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతికి కొత్త పథకాలు ప్రారంభిస్తుందని మొదట ప్రకటించింది. తర్వాత దానిని జనవరి 26కు వాయిదా వేసింది. దీంతో ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే ఇలా చేశారా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంక్రాంతికి ప్రారంభించి ఉంటే ఇప్పటికే రైతుభరోసా నిధులు అయినా రైతులకు సమయానికి అందేవని రైతులు అంటున్నారు. ఇప్పుడు ఎన్నికల కోడ్ ముగియడానికి నెల రోజులు పడుతుంది. అప్పటికి పంట కాలం పూర్తి కావస్తుంది. అదునుకు ఇవ్వకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఉన్న పథకాల అమలే భారంగా మారిన నేపథ్యంలో కొత్త పథకాల అమలు సాధ్యం కాదని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. అందుకే రేవంత్ సర్కార్ మొక్కుబడిగా ప్రారంభించి ఎన్నికల కోడ్ సాకుతో నిలిపివేసిందన్న ప్రచారం జరుగుతోంది.

# ఇక అద్దంలా తెలంగాణ రోడ్లు

వరంగల్, జనవరి 31 (న్యూస్ పల్స్)

తెలంగాణలో రోడ్లు, భవనాల శాఖకు చెందిన రహదారుల అభివృద్ధికి.. జిల్లాల వారీగా ప్రణాళికలను అధికారులు సిద్ధం చేశారు. మొత్తం 27,700 కిలోమీటర్ల మేర ఆర్ అండ్ బీ రోడ్లు ఉన్నాయి. ఇందులో 25,643 కిలో మీటర్ల బీటీ, 882 కిలోమీటర్ల సీసీ రోడ్లు ఉన్నాయి. మిగతావి కంకర, మట్టి రోడ్లు ఉన్నాయి. వీటిల్లో గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తామని.. ప్రతి మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి రెండు వరుసల రహదారి ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం గతంలోనే ప్రకటించింది. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.

1.గత కొన్నేళ్లుగా గ్రామాల్లో పలు చోట్ల రోడ్డు విస్తరణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. గత ఏడాది భారీ వర్షాలకు పలు జిల్లాల్లో రోడ్లు భారీగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో 12 వేల కిలోమీటర్ల మేర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని గతంలో రోడ్లపై నిర్వహించిన సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

2.ప్రధానంగా గ్రామీణ రోడ్లకు మహర్దశ కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. అందులో భాగంగా జిల్లాల్లో అభివృద్ధి చేయాల్సిన రోడ్లు, చేపట్టాల్సిన విస్తరణ పనులు, కొత్త వంతెనలు, కల్వర్టుల నిర్మాణంపై అధికారులు రెండు నెలలుగా కసరత్తు చేశారు.

3.ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభించడానికి అధికారులు సమాయత్తమవుతున్నారు. వివిధ రూపాల్లో ప్రభుత్వం నిధులు సేకరించింది. త్వరలోనే రోడ్ల అభివృద్ధికి కావాల్సిన నిధులను విడుదల చేయనుంది.

4.గతేడాది ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురిసిన భారీ వర్షాలకు పెద్దఎత్తున రోడ్లు ధ్వంసమయ్యాయి. వంతెనలు దెబ్బతిన్నాయి. ప్రభుత్వం తాత్కాలిక మరమ్మతుల కోసం రూ.15 కోట్లు మంజూరు చేశారు. వీటితో ప్యాచ్‌వర్క్‌లు చేశారు.

5.వర్షాలకు పాడైన 1,600 కిలో మీటర్ల రాష్ట్ర రోడ్లు, ప్రధాన జిల్లా రోడ్లు, 800 కిలోమీటర్ల మేర ఇతర రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.

6.తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల పరిధిలోని రోడ్ల అభివృద్ధి, వంతెనల నిర్మాణానికి ఒక్కొక్కరు రూ.50 కోట్లతో ప్రతిపాదనలను పంపించారు.

7.కేంద్రం అందించే సీఆర్ఐఎఫ్ ఫండ్‌ను రోడ్ల అభివృద్ధికి ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం సిద్ధమవుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో ప్రణాళికలు కూడా సిద్ధమయ్యాయి.

8.ఆర్ అండ్ బీకి చెందిన ప్రధాన ఎన్‌హెచ్, రాష్ట్ర రోడ్లను.. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్‌లో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకోసం డీపీఆర్ తయారీకి కన్సల్టెన్సీ సంస్థకు టెండర్లు పిలవడంపై అధికారులు దృష్టి సారించారు.

9.అతి త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి.. రోడ్లను అభివృద్ధి చేయనున్నారు. దీంతో చాలా గ్రామాల రూపురేఖలు మారిపోనున్నాయి.

# రేవంత్ అనాలోచిత నిర్ణయాలతో కుదేలవుతున్న రియల్ ఎస్టేట్ మాజీ మంత్రి హరీష్ రావు

హైదరాబాద్

కాంగ్రెస్ పాలనలో రైతులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు.. ఇప్పుడు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో నిర్మాణ రంగానికి స్వర్గధామంగా ఉన్న హైదరాబాద్ లో.., ఫ్లాట్లు అమ్ముడు పోలేదని బిల్డర్ (మేడ్చల్ జిల్లాలో) ఉరేసుకునే పరిస్థితి రావడం శోచనీయం. కాంగ్రెస్ పాలనలో రైతులు, చేనేత కార్మికులు, ఆటో డ్రైవర్లు.. ఇప్పుడు బిల్డర్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ ఆత్మహత్యలన్నిటికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన, అనాలోచిత అసమర్థ విధానాలే కారణమని మండిపడ్డారు.

శాంతి భద్రత దిగజారడం, పాలన పట్ల ప్రజల్లో నమ్మకం లేకపోవడం, అనుమతి ఉన్న ఇళ్లను సైతం హైడ్రా కూల్చివేయడం, మూసి, ఫార్మా సిటీ, మెట్రో కారిడార్ల విషయంలో ద్వంద్వ ప్రకటనలు,ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ చేయకపోవడం,భవన నిర్మాణ



అనుమతులకు బలవంతపు వసూళ్లు చేయడం, కొత్త పెట్టుబడులు రాకపోవడం, ఇతర రాజకీయ, ఆర్థిక పరిణామాలు రియల్ ఎస్టేట్ రంగంపై గడిచిన 14 నెలల కాంగ్రెస్ పాలనలో పెను ప్రభావాన్ని చూపాయి. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం అంటే బిల్డర్లకు స్వర్గధామం ఇదంతా ఒకప్పుడు... ఇప్పుడు బిల్డర్లకు నరకకూపం అయ్యిందని అన్నారు.

'నేను రియల్ ఎస్టేట్ రంగం నుంచి వచ్చాను, రియల్ ఎస్టేట్ గురించి నాకు చెప్తారా?' అని మీడియా సమావేశంలో దబాయించిన సీఎం రేవంత్రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ రంగాన్ని చేజేతులా నాశనం చేస్తున్నడు. తెలంగాణ అభివృద్ధికి ఇరుసుగా ఉన్న వ్యవసాయ రంగాన్ని, పారిశ్రామిక రంగాన్ని ధ్వంసం చేశారు. హైదరాబాద్ గ్రోత్ ఇంజిన్ అయిన రియల్ ఎస్టేట్ రంగం కుదేలైంది. ఇప్పటికైనా మేల్కోకపోతే పదేళ్లుగా పురోభివృద్ధిలో ఉన్న తెలంగాణ, తిరోగమనం బాట పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# ఎన్నికల కోసం పార్టీల పావులు

కరీంనగర్, జనవరి 31 (న్యూస్ పల్స్)

ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాల పట్టభద్రుల టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల నాగారా మ్రోగింది. ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో కోడ్ అమల్లోకి వచ్చింది. మార్చి 29 తో ప్రస్తుతం ఎమ్మెల్సీల పదవీకాలం ముగుస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తారు.మూడు నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 11న నామినేషన్లను పరిశీలించి, ఉపసంహరణకు ఫిబ్రవరి 13 వరకు గడువు ఇచ్చారు. ఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపడుతారు.కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి నాలుగు జిల్లాల్లో ప్రస్తుతం 3లక్షల 41 వేల 313మంది పట్టభద్రుల ఓటర్లు... 25 వేల 921 మంది టీచర్స్ ఓటర్లు ఉన్నారు. ఇటీవల కొత్తగా ఓటర్ల నమోదుకు అవకాశం కల్పించగా 11056 మంది పట్టభద్రులు, 2148 మంది టీచర్లు కొత్తగా దరఖాస్తు చేసుకున్నారు. అవి ఓకే అయితే పట్టభద్రుల ఓటర్ల సంఖ్య 352369 కి చేరనుంది. అలాగే టీచర్ల ఓటర్లు 28069 మంది కానున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఉత్తర తెలంగాణలోని 15 జిల్లాలో పట్టభద్రుల కోసం 499 పోలింగ్ కేంద్రాలు, టీచర్ల పోలింగ్ కోసం 274 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు.కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ పట్టభద్రుల టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి వ్యవహరిస్తారు. కరీంనగర్ కలెక్టరేట్ లో నామినేషన్ లు స్వీకరిస్తారు. షెడ్యూల్ వెలువడడంతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కలెక్టర్ అధికారులతో సమావేశమై నామినేషన్ల స్వీకరణ, ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు.ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలని, ఎన్నికలకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నామినేషన్ ప్రక్రియ ముగిసే వరకు కొత్త ఓటర్ల నమోదుకు అవకాశం ఉండడంతో ఓటర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అందుకు అనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో రాజకీయ పార్టీలు అలర్ట్ అయ్యాయి. బిజెపి ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికపై కసరత్తు మొదలుపెట్టింది. బిఆర్ఎస్ పోటీ చేయాలా వద్దా అనే విషయంపై తర్జనభర్జన పడుతుంది. బిజెపి పట్టభద్రుల అభ్యర్థిగా సంగారెడ్డి జిల్లాకు చెందిన గోదావరి అంజిరెడ్డి, టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పెద్దపల్లి జిల్లాకు చెందిన మాల్క కొమరయ్య పేర్లను ఖరారు చేసింది. ప్రచారం మొదలు పెట్టింది.ఇక కాంగ్రెస్ పార్టీ నుంచి కరీంనగర్ కు చెందిన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి, ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయ అరంగేట్రం చేసిన ప్రసన్నకుమార్ టికెట్ ఆశిస్తున్నారు. ఇదివరకే పీసీసీ చీఫ్ నేతృత్వంలో జరిగిన పార్టీ ప్రాతినిధుల సమావేశంలో సిట్టింగ్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి మరోసారి అవకాశం ఇవ్వాలని తీర్మానించి అధిష్టానానికి పంపించారు. అయితే జీవన్ రెడ్డి పోటీకి ఆసక్తి చూపని పరిస్థితుల్లో నరేందర్ రెడ్డి పేరును పార్టీ పెద్దలు పరిశీలిస్తున్నారు.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుండగా ప్రతిపక్ష హోదాలో ఉన్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయకపోవడమే నయం అన్నట్లుగా భావిస్తుంది. ఆ పార్టీ నుంచి కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ టికెట్ ఆశిస్తూ ప్రచారాన్ని చేపట్టారు. అయితే టిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2018లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిని పోటీలో నిలపలేదు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన రవీందర్ సింగ్ కు మద్దతు ఇచ్చింది.అధికారంలో ఉన్నప్పుడే పోటీలో అభ్యర్థి నిలపకుండా మద్దతిచ్చిన అభ్యర్థి గెలిపించుకోలేని పరిస్థితిలో ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం రెండు అధికార పార్టీల మధ్య గెలుపు అసాధ్యమని బిఆర్ఎస్ బావిస్తుంది. పార్టీ పరంగా పోటీ చేయకపోవడమే గౌరవంగా ఆ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు. ఇక బీఆర్ఎస్ పార్టీ బరిలో ఉంటుందా ఉండదా అనే విషయాన్ని పక్కన పెడితే స్వతంత్ర అభ్యర్థులుగా పాతికమంది బరిలో నిలిచే అవకాశాలు ఉన్నాయి.

# కోమటిరెడ్డికి మైనస్ లే ఎక్కువ

నల్గొండ, జనవరి 31,

కాంగ్రెస్ లో ప్రజాస్వామ్యం పాళ్లు ఎక్కువ. అందులోనూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి నేతలకు మరింత స్వేచ్ఛ ఎక్కువ. కోమటిరెడ్డి నిత్యం సంచలనాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిపోయారు. వివాదాల అంచునే ఆయన నడుస్తుంటారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీరు అందరికీ తెలిసిందే. ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా ఎవరికీ ఆశ్చర్యం కలగక మానదు. అలాగే ఆయన చేసే వ్యాఖ్యలు కూడా పెద్దగా సంచలనం అనిపించదు. ఒకరకంగా ఆయన కామెంట్స్ ను పట్టించుకోవడం క్యాడరే మానేసింది. ఎందుకంటే..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏదో ఆశించి చేసే వ్యాఖ్యలుగానే అందరూ చూస్తారు. అందుకే ఆయన



తీసుకునే నిర్ణయాలు,చేసే వ్యాఖ్యలపై కార్యకర్తల నుంచి నేతలు సహా ఎవరూ సీరియస్ గా తీసుకోరు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి చేసిన కామెంట్స్ నేరుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. అయినా పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. ఆయనింతేలే అన్నట్లు పార్టీ నేతలు కూడా వ్యవహరిస్తున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడులో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ తమ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు న్యాయం చేయలేకపోతున్నామని తెలిపారు. సక్రమంగా పథకాలు అమలు చేయలేకపోతున్నామని, లబ్దిదారులు కూడా అదే అభిప్రాయంతో ఉన్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనడం అక్కడ ఉన్న కాంగ్రెస్ నేతలను విస్తుబోయేలా చేసింది. గత కేసీఆర్ ప్రభుత్వమే బాగుందంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కితాబివ్వడం కూడా చర్చనీయాంశమైంది. గ్రామ సభల్లో జనం తిరగబడుతున్నారని, అధికారులను నిలదీస్తున్నారని, ప్రభుత్వాన్ని తిడుతున్నారని కూడా వ్యాఖ్యానించారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి కో?సమే ఈ రకమైన వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే త్వరలో తెలంగాణలో మంత్రి వర్గ విస్తరణ జరగనున్న నేపథ్యంలో? తనకు కేబినెట్ లో చోటు కావాలని ఆయన గట్టిగా ప్రయత్నిస్తున్నారు. ఆయన తొలుత కాంగ్రెస్ లో ఉండి రేవంత్ రెడ్డికి పీసీసీ చీఫ్ పదవి ఇచ్చినప్పుడు వ్యతిరేకించి బయటకు వచ్చారు. మునుగోడు ఎమ్మెల్యేగా కూడా రాజీనామా చేశారు. తర్వాత ఆయన బీజేపీలో చేరి మునుగోడు ఉప ఎన్నికలో పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అప్పట్లో కాంట్రాక్టుల కోసమే ఆయన బీజేపీలో చేరినట్లు పెద్దగా ప్రచారం జరిగినా, ఆయన మాత్రం కాంగ్రెస్ అధినాయకత్వాన్ని వ్యతిరేకించి రాజీనామా చేశారు. . అందువల్ల ఆయనను కేబినెట్ లో తీసుకునే విషయంలో ఇటు రేవంత్ కాని, అటు హైకమాండ్ కానీ సుముఖంగా ఉండే అవకాశం లేదు. దీంతో పాటు ఇప్పటికే నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉండగా మూడో వ్యక్తికి, అదే జిల్లాకుచెందిన ఒకే కుటుంబానికి రెండు పదవులు ఇస్తారా? అన్న అనుమానం కూడా లేకపోతేదు. కేబినెట్ విస్తరణలో మరో ఆరుగురికి అవకాశం ఉంటుంది. అందులో సామాజికవర్గం పరంగా చూసుకున్నా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మైనస్ గా మారనుంది. అదే సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు ప్రాతినిధ్యం లేకపోవడంతో అక్కడి నుంచి ఇద్దరికి చోటు కల్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మంత్రి పదవి రాదన్న ఫ్రస్టేషన్ లోనే ఈ రకమైన కామెంట్స్ చేస్తున్నారంటూ పార్టీ నేతలు అభిప్రాయపడుతున్నారు.

# కేంద్ర బడ్జెట్ పై కోటి ఆశలు

హైదరాబాద్, జనవరి 31

కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు ముహూర్తం ఖరారైంది. ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ బడ్జెట్‌పై తెలంగాణ సర్కారు ఆశలు పెట్టుకుంది. పలు భారీ పథకాలకు సాయం చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరింది. దీనికి సంబంధించిన ముఖ్యమైన అంశాలు ఇలా ఉన్నాయి.




1.హైదరాబాద్ రిజినల్ రింగ్ రోడ్డు, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో విస్తరణ, స్కిల్స్, స్పోర్ట్స్ వర్సిటీలు, ఫ్యూచర్ సిటీ.. వంటి పలు ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం కోరుతోంది.

2.ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో తెలంగాణ కోసం చేపడతామని చెప్పిన ప్రాజెక్టులకు కూడా నిధులు ఇవ్వాలని రేవంత్ సర్కారు డిమాండ్ చేస్తోంది.

3.మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా చేపట్టే పలు పనులకు రూ.14 వేల కోట్లు అవసరమని.. తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. దీనికి దశలవారీగా నిధులు ఇవ్వాలని కోరుతోంది.

4.ఇటు గోదావరి జలాల తరలింపు, గ్రేటర్ హైదరాబాద్‌కు భవిష్యత్తులో తాగునీటి అవసరాలు తీర్చేందుకు, మూసీలో శుద్ధమైన జలాల ప్రవాహంతో నగర వాసుల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేందుకు నిధులు అవసరం అని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి విన్నవించింది.

5.హైదరాబాద్ నగరంతో ఆర్ఆర్ఆర్‌కు అనుసంధానం చేస్తూ చేపట్టే రేడియల్ రోడ్ల నిర్మాణాని కూడా.. నిధులు కావాలని రేవంత్ సర్కారు ప్రతిపాదనలు పంపింది.

6.శంషాబాద్ విమానాశ్రయం నుంచి హైదరాబాద్ నలుమూలలకు మెట్రోరైలు విస్తరణ కోసం నిధులు కావాలని కేంద్రాన్ని తెలంగాణ ప్రభుత్వం కోరింది. దీని వల్ల ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని వివరించింది.

7.కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లు పెంచాలని కోరుతోంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో గ్రాంటుగా రూ.13,179 కోట్లు రాగా.. 2023-24లో రూ.41,259 కోట్లు వస్తాయని బడ్జెట్‌లో అంచనా వేశారు. కానీ.. రూ.9,730 కోట్లు మాత్రమే వచ్చాయి. దీంతో పలు పథకాలకు నిధులు కేటాయించలేదు.

8.గతేడాది దాదాపు 76 శాతం గ్రాంటుల్లో కోత పడింది. దీంతో 2024-25 తెలంగాణ బడ్జెట్‌లో కేంద్రం నుంచి వచ్చే గ్రాంటును రూ.21,636 కోట్లుగా చూపారు. కానీ గత 9 నెలల్లో రూ.4,771 కోట్లు మాత్రమే వచ్చాయి. మూడు నెలల్లో మరో రూ.5 వేల కోట్లకు మించి రాకపోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

9.గతంలో భారీగా కోత పడిన నేపథ్యంలో.. వచ్చే ఏడాది అన్ని పథకాలకు కలిపి గ్రాంట్లుగా దాదాపు రూ.30 వేల కోట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతున్నట్టు సమాచారం.

10.తెలంగాణ ప్రభుత్వం ఆశించిన స్థాయిలో కేంద్రం నుంచి నిధులు రాకపోతే.. ప్రతిష్టాత్మక పథకాలు, ప్రాజెక్టులకు డబ్బుల కొరత ఏర్పడే అవకాశం ఉందని తెలుస్తోంది.

====================

# గ్రేటర్ మేయర్ విజయలక్ష్మికి షాక్..

హైదరాబాద్, జనవరి 31, (న్యూస్ పల్స్)

గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఎప్పుడు ఏదో ఒక వివాదంలో ఉంటూనే ఉన్నారు. గత ప్రభుత్వంలో మేయర్‌గా ఎన్నికైన ఆమె బీఆర్ఎస్ అధికారం కోల్పోగానే కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గ్రేటర్ సమావేశాలు జరిగిన ప్రతిసారి సభ్యులపై నోరుజారడంతో అనేకసార్లు వివాదంలో చిక్కుకున్నారు. కాగా మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్‌పై బీఆర్ఎస్ అవిశ్వాసం పెట్టాలని ఇప్పటికే నిర్ణయించింది. అయితే తాజాగా విజయలక్ష్మికి మరో షాక్ తగిలింది. వారి కుటుంబ సభ్యులకు సంబంధించిన స్థలాల క్రమబద్ధీకరణపై బుధవారం హైకోర్టులో పిల్ దాఖలైంది.బంజారాహిల్స్‌లోని ఎన్బీటీ నగర్‌లో ఉన్న కోట్ల విలువ చేసే భూములను.. జీవో నెం.56 ద్వారా విజయలక్ష్మి తండ్రి ప్రస్తుత ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు కుటుంబ సభ్యులకు కేటాయించడాన్ని సవాలు చేస్తూ రఘువీరా రెడ్డి అనే వ్యక్తి హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ కేసులో కేశవరావు కూతురు, మేయర్ గద్వాల విజయలక్ష్మి, జీపీఏ హోల్డర్ కవిత, రెవెన్యూ అధికారులను ప్రతివాదులుగా చేర్చారు. కాగా గత ప్రభుత్వం వారి కుటుంబానికి కేటాయిస్తూ జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేస్తూ.. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని పిటిషనర్ తన వ్యాజ్యంలో కోరారు. దీనిపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ విచారణ చేపట్టారు. అయితే కౌంటర్ దాఖలు చేయడానికి ప్రతివాదుల తరపున న్యాయవాదులు కొంత గడువు కోరడంతో తదుపరి విచారణ వచ్చే నెల 27 కు వాయిదా పడింది.ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరిన మేయర్ విజయలక్ష్మి, ఆమె తండ్రి కేశవరావులు బీఆర్ఎస్ ప్రభుత్వంలోనూ పనిచేశారు. కేశవరావు రాజ్యసభ సభ్యుడిగా, పార్టీ ప్రధానకార్యదర్శిగా పనిచేయగా, విజయలక్ష్మి మేయర్‌గా పనిచేశారు. దాంతో నాటి ప్రభుత్వంతో ఉన్న అనుబంధంతో సదరు భూములకు సంబంధించి ప్రభుత్వంతో జీవో జారీ చేయించుకున్నారు. రాష్ట్రంలో అధికార మార్పుతో వారిద్దరూ కాంగ్రెస్‌లో చేరడంతో ప్రస్తుతం ఆ భూములను ఎలాగైన వారికి దక్కకుండా చేయాలని ప్రతిపక్ష నేతలు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం సాగుతోంది. అందులో భాగంగానే ప్రజావ్యాజ్యం వేశారంటున్నారు. మేయర్ విజయలక్ష్మి మొదటినుంచి కూడా వివాదాల చుట్టే తిరుగుతున్నారు. తాజాగా ఆమెపై అవిశ్వాసం పెట్టే దిశగా బీఆర్ఎస్ పావులు కదుపుతోంది. ఈ విషయమై మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పందించారు కూడా. త్వరలోనే గ్రేటర్‌లోని ఎమ్మెల్యేలు సమావేశమై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. వాస్తవానికి వారం క్రితమే ఈ సమావేశం జరగాల్సి ఉండగా మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోదరి అకాలమరణంతో సమావేశం వాయిదా పడింది. త్వరలోనే తిరిగి సమావేశమై అవిశ్వాసంపై బీఆర్ఎస్ నిర్ణయం తీసుకునే అవకాశం



ఉంది. అవిశ్వాసం నెగ్గుతుందా లేదా అన్న విషయం పక్కనపెడితే విజయలక్ష్మి పై అవిశ్వాసం పెట్టి తీరాల్సిందే అన్న నిర్ణయంతో బీఆర్ఎస్ ఉంది. అయితే ఎంఐఎం అవిశ్వాసానికి మద్ధతు తెలిపితే కొంతవరకు విజయలక్ష్మికి ప్రతికూలత ఏర్పడే అవకాశం ఉంది. ప్రస్తుతం ఈ భూమి వ్యవహారం ఎక్కడికి దారితీస్తుంటే త్వరలోనే తేలనుంది.

==========================

# కొత్త సీఎస్ ఎవరు...

## ప్రస్తుత సీఎస్ లో కనిపించని సీరియస్ నెస్

హైదరాబాద్, జనవరి 31, (న

పరిపాలనా పెద్దగా ఉన్న చీఫ్ సెక్రెటరీ సీరియస్‌గా ఉంటే కార్యదర్శి మొదలు కలెక్టర్ వరకు చిత్తశుద్ధితో పనిచేసేవారని, కానీ ఏడాది కాలంగా శాంతికుమారి పనితీరును పరిశీలిస్తే అలాంటి అభిప్రాయం కలగడం లేదన్నది ఆ చర్చల్లోని కీలకమైన అంశం. సీఎం ఆలోచనలకు, వేగానికి తగ్గట్టుగా పాలనా యంత్రాంగాన్ని నడిపించడంలో చీఫ్ సెక్రెటరీ తనదైన ముద్ర వేసుకోలేకపోయారన్న టాక్ గట్టిగానే వినిపిస్తోంది. ఐఏఎస్ ఆఫీసర్లలోనూ సీరియస్‌నెస్ లేకపోవడంతోనే ప్రభుత్వం విమర్శలపాలు కావడానికి మొయిన్ రీజన్‌గా చర్చించుకుంటున్నారు.

ప్రభుత్వం మారినప్పుడు.. సహజంగానే చీఫ్ సెక్రెటరీని మార్చే సంప్రదాయం ఉంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఆమెపై ఎంతో నమ్మకంతో అదే బాధ్యతల్లో కొనసాగించారని, చివరకు ఆర్థిక ఇబ్బందుల మధ్యే స్కీంల లబ్ధిని ప్రజలకు అందిస్తున్నా.. విమర్శలు రావడం సెక్రెటేరియట్‌లోని ఉన్నతధికారుల్లో చర్చకు దారి తీసింది. ప్రభుత్వ నిర్ణయాలను అమలు చేయాల్సిన అధికార యంత్రాంగాన్ని నడిపించాల్సిన సీఎస్ విమర్శలకు తావులేని తీరులో వ్యవహరించాల్సి ఉంటుందని, కానీ ముఖ్యమంత్రి, క్యాబినెట్ స్థాయిలో తీసుకునే నిర్ణయాల అమలులోనూ లోపాలు జరగడాన్ని ఎత్తిచూపుతున్నారు. పాలనా వ్యవస్థలో అలసత్వం, నిర్లక్ష్యం పేరుకుపోయిందన్న చర్చ నడుస్తోంది. అధికార యంత్రాంగానికి అధిపతిగా ఉండే సీఎస్ మొదలు వివిధ శాఖల్లోని కార్యదర్శులు, కలెక్టర్ స్థాయి వరకు విధుల పట్ల సీరియస్‌గా లేరనే విమర్శలు వస్తున్నాయి. చీఫ్ సెక్రెటరీ ఎవరినీ కలవరు.. చొరవ తీసుకొని కలవడానికి వచ్చిన కార్యదర్శులు, శాఖాధిపతులకు టైం ఇవ్వరు అనే విమర్శలు సచివాలయంలో బహిరంగంగానే వినిపిస్తున్నాయి. ఓ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఓ రోజు అదనంగా ఉంటే ఎవరికి చెప్పావు.. ఎందుకున్నావ్ అంటూ చీఫ్ సెక్రెటరీ మందలించిన విషయం పలువురు ఐఏఎస్‌ల మధ్య చర్చకు దారితీసింది. సీఎం సూచనలతోనే ఢిల్లీలో ఉన్నా అంటూ ఆయన బదులివ్వడంతో నొచ్చుకున్నారని కూడా వారి మధ్య గుసగుసలకు కారణమైంది. గతంలో రుణమాఫీ విషయంలో, తాజాగా గ్రామసభల్లో రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వరకు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆయా శాఖల అధికారులను, కలెక్టర్లను గైడ్ చేసి పనిచేయించుకోవడంలో ఆమె పనితీరుపై పలువురు అధికారుల్లో అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి. కొన్ని శాఖల్లో అధికారులు మంత్రులకు కూడా వివరాలను ఇవ్వడంలేదనే విమర్శలు ఉన్నాయి. అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసిన ఒక మంత్రి ఇటీవల ఈ శాఖ నుంచి తప్పుకోవడమే బెటర్ అనే అభిప్రాయానికి వచ్చారట. అడిగిన సమాచారాన్ని తన శాఖ అధికారులు ఇవ్వడమేలేదని ఓ మహిళా మంత్రి ఇటీవల వాపోయారట. చీఫ్ సెక్రెటరీ దృష్టికి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ద్వారా, సీఎంఓ అధికారుల ద్వారా తీసుకెళ్ళినా ఫలితం లేదని సైలెంట్ అయిపోయారన్న చర్చ జరిగింది. ప్రభుత్వ ఉద్దేశాలకు, లక్ష్యానికి అనుగుణంగా అధికారులను నడిపించాల్సిన సీఎస్.. సీఎం ఆదేశాలను నిరంతరం ఫాలో అప్ చేయడంలో పలువురు ఐఏఎస్‌లు ఆమెను వేలెత్తి చూపుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇక వివిధ శాఖల కార్యదర్శులకు చీఫ్ సెక్రెటరీకి మధ్య గ్యాప్ ఉన్నట్లు.. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా ఆ శాఖలతో ఫాలో అప్ సమీక్షలు మొక్కుబడిగా జరుగుతున్నాయినేది మరో ఆరోపణ. ఇందుకు కొన్ని ఉదాహరణలనూ సెక్రెటేరియట్‌లోని ఆఫీసర్లు, కింద శ్రేణిలో ఉన్న సిబ్బంది ప్రస్తావించినట్లు తెలుస్తోంది. సంక్షేమ హాస్టళ్లను బ్యూరోక్రాట్లు సందర్శించాలని, రాత్రి నిద్ర చేసి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకుని పరిష్కార మార్గాలను చూపాలని స్వయంగా ముఖ్యమంత్రి చెప్పినా అమల్లోకి రాలేదనేది ప్రధానంగా చర్చ నడుస్తోంది. ఒకరిద్దరు కలెక్టర్లు తప్ప సీఎం ఆదేశాలను పట్టించుకున్న అధికారులే లేరట. ఒకటికి రెండు సార్లు సీఎం స్వయంగా బ్యూరోక్రాట్లకు గుర్తు చేయాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఆ తర్వాత ఫలితం అంతంత మాత్రమే. ప్రభుత్వాన్ని విమర్శించడానికి ప్రతిపక్షాలకు ఇది ప్రచారాస్త్రంగా మారినట్లు సమాచారం. ఉన్నత స్థాయి సమీక్షల్లో, జిల్లా సదస్సుల్లో, కలెక్టర్ల సమావేశాల్లో ముఖ్యమంత్రి చెప్పినా దాన్ని అమలు చేయించడంలో సీఎస్ సీరియస్‌గా ఉంటే పరిస్థితి ఈ స్థాయికి చేరుకునేది కాదన్నది వారి అభిప్రాయం.

సీఎస్‌కు, సెక్రెటరీలకు మధ్య చోటుచేసుకున్న సమన్వయలేమి చివరకు కలెక్టర్‌కు, సచివాలయానికి మధ్య కూడా కొనసాగుతున్నదనే ఆరోపణలూ వస్తున్నాయి. కేంద్ర మంత్రి ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఓ కలెక్టర్ వ్యవహరించిన తీరుపై రాష్ట్ర మంత్రి మందలించటం వైరల్ అయింది గానీ.. అక్కడ జరిగిన లోపాలు, నిర్లక్ష్యంపై సీఎస్ తీసుకున్న క్రమశిక్షణా చర్యల్లేవన్న అంశాన్ని పలువురు బ్యూరోక్రాట్లు ప్రస్తావించారు. చాలా డిపార్టుమెంట్లలో ఇదే తరహా నిస్తేజం, స్తబ్ధత నెలకొన్నదని, చీఫ్ సెక్రెటరీ సీరియస్‌గా ఉంటే క్షేత్రస్థాయిలో పనులు లోపాల్లేకుండా సజావుగా జరిగేవని, గ్రామసభల్లో పొరపాట్లకు ఆస్కారం ఉండేది కాదని, ఇది లోపించడంతోనే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడానికి చాన్స్ ఇచ్చినట్లయిందన్నది వారి భావన. ఇప్పుడు సీఎస్ పనితీరుపై ఇటు అధికారులు, ప్రజల్లోనూ చర్చలు జరుగుతున్నాయి

రేసులోముగ్గురు

తెలంగాణకు కొత్త సీఎస్ ఎవరు అనేదానిపై ఇప్పుడు ఐఏఎస్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి పదవికాలం 2025 ఏప్రిల్ 7వ తేదీతో ముగియనుంది. దీంతో తదుపరి సీఎస్ ఎవరనే చర్చ మొదలైంది. ఇప్పటికే పలువురు సీనియర్ ఐఏఎస్?లు ప్రయత్నాలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. రేసులో జయేశ్ రంజన్, వికాస్ రాజ్, రామకృష్ణారావు, శశాంక్ గోయల్ తదితరులు ముందు వరుసలో ఉన్నారు. మరి వీరిలో ప్రభుత్వం ఎవరివైపు మొగ్గు చూపుతుంది అన్నది చూడాలి. 1989 బ్యాచ్‌కు చెందిన శాంతికుమారి బీఆర్ఎస్ హయాంలోనే సీఎస్గా నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర తొలి మహిళా ప్రధాన కార్యదర్శిగా ఆమె రికార్డు సృష్టించారు. 2023 జనవరి 11న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన ఈమె 2025 ఏప్రిల్ వరకు పదవిలో కొనసాగనున్నారు. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సీఎస్ ను మార్చుతారన్న చర్చ నడించింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయకుండా శాంతి కుమారినే ఆ పదవిలో కొనసాగించింది. ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్ 1992 బ్యాచ్ కు చెందినవారు. ప్రస్తుతం ఈయన ఐటీ, ఇండస్ట్రీస్ స్పెషల్ సీఎస్గా కొనసాగుతున్నారు. ఆయనకు ఇంకా రెండున్నరేండ్ల సర్వీస్ ఉంది. 1992 బ్యాచ్ ఐఏఎస్ అధికారి వికాస్ రాజ్ కు ఇంకా మూడేళ్ల సర్వీస్ ఉంది. ప్రస్తుతం ఈయన ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సాధారణ ఎన్నికల్లో ఈయన సీఈవోగా కూడా పనిచేసిన అనుభవం ఉంది. ఇటీవల సీఎస్ శాంతి కుమారి సెలవుపై వెళితే.. వికాస్ రాజ్కే తాత్కాలిక బాధ్యతలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. 1990 బ్యాచ్కు చెందిన సీనియర్ ఐఏఎస్ శశాంక్ గోయల్ కూడా సీఎస్ రేసులో ఉన్నారు. ఇప్పుడున్న ఐఏఎస్లో అందరి కంటే ఆయనే సీనియర్. ప్రస్తుతం ఎంసీహెచ్ఆర్డీ డీజీగా పనిచేస్తున్నారు. ఈయన రిటైర్ కావడానికి ఇంకా ఏడాదిన్నర టైమ్ మాత్రమే ఉంది. 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి రామకృష్ణారావు ఈ ఆగస్టులో పదవీ విరమణ చేయనున్నారు. ప్రస్తుతం ఫైనాన్స్ స్పెషల్ సీఎస్గా ఈయన కొనసాగుతున్నారు.

## బ్యాంకింగ్ సేవలు ప్రజలకు అందేలా చర్యలు

**- ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు ఉండాలి**

**- యువతకి స్వయం ఉపాధి అందేలా రుణాలను సత్వరం మంజూరు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

పెద్దపల్లి

బ్యాంకింగ్ సేవలు జిల్లాలోని ప్రజలకు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ, డీ.ఎల్.ఆర్.సి సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా ప్రజలకు అందే రుణాలు పెరగాలని, జిల్లాలో డిసెంబర్ 31 నాటికి క్రెడిట్ డిపాజిట్ నిష్పత్తి 102% ఉందని, జిల్లాలో ప్రతి బ్యాంకు సిడి నిష్పత్తి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రైతులకు పంట రుణాల క్రింద 1864 కోట్లు పంపిణీ చేయడం లక్ష్యం కాగా డిసెంబర్ చివరి నాటికి 1037 కోట్ల పంపిణీ చేశామని, పెండింగ్ లక్ష్యాన్ని చివరి క్వార్టర్ లో యాసంగి పంటకు పూర్తి చేసేందుకు కృషి చేయాలని, వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తూ పంట పెట్టుబడి కోసం పంట రుణాలు బ్యాంకుల నుంచి మాత్రమే తీసుకునేలా చూడాలని అన్నారు. రైతు రుణ మాఫీ సంబంధించి 54 ఖాతాలలో సోమ్ము జమ జరిగినా రైతులకు అందించ డంలో ఆలస్యం వల్ల రుణమాఫీ కాలేదని, ఆ నిధులు రిటర్న్ వెళ్ళాయని అన్నారు. దీని పై పూర్తి స్థాయిలో నివేదిక అందించాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులతో చర్చించి ఆ



నిధులు మళ్ళీ వచ్చేలా చేయాలని అన్నారు. ఆధార్ తప్పులు, ఇతర సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగని ఖాతాల సమస్యలు పరిష్కరించి సదరు రైతులకు కూడా రుణమాఫీ అందేలా చూడాలని అన్నారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపిణీ కు నిర్దేశించిన లక్ష్యంలో 79% చేరుకున్నాం అని, ఇదే దిశగా మిగిలిన లక్ష్యం సైతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని అన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1164 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా 650 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచీ నుంచి కనీసం 5 వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు చేపట్టాలని, అర్హులైన యువతకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జనవరి 27 నాటికి 4 వేల 559 స్వశక్తి సంఘాలకు 386 కోట్ల 99 లక్షలు, మెప్మా కింద 411 సంఘాలకు 49 కోట్ల 34 లక్షల బ్యాంకు రుణాలు అందించా మని అధికారులు తెలిపారు. స్వశక్తి సంఘాలకు నిర్దేశించు కున్న లక్ష్యంలో 80 శాతం మాత్రమే పూర్తి కావడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. మహిళా సంఘాల రుణాలలో ఎన్.పి.ఏ ప్రస్తుతం 1.34 శాతం ఉందని దీనిని మరింత తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు వివిధ పథకాల క్రింద యువతకు రుణాలు అందించాలని, స్టాండ్ అప్ ఇండియా క్రింద డిసెంబర్ చివరి నాటికి 20 యూనిట్లకు 3 కోట్ల 62 లక్షల, ముద్రా రుణాల కింద 20 వేల 417 మంది లబ్ధిదారులకు 156 కోట్ల 94 లక్షల రుణాలు అందించామని తెలిపారు.

ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం కింద ప్రస్తుత సంవత్సరంలో మూడు కోట్ల 32 లక్షల విలువగల 64 యూనిట్లను గ్రౌండ్ చేయడం జరిగిందని తెలిపారు. యువతకు ఉపాధి అందించే విషయంలో అధికారులు చొరవ చూపాలని , ఈ పథకాల పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

పి.ఎం.ఎఫ్.ఎం.ఈ ను వినియోగిస్తూ ఇందిరా మహిళా శక్తి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న 28 డి.పి.ఆర్ లను పరిశీలించి అర్హులైన యూనిట్ల గ్రౌండింగ్ చేయాలని, బ్యాంకు మేనేజర్ వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పై వెంటనే నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానమంత్రి స్వానిధి క్రింద జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుం డం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వీధి వ్యాపారులకు రుణాలు అందించాలని, రెండవ సారి తీసుకున్న రుణాలు చెల్లించిన ప్రతి వ్యాపారికి మూడవ సారి 50 వేల వరకు రుణం మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో 45 మరి అర్హులకు 91 లక్షల రుణం పంపిణీ చేశామని, మత్స్య శాఖ ద్వారా 81 మందికి 2 కోట్ల 54 లక్షల రుణ పంపిణీ జరిగిందని అన్నారు. వ్యవసా య మార్కెటింగ్ ఇన్ ఫ్రా, ఎఫ్.పి.ఓ , పశుసంవర్ధక వసతుల కల్పన క్రింద కేంద్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా అమలు చేసే సబ్సిడీ పథకాలపై అవగాహన కల్పిస్తూ అవసరమైన వారు వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ 2025-26 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రణాళిక బుక్ లెట్ ను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్ , వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్షరసాధకుడు.. విజ్ఞాన సేవకుడు..

## మొగిలిగిద్ద పాఠశాలకు ప్రగతి వెలుగులు తెచ్చిన గురువర్యుడు..

**స్వాతంత్ర సమరయోధుడు ఎన్.కే.రంగారావు**

**ఆచార్య హరగోపాల్ లాంటి మేధావులను తయారు చేసిన చరిత్ర..**

**కోట్ల విలువైన భూమి నిర్దవెల్లి లో బడికి ధారదత్తం**

**షాద్ నగర్ లో తొలి ఐటిఐ, టిటిఐ, డిగ్రీ కళాశాల ఆయనవే**

**150 సంవత్సరాల వసంతాల వేళ గుర్తు చేసుకుందాం**



నేను నాటిన చిన్న విత్తనం.. వే వేల అక్షర వనాలను అందించే కల్పవృక్షం.. ఈ మాటలు చెప్పింది ఎవరో కాదు.. స్వాతంత్ర సమరయోధుడుగా, విద్యావేత్తగా, విద్యాలయాల రూపకర్తగా నియోజకవర్గంలో కీర్తి ప్రతిష్టలు అందుకున్న ఎన్.కే రంగారావు. షాద్ నగర్ పట్టణంలోని ఠాగూర్ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకుడు ఎన్ కె రాజేంద్రప్రసాద్ తండ్రిగారైన ఎన్ కే రంగారావు కు మొగిలిగిద్ద పాఠశాలతో ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేదు. విద్యావ్యవస్థలో తనదైన ముద్ర వేసి కోట్లాది రూపాయల విలువైన భూమిని సైతం అక్షర సైనికులను తయారు చేసేందుకు ధారదత్తం చేసిన ఆయన ప్రత్యేకతల గురించి ఒక్కసారి చెప్పుకుంటే..

ఇది చరిత్ర..

ఫరూక్ నగర్ మండల కేంద్రంలో నివాసం ఉండే ఎన్ కే రంగారావు స్వగ్రామం కేశంపేట మండలం నిర్ద వెల్లి. నిజాం కాలంలోనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువుతీరిన ఆయన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో పాల్పంచుకున్నారు. తర్వాత కాలంలో విద్యాభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగారు. తనకున్న జీతంలో విద్యాలయాలకు డబ్బులు ఖర్చు చేస్తూ ఎంతోమందికి చదువు చెప్పించిన ఘనత ఆయన సొంతం. ఆయన స్వగ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం కోసం కోట్ల విలువైన తన సొంత భూమిని ఆయన ప్రభుత్వానికి ఇచ్చారు. ఫరూక్నగర్ మండల కేంద్రంలో గల ఉన్నత పాఠశాలకు కూడా ఆయన సేవలు అందించారు. ఇక షాద్ నగర్ పరిధిలో మొట్టమొదటి ఐటిఐ, టిటిఐ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల వంటివి ఆయన ఆధ్వర్యంలోనే రూపుదిద్దు కున్నాయి. చదువుకునే ఆర్థిక స్తోమత లేని వారిని కూడా చేరదీసి తన కళాశాలలో, పాఠశాలల్లో చదువులు చెప్పించడం, టిటిఐ, ఐటిఐ శిక్షణల ద్వారా వారికి ఉపాధి అందించడం వంటి ఎన్నో కార్యక్రమాలు ఆయన చేపట్టారు. అక్షర సేవలో అలుపెరుగని సేవకుడిలా ఆయన ముందుకు సాగిన తీరు చిరస్మరణీయం.

మొగిలిగిద్దతో అనుబంధం..

షాద్ నగర్ నియోజకవర్గం లో మొట్టమొదటి పాఠశాల మొగిలిగిద్ద పాఠశాల. 1873లో కేవలం ఉర్దూ మాధ్యమంగా ఉన్న ఈ పాఠశాలను 1956లో బూర్గుల రామకృష్ణారావు సహకారంతో ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దడమే కాకుండా, తెలుగు మీడియంలో ఈ పాఠశాల ద్వారా ప్రవేశపెట్టి కీర్తి గడించారు. అప్పట్లో పాఠశాలకు ఎలాంటి సదుపాయాలు లేకపోయినా తనకున్న కొద్దిపాటి జీవితంలో నుంచి ఫర్నిచర్ తెప్పించి ఏర్పాటు చేయడం, దాతల సహకారంతో పాఠశాలకు సదుపాయాలు చేకూర్చడం వంటివి చేపట్టారు. చుట్టుముట్టున్న గ్రామీణ విద్యార్థులకు అక్షరం నేర్పించే ఈ పాఠశాలను తీర్చిదిద్దడంలో ఆయన పాత్ర ఎంతో కీలకం. మొగిలిగిద్ద పాఠశాల 150 వసంతాల వేడుకను జరుపుకుంటున్న ఈ శుభ సమయంలో, సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటిస్తున్న తరుణంలో ఈ పాఠశాల కోసం నిరంతర సేవకుడిలా కృషిచేసిన ఎన్కె రంగారావు సేవలు ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

## గురుకులాలు సద్వినియోగం చేసుకోవాలి

మంథనిగురుకులాలను సద్వినియోగం చేసుకోవాలని మంథని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ శుక్రవారం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతున్న గురుకులాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ఉమ్మడి గురుకులాల 5వ తరగతి ప్రవేశ పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని ఆయన కోరారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ జనరల్ గురుకులాలలో 5వ తరగతి ప్రవేశ పరీక్షకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 తరగతిలో ఖాళీల కొరకు ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈలో 9వ తరగతి ప్రవేశానికి, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ ఖమ్మం, పరిగి ఎస్ఓఈలో ఎనిమిదో తరగతి ప్రవేశానికి, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. విద్యార్థులు ఫిబ్రవరి 01 లోపు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థి కులం సర్టిఫికెట్ నెంబర్, ఆదాయం సర్టిఫికెట్ నెంబర్, ఆధార్ కార్డు నెంబర్, బర్త్ సర్టిఫికెట్, స్టడీ సర్టిఫికెట్, ఫోటో లతో ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోగలరని ఆయన సూచించారు. (

## అధికార లాంఛనాలతో పోలీసు డాగ్ 'వీనా'కు అంత్యక్రియలు

### జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విజయనగరం

పోలీసు డాగ్ వీనా (12సం.లు) మృతి చెందినదని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. చివరి శ్వాస వరకు స్నిఫర్ డాగ్ గా వీనా జిల్లా పోలీసుశాఖకు ఎనలేని సేవలందించింది. జిల్లాకు వచ్చే ముఖ్య వ్యక్తుల భద్రతకు చేపట్టే చర్యల్లో ఎప్పుదూ దూ ముందుదేదని అయన అన్నారు. జిల్లా పోలీసుశాఖలో స్నిఫర్ డాగ్ గా విశేషమైన సేవలందించి, మృతి చెందిన పోలీసు డాగ్ 'వీనా'కు అధికార లాంఛనాలతో అయ్యన్నపేట శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీతెలిపారు. 2014 సం.లో ఫిమేల్ స్నిఫర్ డాగ్ గా 'వీనా' ఇంటిలిజెన్సు విభాగంలో శిక్షణ పూర్తి చేసుకొని జిల్లాకు వచ్చినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. శిక్షణ సమయంలో 'వీనా'కు వెంకటరావు అనే ఎఆర్ కానిస్టేబులు హ్యాండలర్ గా



వ్యవహరించే వారని, ఆయన 2021లో మరణించడంతో 'వీనా' బాధ్యతలను మరో ఎఆర్ కానిస్టేబులు ఎన్.శ్రీనివాసరావు (జానీ)కి అప్పగించామన్నారు. డాగ్ వీనా తన చివరి శ్వాస వరకు జిల్లా పోలీసుశాఖకు సేవలందించిందన్నారు. జిల్లాకు ముఖ్య వ్యక్తులు విచ్చేసే సమయంలో వారి భద్రత కొరకు బాంబ్ స్క్వాడ్ మరియు డాగ్ స్క్వాడ్ చేపట్టే ముందస్తు భద్రత చర్యల్లో చురుకుగా పాల్గొని, ఎక్సప్లోజివ్స్ ను గుర్తించేందుకు తనిఖీలు నిర్వహించేదన్నారు. అదే విధంగా పోలీసు పరేడ్ గ్రౌండులో నిర్వహించే గణతంత్ర, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనే ముఖ్య అతిధులకు పుష్ప గుచ్ఛాలనుఅందించడంలో నేర్పుగా వ్యవహరించేదన్నారు. పోలీసు డ్యూటీ మీట్స్ లోను ఏజన్సీ ప్రాంతాల్లో మావోయిస్టులుపాతిపెట్టిన ల్యాండు మైన్స్, ఎక్స్ప్లోజివ్ వస్తువులను గుర్తించుటలో చురుకుగా వ్యవహరించి, పోలీసుల మన్ననలు పొందిందన్నారు. డాగ్ వీనాకు వైద్య పరీక్షలు నిర్వహించి, వృద్ధాప్యంతోనే మృతి చెందినట్లుగా వెటర్నరీ డాక్టరు ధర్మారావు నిర్ధారించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

హాజీపూర్, జనవరి 31

ప్రజలం దరికీ సంక్షేమపథకాలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాల ప్రారంభోత్సవంలో భాగంగా ఆదివారం ర్యాలీగ్రామంలో కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు ప్రారంభించారు. రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జారీ పథకాలను అర్హులకు అందించి పథకాలను లాంఛనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లా డుతూ సంక్షేమఫలాలు, ప్రయోజనాలు ప్రతిఒక్క రికీ అందడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ మేరకు అందరికి లబ్ధిచూకూరేలా చూస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టుకుంటామనే వారికి ప్రాధాన్యత ఉంటుందని, ఈజీఎస్ కూలీలకు నిబంధనల మేరకు సోమవారం వారివారి ఖాతాల్లో ఆరువేల రూపాయల చొప్పున జమఅవుతాయని అన్నారు. ఎస్సీ,ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలు, బీసీలకు ఇందిరమ్మ ఇంటి కింద 5 లక్షల రూపాయలు మంజూరు అవుతాయన్నారు. నాలు గేళ్లలో నియోజకవర్గంలోని నిరుపేద అర్హులకు ప్రతీ సంక్షేమ పథకం అందుతుందని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టించి రాష్ట్రంలో అగ్రగామిగా నిలువుతామన్నారు. ర్యాలీ, నాగారం, గడ్‌పూర్, చిన్నగోపాల్‌పూర్ గ్రామాల్లోని ప్రజలకు, గిరిజ నులకు అండగా నిలుస్తామన్నారు. ఈ నాలుగు గ్రామా లంటే తనకు ఇష్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇక్కడే పథ కాలు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్ర మంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మ, డీఆర్డీవో కిషన్, తహసీల్దార్ శ్రీనివాసరావు దేశ్‌పాండే, పలువురు నాయ కులు, ప్రజాప్ర తినిధులు పాల్గొన్నారు.

లక్సెట్టిపేట రూరల్/దండేపల్లి: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. ఆదివారం లక్సెట్టిపేట మండలంలోని కొత్తూర్‌గ్రామంలో, దండేపల్లి మండలం ధర్మరావు పేటలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొ ని మాట్లాడారు. ఈరోజు నుంచి ప్రతిరోజు ఈపథ కాలు అమలులో ఉంటాయని ఇప్పుడు రాకుంటే ఇకరాదు అనే ఆలోచన ఎవరూ పెట్టుకోకూడ దన్నారు. రాని వాళ్లు తక్షణమే సంబంధిత కార్యాల యాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అనంతరం నాలుగు సంక్షేమ పథకాలైన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, కొత్త రేషన్ కార్డులతోపాటు ఇందిరమ్మ ఇండ్ల పథకాల ప్రొసీ డింగ్‌లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్ర మంలో జీసీసీ చైర్మన్ కొట్నాక తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ఆరిఫ్, తహసీల్దార్ దిలీప్‌కు మార్, మండల ప్రత్యేక అధికారి సంజీవరెడ్డి, ఎంపీడీవో సరోజ, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్య క్షుడు పింగళి రమేష్, దండేపల్లిలో తెలంగాణ గిరిజన ఆర్థిక అభివృద్ధి సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి, మార్కెట్‌కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చందు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదిత రులు పాల్గొన్నారు.

కోటపల్లి: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని బొప్పారం గ్రామంలో ఆదివారం నాలుగు సంక్షేమ



పథకాల అమలును అధికారులతో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి పురు షోత్తం నాయక్, ఎంపీడీవో లక్ష్మయ్య, తహసీల్దార్ మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

నెన్నెల: మండలంలోని జంగాల్‌పేటలో ఆది వారం నిర్వహించిన ప్రజాపాలనలో కొత్తరేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా లబ్ధిదారులకు స్పెషల్ ఆఫీసర్ రవూఫ్ ఖాన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీ ల్దార్ సబ్బ రమేష్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్, నాయ కులు పాల్గొన్నారు.

జైపూర్: మండలంలోని గంగిపెల్లి గ్రామంలో ప్రజాపాలనలో ఆత్మీయభరోసాకు 35మంది, ఇంది రమ్మ ఇళ్లకు 65మంది, రేషన్‌కార్డులకు 127మంది, రైతు భరోసాకు 412మందికి మంజూరుపత్రాలను జడ్పీ సీఈవో గణపతి అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ, తహశీల్దార్ వనజారెడ్డి, ఎంపీవో శ్రీపతి బాపు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ విద్యా సాగర్, వ్యవసాయాధికారి మార్క్‌గ్లాడ్‌సన్, ఈజీఎస్ ఏపీవో బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడు తున్న సంక్షేమపథకాలు అర్హులందరికీ చేకూరు తాయని ఆర్డీవో హరికృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ రైతు వేదికలో సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హతప త్రాలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమం లో ప్రత్యేకాధికారి దురా ప్రసాద్, తహసీల్దార్ జోత్స్న, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు: మండలంలోని పొక్కూరులో ఇంది రమ్మ ఆత్మీయ భరోసా 66మంది లబ్ధిదారులకు, నూతన రేషన్ కార్డులు 37మందికి, రైతు భరోసా పథకంకింద 704మంది లబ్ధిదారులకు జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజ్మత్‌అలీ, గ్రామప్రజలు పాల్గొన్నారు.

వేమనపల్లి: మండలంలోని కల్లెంపల్లిలో రేషన్ కార్డులు 19మందికి, ఇందిరమ్మ ఇళ్లు 109మందికి, రైతు భరోసా పథకంలో 152 మందికి, ఆత్మీయ భరోసా 7లబ్ధిదారులకు మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, ఇన్‌చార్జీ ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో సత్యప్రసాద్, మాజీ జడ్పీటీసీ ఆర్ సంతోష్‌కుమార్ గ్రామస్థులు పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలోని బుగ్గగూడంలో 38 మందికి ఆత్మీయ భరోసా, 211 మందికి రైతు భరోసా, 38మందికి రేషన్ కార్డులు, 125 మందికి ఇందిరమ్మ ఇళ్ల అర్హత పత్రాలను మండల ప్రత్యేక అధికారి సాంబశివరావు అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ భోజన్న, ఎంపీవో షేక్ సఫ్దర్‌అలీ, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్, ఏపీవో నవీన్‌కుమార్, అధికారులు లక్ష్మీనారాయణ, సురేష్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తాండూర్: అర్హులైన ప్రతీ లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందుతాయని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ అన్నారు. ఆదివారం తాండూర్ మండలంలోని గోపాల్‌నగర్ గ్రామంలో రైతుభరోసా 186, ఆత్మీయ భరోసా 36, రేషన్ కార్డులు 37, ఇందిరమ్మ ఇళ్ళు 70 మందికి ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి అంజయ్య, తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్, డీటీ ప్రసాద్, ఏవో సుప్న, ఎస్సై కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమారం: మండలంలోని దాంపూర్ గ్రామంలోని లబ్ధిదారులను మండల స్పెషల్ ఆఫీసర్ కల్పన, ఎంపీడీవో మధుసూదన్, తహసీల్దార్ సదానందం ఆధ్వర్యంలో లబ్ధిదారుల జాబితాను ప్రకటించారు. ఈ సందర్భంగా రైతు భరోసాకు గ్రామ వ్యాప్తంగా 312మంది ఉండగా 81మందికి రైతు భరోసా పత్రాలను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 41మందికి గాను 22మందికి, ఇందిరమ్మ ఇళ్లు 130మందికి గాను 12, రేషన్‌కార్డులు 16 మంది లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందజేశారు.

మందమర్రి రూరల్: మండలంలోని పొన్నారం గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల లబ్ధిదారులకు అర్హత పత్రాలను ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేశ్వరి, తహసిల్దార్ సతీష్‌కుమార్, ఎంపీడీవో రాజేశ్వర్, ఆర్ఐ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

%సిఠివ ాూఅశ్రీఖఝెు దీథీఖశ్రీ దీవ్షవవఐ దీఠీం ాూఅ జకీఅన్షతీఠం వామ్రుఎవతీం

# పట్టణ ప్రజలకు రుణపడి ఉంటా

చెన్నూరు, జనవరి 31

: పట్టణ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చన రామ్‌లాల్‌గిల్డా అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమా వేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాల పదవీ కాలంలో తనకు సహకరించిన పట్టణ ప్రజలు, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్లు, సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీ నాయకులకు రుణపడి ఉ



ంటానన్నారు. పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినందుకు గర్వంగా ఉందన్నారు. అనంతరం కౌన్సిలర్లను, మున్సిపల్ సిబ్బం దిని సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్‌కుమార్, జడ్పీ మాజీవైస్‌చైర్మన్ రాజిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కమిషనర్ మురళీకృష్ణ పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కాగా ఆత్మీయవీడ్కోలు సమావేశం కాం గ్రెస్, బీఆర్ఎస్ నాయకులు మధ్య రసా భాసగా జరిగింది. మాజీఎమ్మెల్యే బాల్క సుమన్‌ను నాన్‌లోకల్ అని కాంగ్రెస్ నాయ కులు ప్రస్తావించడంతో ఇరుపార్టీల నాయ కుల మధ్య కొంతసేపు వాగ్వాదం చోటు చేసుకుంది.

# విజేతలను స్ఫూర్తిగా తీసుకోవాలి

సిరిసిల్ల క్రైం, జనవరి31

విజేతలను స్ఫూర్తి గా తీసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సిరిసిల్ల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన న్యాయవాదులకు ఆమె బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల వల్ల న్యాయవాదుల్లో స్నేహభావం మరింత పెంపొందుతుం దన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా క్రీడలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సృజన, జూనియర్ సివిల్‌జడ్జి గడ్డం మేఘన, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దోర్నాల సంజీవరెడ్డి, కార్యదర్శి వెంక టి, క్రీడల కార్యదర్శి గుడ్ల కిషన్, కోశాధికారి బిట్ల విష్ణు, సీని యర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారులు

కరీంనగర్ కార్పొరేషన్, జనవరి 31

మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ముగియనుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారులను నియమిస్తూ ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలకు ఆయా జిల్లాల లోకల్ బాడీ అదనపు కలెక్టర్లను ప్రత్యేకాధికారులుగా నియమించింది. కరీంనగర్ నగరపాలక సంస్థలో కొత్తపల్లి మున్సిపాలిటీని విలీనం చేయడంతో దానికి ప్రత్యేకాధికారిని నియమించలేదు.



%క రీం నగ ర్ లో ని చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలకు ప్రత్యేకాధికారిగా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ప్రఫుల్ దేశాయ్, పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీలకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) జే అరుణశ్రీ, రామగుండం నగరపాలక సంస్థకు కలెక్టర్ కోయ శ్రీహర్ష, జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్ మున్సిపాలిటీకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) గౌతమ్‌రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడకు అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) ఖీమ్యానాయక్‌కు బాధ్యతలు అప్పగించారు.

28తో ముగియనున్న కరీంనగర్ మున్సిపల్ పదవీ కాలం

కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గం పదవీకాలం ఈ నెల 28తో ముగియనున్నది. దీంతో నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారిగా కలెక్టర్ పమేలా సత్పతికి బాధ్యతలు ఇచ్చారు.

# సొంత స్థలం ఇచ్చి ఇళ్లు నిర్మిస్తాం

యాదగిరిగుట్ట రూరల్, జనవరి 31

: భూమిలేని నిరుపేదలకు తన సొంత భూమి ఎకరం స్థలంలో ఇళ్లు నిర్మించి ఇస్తానని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని సైదాపురం గ్రామం లో సంక్షేమ పథకాల మం జూరు పత్రాలను అందజేసి మాట్లాడారు.



పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరికి అందజేస్తామన్నారు. సైదాపురం గ్రామాన్ని ఆలేరు నియోజకవర్గంలోనే మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దుతానన్నారు. ఆలేరులో కరు వు రాకుండా ఉండటానికి గోదావరి జలాలతో 120 చెరువులను నింపి భూగర్భజలాలు పెంచడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, మండల ప్రత్యేక అధికా రి సవిత, హౌసింగ్ డీఈఈ శ్రీరాములు, ఏఈ కోటయ్య, తహసీల్దార్ జి. దేశ్యానాయక్, ఎంపీడీవో నవీన్‌కుమార్, ఎంపీవో సలీం, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, సర్పంచ్ బీర్ల శంకర్, ఉప సర్పంచ్ దుంబాల సురేఖ వెంకటరెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు కాను గు బాలరాజ్‌గౌడ్, పంచాయతీ అధికారి రోజ, సీస అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వీడ్కోలు పదవులకే తప్ప.. ప్రజా సేవకు కాదు

వీడ్కోలు పదవులకే తప్ప.. ప్రజాసేవకు కాదని బీర్ల అయిలయ్య అన్నారు. స్థానిక మునిసిపల్ పాలవర్గం వీడ్కోలు సమావేశానికి హాజ రై మాట్లాడారు. చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డిల ను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్యరెడ్డి, కమిషనర్ అజయ్‌కుమార్ రెడ్డి, వైస్ చైర్మన్ కాటంరాజు, కౌన్సిల ర్లు గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్, ముక్కెర్ల మల్లేశయాదవ్, బబ్బూరి మౌనిక శ్రీధర్, బూడిద నరేందర్, సీస విజలక్ష్మీకృష్ణగౌడ్, గొలికార్ అరుణరాజేష్, తాళ్లపల్లి నాగరాజు, దండేబోయి న అనిల్, ఆవుల మమతసాయి, బిట్టు సరోజహరీష్, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంట య్య, ఎన్‌డి. బాబా, గోర్ల పద్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రాష్ట్రాన్ని అధోగతి పా లు చేసిన పదేళ్ల బీఆర్ఎస్ గడీల పాలన పో యి, ప్రజలు కోరుకున్న ప్రజాపాలన వచ్చింద ని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని తిమ్మాపురం లో సంక్షేమ పథకాల మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీలను ఏడాది పాలనలో అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, తహసీల్దార్ వి.రవికుమార్, ఎంపీడీవో రాములునాయక్, మాజీ జడ్పీటీసీ నరేందర్, మాజీ ఎంపీపీ మంగమ్మ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మేయర్‌పై బీఆర్ఎస్ అవిశ్వాసం తీర్మానం..?

కరీంనగర్ కార్పొరేషన్, జనవరి 31 : కరీంనగర్ మేయర్ వై సునీల్‌రావుపై అవిశ్వాసం తీర్మానం ఇచ్చేందుకు రంగం సిద్దమైంది. ఈ మేరకు ఆ అవిశ్వాస నోటీసులపై ఇప్పటికే 31 మంది కార్పొరేటర్లు సంతకాలు చేసినట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నోటీసులను సోమవారం ఉదయం కలెక్టర్‌కు అందించేందుకు బీఆర్ఎస్ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. నగర మేయర్ బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరడంతో బీఆర్ఎస్ సరికొత్త వ్యూహాన్ని సిద్దం చేసింది. ఆయనపై అసంతృప్తితో ఉన్న కార్పొరేటర్లను కలుపుకొని అవిశ్వాసాన్ని తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నది.

%ముఖ్యంగా ఈనెల 28తో పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్నా ఉన్న రెండు రోజుల్లోనూ మేయర్‌పై కార్పొరేటర్లు, ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూపించేందుకు చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగానే అవిశ్వాసానికి సంబంధించి కార్పొరేటర్ల సంతకాలు చేపట్టగా ఇప్పటికే 31 నుంచి 35 మంది మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం అధికారులకు నోటీసులు అందించే సమయానికి ఈ సంఖ్య మరింత పెరుగుతుందని బీఆర్ఎస్ భావిస్తోంది.

మేయర్ బీజేపీలో చేరే సమయంలోనూ ఆయనతో పాటు పెద్ద సంఖ్యలో కార్పొరేటర్లు చేరుతారని ప్రచారం సాగినా, చివరకు ఇద్దరు మాత్రమే చేరారు. దీంతో మేయర్ తీరుపై అసంతృప్తితో ఉన్న కార్పొరేటర్లందరూ రెండు రోజులే గడువు ఉన్నా అవిశ్వాస నోటీసులు ఇవ్వాలని నిర్ణయించి ఇప్పటికే సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. కాగా, కరీంనగర్ నగరపాలక సంస్థలో పాలకవర్గ పదవీకాలం ముగుస్తున్న సమయంలో చేపడుతున్న ఈ అవిశ్వాసంపై ఎలాంటి చర్చ సాగుతుందోనన్న ఆసక్తి నెలకొంది.

# ప్రొటోకాల్ రగడ

బోథ్, జనవరి 31 : బోథ్ మండలంలోని కుచులాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన గ్రామసభలో ప్రొటోకాల్ రగడ నెలకున్నది. లబ్ధిదారులకు నాలుగు పథకాల పత్రాలు అందించేందుకు గ్రామసభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆహ్వానించారు. మధ్యాహ్నం ఒకటిన్నరకు సభ మొదలు కావాల్సి ఉండగా ఎమ్మెల్యే మరో గ్రామంలో కార్యక్రమానికి వెళ్లి రావడానికి కొంత ఆలస్యం



అయింది. గ్రామసభకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే వచ్చే దాక ఎందుకు సమావేశాన్ని ప్రారంభించడం లేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఈ సమయంలో బీఆర్ఎస్ శ్రేణులతో ఎమ్మెల్యే అక్కడి చేరుకున్నారు. ఎమ్మెల్యే రాకుండానే సమావేశాన్ని ఎలా ప్రారంభిస్తారని ప్రొటోకాల్ ఎందుకు పాటించడం లేదని బీఆర్ఎస్ నాయకులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దశలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు నినాదాలు చేయడంతో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. సీఐ వెంకటేశ్వర్ రావ్, ఎస్సై ప్రవీణ్‌కుమార్, శిక్షణ ఎస్సై రాజశేఖర్ రెడ్డి ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేయగా తోపులాట జరిగింది. ఎమ్మెల్యే సభ ప్రాంగాణానికి చేరుకుని సంయమనం పాటించాలని, లబ్ధిదారులకు పత్రాలు అందించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో రాజకీయాలు ఎందుకు అని సముదాయించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వాజిద్ అలీ, తహసీల్దార్ సుభాష్ చందర్, ఎంపీడీవో రమేష్, ఏపీవో జగ్గేరావ్, ఏఎంసీ చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ వసంత్‌రావ్, డైరెక్టర్లు రాజు యాదవ్, పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేదని కార్మికుని ఆత్మహత్య

పెద్దపల్లి: ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లేసి గెలిపించిన ప్రజల ప్రాణాలనే బలిగొంటున్నది. గెలిచే వరకు ఎన్నో హామీలు ఇచ్చి తీరా ఎన్నికల్లో విజయం సాధించాక ప్రజలను నిలువునా మోసం చేసింది. దీంతో అనేక మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు.

## టియూడబ్ల్యూజే సభ్యత్వ నమోదులో అవకతవకలు

### -అర్హులైన జర్నలిస్టుల ఓట్లతో జరగలే
### -అనర్హులైన దొంగ ఓట్లతో ఎన్నికలు నిర్వహణ
### -హైకోర్టుకు చేరిన ఎన్నికల పంచాయితీ
### -విచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్, కార్మిక శాఖకు ఉత్తర్వులు జారీ

కరీంనగర్, జనవరి 31(భారత శక్తి):గత ఏడాది డిసెంబర్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు కరీంనగర్ జిల్లా శాఖకు జరిగిన ఎన్నికల నిర్వహణలో పూర్తిగా అవకతవకలు జరిగాయని, యూనియన్ సభ్యుడు చెలుకల రామకృష్ణారెడ్డి జిల్లా కలెక్టర్, కార్మిక శాఖకు పిర్యాదు చేసిన సంగతి తెలిసిందే...ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించలేదని, పూర్తిగా ఒక వర్గానికి కొమ్ముకాసేలా వ్యవహరించారని ఆరోపిస్తూ కార్మిక శాఖకు సైతం పిర్యాదు చేసినారు. ఎన్నికల నిర్వహణ తీరు నిబంధనలకు విరుద్ధంగా , అదనంగా అనర్హులైన జర్నలిస్టులతో అప్పటికప్పుడు సభ్యత్వాలను నమోదు చేసి ఆ దొంగ ఓట్లతో పోలింగ్ నిర్వహించారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదే ఎన్నికల్లో పోటీ చేసిన రామకృష్ణారెడ్డి ఈ ప్రక్రియపై పలు అభ్యంతరాలు ఆ సమయంలో లేవనెత్తారు. ఎన్నికల సందర్భంగా సభ్యత్వ జాబితా అందుబాటులో ఉంచకపోవడం, సభ్యత్వం నమోదు జరిగిన తీరుపై అనేక సందేహాలను పోటీచేసిన సభ్యులు విమర్శలు గుప్పించారు. ఎన్నికలు నిర్వహించిన ఆడ్ హక్ కమిటీ, రిటర్నింగ్ అధికారులు పట్టించుకోకుండా గతేడాది డిసెంబర్ 11వ తేదిన నిర్వహించిన సంగతి జర్నలిస్టులకు తెలిసిందే . ఈ ఎన్నికల్లో సభ్యత్వం లేనివారికి, అప్పటికప్పుడు దొంగ సభ్యత్వం నమోదు చేయించి ఎన్నికల్లో పోటీకి నిలిపితే కొంత సేపు పోలింగ్ గందరగోళానికి దారి తీయగా అప్పుడే అర్హులైన, నికార్సయిన జర్నలిస్టులు ఎన్నికల అధికారులను నిలదీశారు. అయితే ఎన్నికల ప్రక్రియ సక్రమంగా జరగలేదని, అభ్యంతరాలు ఉన్నాయని డిసెంబర్ 16వ తేదిన కార్మిక శాఖకు



పిర్యాదు చేశారు రామక్రిష్ణారెడ్డి.. ఎన్నికల నిర్వహణలో యూనియన్ బైలాకు వ్యతిరేకంగా, మేనేజింగ్ ఎడిటర్లు, యాజమాన్య ప్రతినిధులకు, స్థానికేతరులకు, విలేకరులు కానీ వారికి సభ్యత్వం కల్పించారని పిర్యాదు పేర్కొన్నారు. గతంలో యూనియన్ అపిస్ బెరర్లుగా పనిచేసిన వారితో పాటు, పలువురు సీనియర్ సభ్యులకు ముందస్తు సమాచారం లేకుండా సభ్యత్వం లేకుండా తొలగించారని పిర్యాదు చేశారు.అయితే జిల్లా కలెక్టర్, కార్మిక శాఖ అధికారులకు పిర్యాదు చేసిన పాట్టించుకోకపోవడంతో యూనియన్ సభ్యుడు రామకృష్ణారెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.. అలాగే తాజాగా జరిగిన ఎన్నికల్లో నూతనంగా గెలిచినా అధ్యక్షుడు యూనియన్ ప్రకారం ప్రాథమిక సభ్యత్వానికే అనర్హుడని, సంబధిత సాక్ష్యాలతో సహా హైకోర్టు లో కేసు దాఖలు చేశారు. రామకృష్ణారెడ్డి ఫిర్యాదును హైకోర్టు పరిగణనలోకి తీసుకొనీ జిల్లా కలెక్టర్, కరీంనగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ శాఖకు వెంటనే అవకతవలపై విచారణ చేపట్టాలని ఉత్తర్వుల్లో ఆదేశాలు జారీచేశారు.

## విద్యార్థులు ఉన్నత ఆశయం తోచదివి సమాజం లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలి : సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 31:విద్యార్థులు ఉన్నత ఆశయం తో చదివి సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం ఇమాంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సందర్శించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకి వడ్డించే మధ్యాహ్న భోజన నాణ్యతను అలాగే మెనూ పరిశీలించి విద్యార్థులతో కలిసి ముచ్చటిస్తూ సహపంక్తి భోజనం చేశారు. ప్రతిరోజూ భోజనం ఎలా ఉంటుంది, ఏమేమి మీకు వడ్డిస్తున్నారు అనే వివరాలు విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.విద్యార్థులు ఏవిధంగా చదవాలి,పరీక్షలు ఎలా రాయాలని పలు సూచనలు విద్యార్థులకు కలెక్టర్ చేశారు.తదుపరి పాఠశాలలో నిర్వహిస్తున్న కెరియర్ కౌన్సిలింగ్ అండ్ గైడెన్స్ అనే రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ యాజమాన్యాల ఉన్నత పాఠశాలకు సంబంధించి హాజరవుతున్న యాక్టివ్ టీచర్లను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల్లో స్ఫూర్తిని నింపారు.పదో తరగతి విద్యార్థులకు సరియైన మార్గ నిర్దేశం చేయవలసిందిగా ,చక్కని సలహాలు ఇవ్వాల్సిందిగా, విద్యార్థుల్లో దాగి ఉన్న భయాన్ని తొలగించాలని ఒత్తిడిని గుర్తించి పరిష్కరించాలని భవిష్యత్తులో వారు స్థిరపడేలా సరియైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులకు రానున్న 50 రోజుల సమయాన్ని సద్వినియోగం చేసుకుని మంచి జిపిఎతో పాటు నాణ్యమైన ఫలితాలు సాధించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చక్కటి ప్రతిభ గల వారని వారి ప్రతిభకు తగ్గ ఫలితాలు విద్యార్థుల ఫలితాల ద్వారా ప్రస్ఫుటం కావాలని సూచించారు. పదవతరగతి ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానం లో ఉంచేందుకు ఉపాధ్యాయులు,విద్యార్థులు కృషి చేయాలని సూచించారు.శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులకు ప్రేరణ ఇచ్చే క్రమంలో అత్యంత నిరుపేద స్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఒక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడి సహకారంతో,మార్గ నిర్దేశకత్వంలో ఒక జిల్లా కలెక్టర్ గా జీవితంలో స్థిరపడడానికి కారణమయ్యారని కావున విద్యార్థి బావి జీవితానికి ఉపాధ్యాయుడు పాత్ర ఎంత ప్రధానమైనదనే విషయాన్ని ఈ సందర్భంగా కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్ , క్వాలిటీ కోఆర్డినేటర్ జనార్ధన్, ప్రిన్సిపాల్ బి.రమేష్ రిసోర్స్ పర్సన్స్ మారం పవిత్ర, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు , జాఫర్ , రమేష్ బాబు ,చంద్రశేఖర్ రెడ్డి, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి పరమైన జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనం పొంది తన కోసం సమయాన్ని కేటాయించే సమయమే పదవి విరమణ : తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా

సూర్యపేట జిల్లా బ్యూరో (భారత శక్తి ) జనవరి 31:విధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేటజిల్లా అధ్యక్షులు షేక్ సైదా అన్నారు.



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మండల అదనపు గిర్దావర్ పోటు సూర్య నారాయణ-జ్యోతి పదవీ విరమణ సందర్భంగా తహశీల్దార్ నాగార్జున రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షుడు షేక్ సైదా,సభ్యులు కొల్లుజు నాగేంద్ర చారి, కొత్తపల్లి మధుసూదన్, భీమపంగు వెంకటేశ్వర్లు, నందిగామ నాగేంద్ర కుమార్, షేక్ నవాబ్ జాని లతో కలిసి పాల్గొని పోటు సూర్య నారాయణ-జ్యోతి దంపతులకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువా తో సన్మానం చేసి పూలమాలలతో సత్కరించి మెమంటో అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు సైదా మాట్లాడుతూ రిటైర్మెంట్ అనేది వర్కింగ్ ప్రొఫెషనల్ జీవితంలో ఒక ప్రధాన అంశమని పదవీ విరమణ చేసే వ్యక్తికి సంతోషకరమైన మరియు విచారకరమైన మిశ్రమ భావాల క్షణాలు రెండూ కండ్ల ముందు మెరుస్తాయన్నారు. వృత్తి పరమైన జీవితంలో ఒత్తిడి నుండి ఉపశమనం పొంది తన కోసం సమయాన్ని కేటాయించే సమయమే రిటైర్మెంట్ అని అన్నారు. పోటు సూర్యనారాయణ గత 40 ఏళ్ల ఉద్యోగ జీవితంలో ఎక్కువ కాలం హుజూర్ నగర్ తహశీల్దార్ కార్యాలయంలో గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ గా జీవితం మొదలుపెట్టి రిటైర్మెంట్ సమయంలో మండల అదనపు గిర్ధవర్ గా తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేస్తూ తన పనితో పని పాటు అందరు పనిని తన పనిగా భావించి పని చేసే వారిని తోటి సిబ్బందితోనూ ప్రజలతోనూ స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారని సూర్య నారాయణ జీవితం తెరిచిన పుస్తకము అని సేవలను కొనియాడారు.

## మిర్చితోటను ధ్వంసం చేసిన దుండగులు



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 31:బోనకల్ మండలంలోని మోటమర్రికి చెందిన గుడిద వీరభద్రం అనే కౌలురైతు ఎకరం మిర్చి పంటను గుర్తుతెలియని దుండగులు గురువారం రాత్రి ధ్వంసం చేశారు. ఓ మహిళ భూయజమాని దగ్గర భూమిని కౌలుకు తీసుకుని వీరభద్రం మిర్చి సాగుచేశాడు. కొడవళ్లతో పూర్తి ఎకరం మిర్చి పంటను నరికివేశారు. భూవివాదం ఉండటమే వంటను ధ్వంసం చేయడానికి కారణమని వీరభద్రం తెలిపాడు. సుమారు రూ. 3లక్షల నష్టం వాటిల్లిందని కన్నీరుమున్నీరయ్యాడు.

::దోషులను కఠినంగా శిక్షించాలి::

–సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు

మిర్చి పంటను ధ్వంసం చేసిన దోషులను శిక్షించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ధ్వంసం చేసిన మిర్చి పంటను సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ.. భూమి పట్టాదారునిపై, కౌలుదారునిపై వ్యక్తిగత కక్షను పెట్టుకొని గ్రామానికి చెందిన కొందరు ఈ ఘాతకానికి ఒడిగట్టారని ఆరోపించారు. పచ్చని పల్లెలో ఈ రకమైన సంస్కృతి మంచిది కాదని, రాజకీయనాయకులు ఈ రకమైన చర్యలకు ప్రత్యేక్షంగానీ, పరోక్షంగానీ దూరంగా ఉండాలని సూచించారు.

కౌలురైతుకు రూ. 3లక్షలపైగా నష్టం వాటిల్లిందని, పోలీసు అధికారులు వీరభద్రంకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలబోయిన రాము, వంగాల కృష్ణ, కౌలురైతు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ ఘటనపై మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

### - లిమృతురాలి కుటుంబానికి సానుభూతిలి
### - క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు ఆదేశం

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 31:బోనకల్ సమీపంలోని సాగర్ కెనాల్ వద్ద కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తాపడిన ఘటనపై తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం ప్రభుత్వాస్పత్రి వైద్యులను ఆదేశించారు.

ఈ ప్రమాదంలో మృతిచెందిన వరమ్మ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యరంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి

### -ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా ఉంటా
### -మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించండి
### -జిల్లా కేంద్రంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

కరీంనగర్, జనవరి 31(భారత శక్తి):రానున్న పట్టవద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రైవేటు విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డుల మంజూరుకు కృషి చేస్తానని కరీంనగర్, అదిలాబాద్,నిజామాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా వి.నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం కరీంనగర్ జిల్లాకేంద్రంలో పలువురు పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు పలకాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని వెల్లడించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా నేను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశానన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రంధాలయాల్లో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగుల సౌకర్యార్థం ప్రభుత్వం పక్షాన మధ్యాహ్న భోజనం ఏర్పాటుకు కృషి చేస్తానని చెప్పారు. పట్టభద్రుల సంక్షేమానికి , ఉద్యోగ నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక విద్యావేత్తగా నిస్వార్ధంగా సేవ చేయడానికి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నట్టు, తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు . ప్రైవేటు విద్యాసంస్థల్లో పనిచేస్తున్న హెల్త్ కార్డు తో పాటు మినిమం బేసిక్స్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాలల యజమాన్యాలు నిధులు విడుదల కాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారి సమస్యల పరిష్కారానికి ఒక పెద్దన్నలానిధుల విడుదలకు సహకరిస్తానని వెల్లడించారు.నిరుద్యోగుల సమస్యల నిర్మూలించేందుకు ఒక సదుద్దేశంతో పట్టభద్రుల ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల



పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ ఉద్యోగ రూపకల్పనలో భాగస్వామ్యం అవుతూ ఒక పెద్దన్న పాత్ర పోషిస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన జాబ్ క్యాలెండర్ ను అమలు చేసే విధంగా కృషి చేస్తానని పేర్కొన్నారు . కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు అల్ఫోర్స్ ఆధ్వర్యంలో %ఎచీ=వ-జూాూజూ% ధ్వారా ఆన్ లైన్ లో వీడియో క్లాసెస్ , టెస్ట్ పేపర్లు,స్టడీ మెటీరియల్ ను అందచేయడం జరుగుతుందని ఈ యాప్ ను డౌన్ లోడ్ కోసం క్యూ ఆర్ కోడ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి నిరుద్యోగ యువత ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .రానున్న రోజుల్లో గ్రంధాలయాల్లో, బీసీ స్టడీ సర్కిల్ లో తన వంతుగా మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పిస్తానని తెలిపారు. ఎమ్మెల్సీగా గెలిచినా తరువాత నిరుద్యోగ యువత కోసం ప్రతి జిల్లా కేంద్రంలో %ఎచీ=% ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని తెలిపారు.రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## మందమర్రి పురపాలక కమిషనర్ గా తుంగపిండి రాయలింగు




మందమర్రి టౌన్, జనవరి 31 (భారత శక్తి): మందమరి మున్సిపల్ కమిషనర్ గా తుంగ పిండి రాయలింగు పదవి బాధ్యతలు స్వీకరించాడు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ఎలాంటి సమస్యలు ఉన్నాగాని తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్యం నీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తుంగ పిండి రాయలింగును పట్టణంలోని వివిధ పార్టీలా రాజకీయ నాయకులు, తదితరులు సన్మానించారు.




# ఇమ్రాన్ పేరు తొలగింపు.. అవన్నీ తప్పుడు కథనాలే: పాకిస్థాన్ క్రికెట్ బోర్డు

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తమ దేశంలోని పెద్ద స్టేడియాలను సిద్ధం చేసింది. అందులోభాగంగా ఆధునీకరణ పనులను చేపట్టింది. ఫిబ్రవరి 16న టోర్నీ ప్రారంభ వేడుకలు నిర్వహించనుంది. అయితే ఫిబ్రవరి 7న లాహోర్‌లోని గడాఫీ స్టేడియాన్ని ప్రధాని షాబాజ్ షరీఫ్ పునఃప్రారంభించనున్నారు. ఈక్రమంలో ఓ వార్త సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. పాక్‌కు ప్రపంచకప్‌ను అందించిన మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ పేరును గడాఫీ స్టేడియం నుంచి తొలగిస్తారనే ప్రచారం సాగింది. ప్రస్తుతం రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో ఇలాంటి నిర్ణయం తీసుకోనున్నట్లు వార్తలు వచ్చాయి. దీనిపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు వర్గాలు స్పందించాయి. "ఇక్కడ ఎవరి పేర్లను తొలగించడం లేదా మార్చడం చేయడం లేదు" అని పేర్కొన్నాయి.

1992లో పాకిస్థాన్ వన్డే ప్రపంచ కప్‌ను ఇమ్రాన్ సారథ్యంలోనే నెగ్గింది. దీంతో అతడి పేరిట గడాఫీ స్టేడియంలో ఓ స్టాండ్‌ను పీసీబీ ఏర్పాటుచేసింది. అయితే, ప్రస్తుతం అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న ఇమ్రాన్ ఖాన్ జైలులో ఉన్నారు. దీంతో అతడి పేరును తొలగిస్తున్నారనే వదంతులు వ్యాపించాయి. పాక్‌కు ప్రపంచ కప్‌ను అందించిన కెప్టెన్‌ను రాజకీయాలతో ముడిపెట్టడం సమంజసం కాదనే వ్యాఖ్యలూ సోషల్ మీడియాలో వినిపించాయి. ఈ క్రమంలోనే పీసీబీ వర్గాలు ఓ స్పష్టతనిచ్చాయి.

ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఈసారి హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ జరగనుంది. టీమ్ఇండియా ఆడే మ్యాచులు దుబాయ్‌లో జరుగుతాయి. ఓపెనింగ్ సెర్మనీని ఘనంగా నిర్వహించేందుకు పాక్ సిద్ధమవుతోంది. అయితే, గతంలో మాదిరిగా కెప్టెన్ల ఫొటోషూట్, ప్రెస్ కాన్ఫరెన్స్‌లు ఈసారి ఉండబోవు. బిజీ షెడ్యూల్ వల్ల ఐసీసీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో భారత సారథి రోహిత్ శర్మ పాక్‌కు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఇప్పటికే ఎనిమిది జట్లలో ఏడు టీమ్‌లు తమ స్క్వాడ్‌లను ప్రకటించాయి. ఆతిథ్య పాక్ మాత్రం ఇంకా వెల్లడించలేదు.




# భారత ప్లేయర్లతో స్నేహం చేయొద్దు: పాక్ క్రికెటర్లకు మాజీ కెప్టెన్ హెచ్చరిక

: ప్రత్యర్థి ఆటగాళ్లపై తనకెలాంటి అగౌరవం లేదని.. కాకపోతే మైదానంలో వారితో స్నేహపూర్వకంగా ఉండటం సరైంది కాదని పాకిస్థాన్ మాజీ కెప్టెన్ మొయిన్ ఖాన్ వ్యాఖ్యానించాడు. అందుకే, తమ ప్లేయర్లను భారత క్రికెటర్లతో స్నేహం చేయొద్దని హెచ్చరించాడు. మైదానంలో పోటీపడేలా ఉండాలని.. అప్పుడే గెలవాలనే పట్టుదల వస్తుందని పేర్కొన్నాడు. గౌరవించడం మంచిదే కానీ, ప్రొఫెషనలిజం కట్టుబాట్లను దాటకూడదని హెచ్చరించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ(%జఝ్తుఎజూఅశీఅం ుతీశీజూష్తు%2025)లో భారత్ -పాకిస్థాన్ జట్లు ఫిబ్రవరి 23న తలపడనున్నాయి. ఈ క్రమంలో మొయిన్ ఖాన్ కీలక వ్యాఖ్యలు చేశాడు.

''ఇటీవల భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లను చూస్తుంటే ఓ విషయం అర్థం కావడంలేదు. టీమ్ఇండియా క్రికెటర్లు క్రీజ్‌లోకి వచ్చినప్పుడు మా ఆటగాళ్లు వెళ్లి వారి బ్యాట్లను చెక్ చేయడం.. వారి భుజాలను తట్టడం, స్నేహంగా మాట్లాడటం చేస్తున్నారు. అలా ఎందుకు చేస్తున్నారో తెలియడం లేదు. ఇక్కడ నేను ప్రత్యర్థి ప్లేయర్లను గౌరవించవద్దని చెప్పడం లేదు.

**మైదానంలో కనీసం వారితో మాట్లాడటం కూడా చేయొద్దని సూచించారు. ఎప్పుడైతే స్నేహపూర్వకంగా స్పందిస్తామో.. అది మన బలహీనత అనేకొనే ప్రమాదం లేకపోలేదు" అని వ్యాఖ్యానించాడు.**

గతంలో మా సీనియర్లు ఒకటే మాట చెప్పేవారు. భారత్‌తో ( %) బరిలోకి దిగినప్పుడు ఎలాంటి మినహాయింపులు ఇవ్వకూడదన్నారు. మైదానంలో కనీసం వారితో మాట్లాడటం కూడా చేయొద్దని సూచించారు. ఎప్పుడైతే స్నేహపూర్వకంగా స్పందిస్తామో.. అది మన బలహీనత అనేకొనే ప్రమాదం లేకపోలేదు'' అని వ్యాఖ్యానించాడు.

మనకంటూ కొన్ని పరిమితులు ఉంటాయిగా..

"ఇప్పటి రోజుల్లో భారత్‌తో మా ప్లేయర్లు ఆడే తీరు నాకు సరిగ్గా అనిపించడం లేదు. మైదానంలోనే కాదు.. అవతల కూడా ప్రొఫెషనల్స్‌కు కొన్ని పరిమితులు ఉంటాయి. వాటిని తప్పనిసరిగా పాటించాలి. కానీ, మా వాళ్లకు ఇది అర్థంకావడం లేదు. మైదానంలో అలా ఉండటం వల్ల అనవసరమైన ఒత్తిడి తెచ్చుకున్నట్లవుతుంది. అప్పుడు ఆ ప్రభావం ఆటపైనా పడుతుంది. మా తరంలోనూ భారత ఆటగాళ్లను గౌరవించేవాళ్లం. కానీ, దానిని మైదానం వరకూ తీసుకురాలేదు" అని మొయిన్ ఖాన్ స్పష్టంచేశాడు.

# కొద్ది గంటల్లో ఇంగ్లండ్‌తో నాలుగో టీ20.. మిడిలార్డర్‌పై టీమ్ఇండియా దృష్టి

: ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల (%×చీఱ జం జుచీ+%) సిరీస్‌ను సొంతం చేసుకొనేందుకు భారత్‌కు ఒక్క మ్యాచ్‌లో విజయం అవసరం. ప్రస్తుతం 2-1 ఆధిక్యంలో కొనసాగుతోన్న టీమ్ఇండియా పుణె వేదికగా మరి కొద్ది గంటల్లో ఇంగ్లండ్‌తో పోరుకు సిద్ధమవుతోంది. తుది జట్టులో మార్పులపై ఉత్కంఠ కొనసాగుతోంది. సాధారణంగా ఒకరోజు ముందే ఫైనల్ %శ×%ను ప్రకటించే ఇంగ్లండ్ కూడా ఇంకా వెల్లడించలేదు. పుణె పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుందా? పేస్‌కు సహకరిస్తుందా? అనేది ఇరు జట్లకూ టెన్షన్‌గానే ఉంది. భారత్ తన మిడిలార్డర్‌పై దృష్టిసారించింది. పెద్దగా ప్రభావం చూపని ధ్రువ్ జురెల్‌కు బదులు ఫిట్‌నెస్ సాధించిన రింకు సింగ్ రావడం ఖాయంగానే కనిపిస్తోంది.




షమీతోపాటు అర్ష్‌దీప్..!

తొలి రెండు మ్యాచుల్లో కీలక వికెట్లు తీసిన అర్ష్‌దీప్ సింగ్‌కు మూడో టీ20లో విశ్రాంతి ఇచ్చారు. సీనియర్ పేసర్ మహ్మద్ షమీని తీసుకోవడంతో అర్ష్‌ను పక్కన పెట్టారు. అతడు మరో రెండు వికెట్లు తీస్తే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా వంద వికెట్ల మైలురాయిని తాకిన క్రికెటర్‌గా నిలుస్తాడు. ఒక స్పిన్నర్‌ను తగ్గించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. భారీగా పరుగులు సమర్పిస్తున్న రవి బిష్ణోయ్‌కు విశ్రాంతి ఇచ్చి పేసర్‌ను తీసుకొనే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

భారత్ - ఇంగ్లండ్ జట్ల మధ్య నాలుగో టీ20 రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రత్యక్ష ప్రసారం స్టార్ స్పోర్ట్స్, డిస్నీ హాట్‌స్టార్‌లో వీక్షించొచ్చు.

# సచిన్ తెందూల్కర్‌కు బీసీసీఐ 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' అవార్డు




భారత క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్ ను భారత క్రికెట్ బోర్డు ఘనంగా సత్కరించనుంది. శనివారం జరగబోయే వార్షికోత్సవంలో సచిన్‌కు 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం' అందజేయనున్నట్లు పీటీఐకి బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. "సీకే నాయుడు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ ఆఫ్ ది ఇయర్ 2024 అవార్డును సచిన్‌కు ప్రదానం చేయనున్నాం. భారత క్రికెట్‌కు ఆయన అందించిన సేవలు అమోఘం" అని పేర్కొన్నాయి. ప్రపంచ క్రికెట్‌లో రికార్డులు సృష్టించిన సచిన్‌కు అవార్డు ప్రకటనపై పలువురు ప్రశంసిస్తున్నారు. ఈ పురస్కారం స్వీకరించబోయే 30వ భారత క్రికెటర్ సచిన్. గతేడాది భారత మాజీ కోచ్ రవిశాస్త్రి, మాజీ క్రికెటర్ ఫరూఖ్ ఇంజినీర్‌కు ఈ అవార్డు వరించింది.

ఇదీ సచిన్ ఘనత..

భారత్ తరఫున 664 మ్యాచ్‌లు ఆడిన ఏకైక క్రికెటర్. సచిన్ మొత్తం 34,357 పరుగులు చేశాడు. ఇందులో 100 సెంచరీలు, 201 వికెట్లూ ఉన్నాయి. ఈ 51ఏళ్ల క్రికెట్ దిగ్గజం 2011 వన్డే ప్రపంచ కప్ నెగ్గిన జట్టులో సభ్యుడు. 2013లో అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. టెస్టుల్లో 15,921 పరుగులు, వన్డేల్లో 18,426 పరుగులు చేశాడు. ఒకే ఒక్క ఇంటర్నేషనల్ టీ20 మ్యాచ్ ఆడాడు. ప్రపంచ క్రికెట్‌లో ఎవరికీ సాధ్యం కానిరీతిలో ఆరుసార్లు వన్డే ప్రపంచ కప్ పోటీల్లో పాల్గొన్నాడు. తన సుదీర్ఘమైన 24ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో ఎన్నో మైలురాళ్లను అందుకొన్నాడు. వన్డేల్లో తొలి డబుల్ సెంచరీ చేసిన బ్యాటర్ సచిన్ కావడం విశేషం.

# అదరగొట్టిన అమ్మాయిలు.. అండర్-19 టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు భారత్

భారత అమ్మాయిలు అదరహో అనిపించారు. అండర్ -19 మహిళల టీ20 ప్రపంచ కప్ ఫైనల్ )కు టీమ్ఇండియా దూసుకెళ్లింది. ఇంగ్లండ్‌తో ) జరిగిన రెండో సెమీస్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 113 పరుగులు చేయగా.. భారత్ 15 ఓవర్లలో కేవలం ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయి 117 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్లు కమలిని (56*), గొంగడి త్రిష (35) రాణించారు. దీంతో ఆదివారం జరగనున్న టైటిల్ పోరులో దక్షిణాఫ్రికాతో భారత్ తలపడనుంది.




ఆడుతూ పాడుతూ..

ఈ టోర్నీలో భారత బ్యాటర్లు తొలి మ్యాచ్ నుంచే మంచి ఫామ్ కనబరిచారు. దానినే కొనసాగిస్తూ సెమీస్‌లోనూ చెలరేగిపోయారు. ఇంగ్లండ్ నిర్దేశించిన స్వల్ప లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించారు. ఓపెనర్లు కమలిని- గొంగడి త్రిష తొలి వికెట్‌కు 60 పరుగులు జోడించి జట్టు విజయానికి పునాది వేశారు. ఈ క్రమంలో త్రిష ఔటైనప్పటికీ భారత ఇన్నింగ్స్‌ను సనికా చల్కే (11*)తో కలిసి కమలిని ముందుకు తీసుకెళ్లింది. కేవలం 15 ఓవర్లలోనే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఇంగ్లండ్ బౌలర్ ఫోబ్ బ్రెట్ ఒక వికెట్ తీసింది.

బౌలింగ్‌లోనూ హవా..

టాస్ నెగ్గి బ్యాటింగ్‌ను ఎంచుకున్న ఇంగ్లండ్‌ను భారత బౌలర్లు హడలెత్తించారు. ఓపెనర్ జెమీమా గ్రీన్ (9) రెండు బౌండరీలు కొట్టినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. ఆమె వికెట్‌ను తీసిన ఆయుషి శుక్లా (2/21) ఇంగ్లండ్ పతనానికి నాంది పలికింది. ఆ తర్వాత పరునిక సిసోదియా (3/21), వైష్ణవి శర్మ (3/23) బౌలింగ్‌లో సత్తా చాటారు. డేవినా పెరిన్ (45), కెప్టెన్ అబి నోర్‌గ్రోవ్ (30), అము సురేన్ కుమార్ (14) మినహా మిగతా వారెవరూ రెండంకెల స్కోరు చేయలేదు. దీంతో చివరికి 113 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది.

అంతకుముందు తొలి సెమీస్‌లో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా ( పోరాడి విజయం సాధించింది. ఆసీస్ నిర్దేశించిన స్వల్ప లక్ష్య ఛేదనలో సఫారీ జట్టు చెమటోడ్చింది.

భారత శక్తి



# తరచూ వార్తల్లో కనిపించే కంపెనీగా రిలయన్స్.. తర్వాతి స్థానాల్లో ఉన్నవి ఇవే..

దిల్లీ: అపరకుబేరుడు ముకేశ్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ గురించి తెలీని వారుండరు. ఆదాయాలు, లాభాలు, మార్కెట్ విలువ పరంగా దేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ కంపెనీ ఇది. ఆ సంస్థకు సంబంధించి ఏ చిన్న వార్త అయినా ప్రజలకు ఆసక్తే. అందుకే మీడియాలోనూ ఆ కంపెనీ తరచూ కనిపిస్తూ ఉంటుంది. అందుకే ఆ సంస్థ 2024 ఏడాదికి గానూ విజికీ వెలువరించిన న్యూస్ స్కోర్ ర్యాంకింగుల్లో అగ్రస్థానంలో నిలిచింది. ఎఫ్ఎంసీజీ, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ కంపెనీల కంటే ఎక్కువగా వార్తల్లో కనిపించిన కంపెనీగా రిలయన్స్ నిలిచిందని విజికీ పేర్కొంది.




100 పాయింట్ల న్యూస్‌స్కోర్‌కు గానూ రిలయన్స్ 97.43 పాయింట్లు సాధించింది. 2023లో ఇదే సంస్థ 96.46 పాయింట్లు, 2022లో 92.56 పాయింట్లు, 2021లో 84.9 పాయింట్లు సాధించిందని విజికీ పేర్కొంది. ఏటికేడు పాయింట్ల పరంగా రిలయన్స్ వృద్ధి నమోదు చేస్తోందని తెలిపింది. వార్తల పరిమాణం, పతాక శీర్షికల ప్రాధాన్యం, పబ్లికేషన్ల సర్క్యులేషన్, పాఠకుల సంఖ్య ఈ స్కోరును లెక్కిస్తారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా, మెషిన్ లెర్నింగ్, మీడియా ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికతలను వినియోగించి సుమారు 4 లక్షల పబ్లికేషన్లను ఉపయోగించి ఈ స్కోర్‌ను లెక్కించినట్లు విజికీ తెలిపింది.

ఏస్టర్ డీఎం హెల్త్‌కేర్‌లో క్వాలిటీ కేర్ విలీనం

రిలయన్స్ తర్వాత ఎక్కువ వార్తల్లో సంస్థగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెండో స్థానంలో నిలిచింది. ఈ సంస్థ 89.13 పాయింట్లు సాధించింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ (86.24), వన్97 కమ్యూనికేషన్స్ ( (84.63), ఐసీఐసీఐ బ్యాంక్ (84.33), జొమాటో (82.94) ఉన్నాయి. ఎయిర్‌టెల్ ఏడో స్థానంలో నిలవగా.. ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, టీసీఎస్, ఐటీసీ ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ 40వ ర్యాంక్ సాధించింది. రిలయన్స్‌కున్న ప్రజా సంబంధాల సామర్థ్యం వల్లే మిగతా సంస్థలతో పోలిస్తే అందనంత దూరంలో ఉందని విజికీ తెలిపింది.

# నెమ్మదించిన భా'రథం'

## రెండేళ్ల కనిష్ఠానికి జీడీపీ

తయారీ, గనుల రంగాలు డీలాపడటం వల్లే

రెండో త్రైమాసికంలో వృద్ధి 5.4 శాతం

అయినా వేగవంతమైన ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే




దిల్లీ: భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిరేటు జులై-సెప్టెంబరులో దాదాపు రెండేళ్ల కనిష్ఠమైన 5.4 శాతానికి పరిమితమైంది. గనులు, తయారీ రంగం డీలా పడడం, బలహీన వినియోగం ఇందుకు నేపథ్యం. గత ఆర్థిక సంవత్సరం ఇదే మూడు నెలల్లో జీడీపీ వృద్ధి 8.1% కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో 6.7% వృద్ధి నమోదవ్వడం గమనార్హం. 2022-23 అక్టోబరు-డిసెంబరు లో నమోదైన 4.3 శాతమే ఇంతకుముందు నమోదైన కనిష్ఠ స్థాయి. వినియోగదారు వ్యయాలను సూచించే ప్రైవేట్ తుది వినియోగ వ్యయాల (పీఎఫ్‌సీఈ) వృద్ధి ఏప్రిల్-జూన్ నాటి 7.4% నుంచి 6 శాతానికి పరిమితమైంది. చైనా జీడీపీ వృద్ధి జులై-సెప్టెంబరులో 4.6 శాతమే కావడంతో, అత్యంత వేగవంత ప్రధాన ఆర్థిక వ్యవస్థగా మన దేశ ఘనత కొనసాగుతోంది.

6.5 శాతం లక్ష్యానికి ఢోకా లేదు: సీఈఏ

'వాస్తవ జీడీపీ వృద్ధి 5.4 శాతంగా నమోదు కావడం నిరుత్సాహకరమే అయినా 2024-25 పూర్తి ఆర్థిక సంవత్సరానికి వృద్ధి అంచనా అయిన 6.5% ప్రమాదంలో ఏమీ లేదని, ముఖ్య ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ ధీమా వ్యక్తం చేశారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు, నిర్మాణ రంగం రాణించాయని గుర్తు చేశారు. స్థిరమైన గిరాకీ, బలమైన తయారీ, సేవల రంగం.. ఆర్థిక వ్యవస్థ పటిష్ఠతను ప్రతిఫలిస్తున్నాయని ఆయన అన్నారు. అంతర్జాతీయ అనిశ్చితుల వల్ల దేశీయ ద్రవ్యోల్బణం, సరఫరా వ్యవస్థ, మూలధన ప్రవాహంపై ప్రభావం పడొచ్చని అన్నారు.

రూ.44.10 లక్షల కోట్లకు జీడీపీ

2024-25 రెండో త్రైమాసికంలో వాస్తవ జీడీపీ లేదా స్థిర ధరల వద్ద జీడీపీ రూ.44.10 లక్షల కోట్లకు చేరింది. 2023-24 జులై-సెప్టెంబరులోని రూ.41.86 లక్షల కోట్లతో పోలిస్తే ఇది 5.4% అధికం. ఇదే సమయంలో ప్రస్తుత ధరల వద్ద జీడీపీ లేదా సాధారణ జీడీపీ మాత్రం రూ.70.90 లక్షల కోట్ల నుంచి 8% వృద్ధితో రూ.76.60 లక్షల కోట్లకు చేరింది.

2024-25 తొలి ఆరు నెలల్లో వాస్తవ జీడీపీ రూ.87.74 లక్షల కోట్లుగా నమోదైంది. 2023-24 ఏప్రిల్-సెప్టెంబరులో ఇది రూ.82.77 లక్షల కోట్లుగా ఉంది. సాధారణ జీడీపీ కూడా రూ.141.40 లక్షల కోట్ల నుంచి రూ.153.91 లక్షల కోట్లకు పెరిగింది.

జీడీపీ ప్రాతిపదిక ఏడాది మార్పు?

జీడీపీ లెక్కింపునకు ప్రాతిపదికగా వినియోగిస్తున్న 2011-12 ఏడాదిని 2022-23కు మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్థిక వ్యవస్థను సరిగ్గా ప్రతిబింబించేందుకు ఇది ఉపయోగపడతుందని అంచనా. 2026 ఫిబ్రవరి నుంచి దీనిని అమల్లోకి తీసుకొచ్చే అవకాశం ఉందని గణాంకాలు, పథక అమలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్ శుక్రవారం పేర్కొన్నారు.

# ఎన్ఎస్ఈ డెరివేటివ్ కాంట్రాక్ట్స్ ఎక్స్‌పైరీలో మార్పు.. జనవరి 1 నుంచి అమలు




ముంబయి: డెరివేటివ్ కాంట్రాక్టుల గడువును నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ %) సవరించింది. జనవరి 1 నుంచి ఈ మార్పులు అమల్లోకి తీసుకొస్తున్నట్లు ఎన్ఎస్ఈ ఓ సర్క్యులర్ విడుదల చేసింది. నిఫ్టీ ఇండెక్సులైన ఫిన్‌నిఫ్టీ, మిడ్‌క్యాప్‌నిఫ్టీ, నిఫ్టీ నెక్ట్స్ 50 నెలవారీ కాంట్రాక్టుల గడువును నెల చివరి గురువారానికి మార్చింది. బ్యాంక్ నిఫ్టీ నెలవారీ, త్రైమాసిక కాంట్రాక్టుల గడువునూ చివరి గురువారానికి మార్చింది. ఇంతకుముందు బ్యాంక్ నిఫ్టీ మంత్లీ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ బుధవారం ఉండగా.. ఫిన్‌నిఫ్టీ, మిడ్‌క్యాప్‌నిఫ్టీ, నిఫ్టీనెక్ట్స్ 50 నెలవారీ కాంట్రాక్టులు మంగళ, సోమ, శుక్రవారాల్లో ఉండేవి.

అయితే, నిఫ్టీకి సంబంధించి మంత్లీ, వీక్లీ, క్వార్టర్లీ, హాఫ్ ఇయర్లీ కాంట్రాక్టుల్లో ఎలాంటి మార్పూ ఉండబోదని ఎన్ఎస్ఈ స్పష్టంచేసింది. మరోవైపు సెన్సెక్స్, బ్యాంకెక్స్, సెన్సెక్స్ 50 సూచీల డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు ప్రస్తుతం శుక్రవారం కాగా.. మంగళవారానికి మారుస్తున్నట్లు బీఎస్ఈ శుక్రవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 జనవరి 1 నుంచి ఈ మార్పులు అమల్లోకి వస్తాయని పేర్కొంది. సెన్సెక్స్ వీక్లీ కాంట్రాక్టులు కూడా మంగళవారమే ముగియనున్నాయని పేర్కొంది.

# వృద్ధికి బీటలు.. రెండేండ్ల కనిష్ఠానికి జీడీపీ పతనం

న్యూఢిల్లీ, నవంబర్ 29: దేశ ఆర్థిక వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం విడుదలైన జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్‌వో) వివరాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో జీడీపీ 5.4 శాతానికే పరిమితమైంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 4.3 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లో వృద్ధి గణాంకాలుండటం ఇప్పుడే. కాగా, తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఇది 6.7 శాతంగా ఉంటే.. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.1 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో కాలం గడుస్తున్నకొద్దీ వృద్ధిరేటు అంతకంతకూ పడిపోతున్న సంకేతాలే కనిపిస్తున్నాయి.

తయారీ, గనులు నిరాశాజనకం..

తయారీ, గనుల రంగాల పనితీరు నిరాశాజనకంగా ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. తయారీ రంగ కార్యకలాపాలు 2.2 శాతానికి, గనుల రంగంలో ఉత్పాదకతైతే 0.01 శాతానికి క్షీణించాయి. ఏడాది క్రితం ఇవి వరుసగా 14.3 శాతంగా, 11.1 శాతంగా ఉండటం విశేషం. రియల్టీ తదితర రంగాల్లో వృద్ధి పెరిగినా అది స్వల్పమే. ఇక వినియోగదారుల కొనుగోలు శక్తి సైతం పడిపోయినట్టు స్పష్టమవుతున్నది. ఈ ఏప్రిల్-జూన్‌లో 7.4 శాతంగా ఉంటే, జూలై-సెప్టెంబర్‌లో 6 శాతంగానే ఉన్నది. దేశ జీడీపీ బలంగా ఉండాలంటే మార్కెట్‌లో డిమాండ్ ముఖ్యం. కానీ వినిమయ శక్తి తగ్గిపోతే డిమాండ్ కూడా ఉండదు.

బేస్ ఇయర్ మార్పు!

జీడీపీ కంప్యూటేషన్ కోసం బేస్ ఇయర్‌ను 2022-23కు మార్చాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు యోచిస్తున్నది. అంతా కుదిరితే 2026 ఫిబ్రవరి నుంచి ఇది అమల్లోకి రావచ్చంటున్నారు. బేస్ ఇయర్ మారితేనే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి సంబంధించి కచ్చితమైన సమాచారం వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. కాగా, ప్రస్తుతం 2011-12 బేస్ ఇయర్‌గా ఉన్నది. ఈ సంవత్సరంలోని ధరల ఆధారంగానే వృద్ధిరేటును లెక్కిస్తున్నారు. గతంలో ఇది 2004-05గా ఉండేది. ఇదిలావుంటే వచ్చే జనవరి నుంచి నెలనెలా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే అంచనాలుంటాయని కేంద్ర గణాంకాలు, ప్రణాళిక అమలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్ తెలిపారు.

కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికిగాను అక్టోబర్ నెల ముగిసే నాటికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక లోటు పూర్తి ఏడాదికాల లక్ష్యంలో 46.5 శాతంగా నమోదైంది. ప్రభుత్వ ఆదాయ-వ్యయాల మధ్య వ్యత్యాసాన్నే ఆర్థిక లోటుగా పరిగణిస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దీన్ని రూ.16,13,312 కోట్లకు కట్టడి చేయాలని మోదీ సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే తొలి ఏడు నెలల్లో రూ.7,50,824 కోట్లకు వచ్చింది.

రెండో త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 5.4 శాతానికి క్షీణించడం అసంతృప్తికరమే. అయినప్పటికీ మొత్తం ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 6.5 శాతం లక్ష్య సాధనకు వచ్చిన ముప్పేమీ లేదు.

-వీ అనంత నాగేశ్వరన్, కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు

జూలై-సెప్టెంబర్‌లో జీడీపీ వృద్ధిరేటు ఊహించినదానికంటే బాగా తగ్గిపోయింది. కీలక రంగాల్లో నిస్తేజం కనిపించింది.

తయారీ, గనుల రంగాల్లో ఉత్పాదకత రేటు మరీ దారుణంగా నమోదైంది.

మెప్పించని మౌలికం

బొగ్గు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తుల రంగాల్లో ఉమ్మడి వృద్ధిరేటు ఈ ఏడాది అక్టోబర్ నెలలో క్షీణించింది. 3.1 శాతంగానే ఉన్నట్టు తాజా అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో ఈ 8 కీలక రంగాల ఉత్పాదకతలో వృద్ధిరేటు 12.7 శాతంగా నమోదు కావడం గమనార్హం.




ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించినట్టు స్పష్టమైంది. కాగా, ఈ ఏప్రిల్-అక్టోబర్ మధ్య ఈ రంగాల వృద్ధిరేటు 4.1 శాతం వద్దే ఆగిపోయింది. నిరుడు ఇదే వ్యవధిలో 8.8 శాతంగా ఉన్నది. దేశ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ 8 రంగాల వాటా 40.27 శాతంగా ఉండగా, వీటి పనితీరు ఐఐపీని గట్టిగానే ప్రభావితం చేస్తుంది.

# సబ్బుల ధరలకు రెక్కలు.. టీ పొడి కూడా.

## 8% వరకు పెంచిన ఎఫ్ఎంసీజీలు

పామాయిల్ ధరలు పెరగడం వల్లనే..




న్యూఢిల్లీ, నవంబర్ 29: సబ్బుల ధరలకు రెక్కలొచ్చాయి. దేశంలో అతిపెద్ద ఎఫ్ఎంసీజీ సంస్థలు అన్ని రకాల సబ్బుల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. పామాయిల్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరగడం వల్లనే వీటి ధరలను 7 శాతం నుంచి 8 శాతం వరకు పెంచాల్సి వచ్చిందని హెచ్‌యూఎల్, విప్రో సంస్థలు ప్రకటించాయి. సబ్బుల తయారీలో కీలక ముడి సరుకైన పామాయిల్ ధర అంతర్జాతీయ మార్కెట్లో భగ్గుమన్నది. దీంతో పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడానికి సబ్బుల ధరలు పెంచకతప్పలేదని సంస్థలు పేర్కొన్నాయి. మార్జిన్లు తగ్గుముఖం పట్టడంతో వీటి ధరలను ప్రస్తుత త్రైమాసికంలో పెంచాల్సి ఉంటుందని గత త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు సందర్భంగా ప్రకటించాయి కూడా. సబ్బుల తయారీలో కీలక ముడిసరుకైన పామాయిల్ ధరలు గడిచిన ఏడాదికాలంలో 30 శాతం వరకు పెరిగాయని విప్రో కన్స్యూమర్ కేర్ సీఈవో నీరజ్ ఖత్రియా తెలిపారు. మిగతా సంస్థలు కూడా తమ సబ్బుల ధరలను 7-8 శాతం వరకు పెంచుతాయని అనుకుంటున్నట్లు చెప్పారు. గడిచిన మూడు నెలల్లోనే పామాయిల్ ధరలు 35 శాతం నుంచి 40 శాతం వరకు పెరిగాయి. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతోపాటు దిగుమతి సుంకం పెరగడం ఇందుకు కారణం. ప్రస్తుతం పది కిలోల పామాయిల్ ధర రూ.1,370గా ఉన్నది.

టీ పొడి ధరలు కూడా..

టీ పొడి ధరలు కూడా పెంచాయి సంస్థలు. అస్థిర వాతావరణ పరిస్థితుల కారణంగా టీ ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం వల్లనే ధరలు సవరించాల్సి వచ్చిందని హెచ్‌యూఎల్, టాటా కన్స్యూమర్ సంస్థలు ప్రకటించాయి. టీ పొడి ధరలను 25 శాతం నుంచి 30 శాతం వరకు సవరించినట్లు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ ఇప్పటికే ప్రకటించింది కూడా.

# ప్రత్యేక ఎఫ్‌డీల గడువును పొడిగించిన ఇండియన్ బ్యాంకు

పబ్లిక్ సెక్టార్ బ్యాంకు అయిన ఇండియన్ బ్యాంకు..అధిక వడ్డీ రేట్లతో Ind Super 400 రోజుల ఎఫ్‌డీ, Ind Supreme 300 రోజుల ప్రత్యేక ఎఫ్‌డీలను గతంలో ప్రవేశపెట్టింది. ఈ ప్రత్యేక ఎఫ్‌డీలలో డిపాజిట్ చేయడానికి 2024, నవంబర్ 30 వరకు గడువు ఉండేది. అయితే, ఈ ఎఫ్‌డీల కాలవ్యవధిని ఇప్పుడు 2025, మార్చి 31 వరకు పొడిగించింది. ఇండియన్ బ్యాంకు వెబ్‌సైట్ ప్రకారం, Ind సూపర్ 400 రోజుల ప్రత్యేక ఎఫ్‌డీలో రూ.10 వేల నుంచి రూ.3 కోట్ల వరకు డిపాజిట్‌లపై సాధారణ డిపాజిట్‌దార్లకు 7.30%, సీనియర్ సిటిజన్లకు 7.80%, సూపర్ సీనియర్ సిటిజన్లకు 8.05% వడ్డీ పొందొచ్చు.

# రూపీ.. ఆల్‌టైమ్ లో


ముంబై, నవంబర్ 29 : డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ శుక్రవారం ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది. ఈ ఒక్కరోజే 13 పైసలు పడిపోయి మునుపెన్నడూ లేనివిధంగా భారతీయ కరెన్సీ 84.60 వద్దకు క్షీణించింది. దేశ జీడీపీ వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి పతనం కావడం.. విదేశీ మదుపరులు తమ పెట్టుబడులను అదేపనిగా ఉపసంహరించుకుంటుండటం ఓవరాల్ సెంటిమెంట్‌ను దెబ్బతీసిందని ఫారెక్స్ మార్కెట్ ట్రేడర్లు తాజా సరళిని విశ్లేషిస్తున్నారు. దీనికితోడు దేశంలోని దిగుమతిదారుల నుంచి డాలర్లకు పెరిగిన డిమాండ్ కూడా రూపీని బలహీనపర్చిందని చెప్తున్నారు. నిజానికి ఇటీవలికాలంలో డాలర్ ముందు రూపీ వెలవెలబోతూనే ఉన్నది. ఒక్కరోజే 10 పైసలకుపైగా క్షీణించిన సందర్భాలు అనేకం ఉన్నాయంటే కరెన్సీ మార్కెట్‌లో రూపాయి ఎదుర్కొంటున్న ఒత్తిడిని అర్థం చేసుకోవచ్చు.

# కేంద్ర బడ్జెట్లో కామారెడ్డి జిల్లాకు అధిక నిధులు కేటాయించాలి : సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్



(భారత శక్తి (ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 31: ఫిబ్రవరి 1 నుండి జరుగుతున్న కేంద్ర బడ్జెట్ సమావేశాలలో వెనుకబడిన కామారెడ్డి జిల్లాను నిర్లక్ష్యం చేయకూడదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 11 సంవత్సరాలుగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం కామారెడ్డి జిల్లాకు ఎలాంటి సహకారం చేయలేదని అయినా జిల్లా ప్రజలు పెద్ద మనసుతో బిజెపికి ఒక ఎమ్మెల్యే సీటు గెలిపించి ఇచ్చారని ఇప్పుడైనా కామారెడ్డి జిల్లాను, జిల్లా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జిల్లాకు అవసరమైన వసతుల సౌకర్యం కొరకు బడ్జెట్ ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా కామారెడ్డి నుండి హైదరాబాద్ వెళ్లే రైలు ప్రయాణికులకు సింగిల్ వే ఉండడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని, మన్మాడ్ నుండి సికింద్రాబాద్ వరకు డబుల్ లైన్ కొరకు నిధులు కేటాయించాలని అలాగే వెనుకబడ్డ బాన్సువాడ జుక్కల్ ప్రాంతంలో సరైన రవాణా సౌకర్యం లేక జిల్లా కేంద్రానికి ఇబ్బంది అవుతున్నందున కామారెడ్డి బాన్సువాడ జుక్కల్ మీదుగా వరకు కొత్త రైల్వే లైన్ మంజూరు చేయాలని దానికి నిధులు కేటాయించాలని, కామారెడ్డి పట్టణంలోని అశోక్ నగర్ కాలనీలో, పాత రాజంపేట రైల్వే గేట్ ఈ రెండు రైల్వే గేట్ల వద్ద ప్రజలు గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని రెండు రైల్వే గేట్ ల వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేసి నిధులు కేటాయించాలని అలాగే టాక్స్ పేర్ల సమస్యలు ఏవైతే ఉన్నాయో వాటిని పరిష్కరించి మధ్యతరగతి ప్రజల మీద ఒత్తిడిని తగ్గించాలని ఇన్కమ్ టాక్స్ లిమిట్స్ ని 15 లక్షలకు పెంచాలని హెూమ్ లోన్స్ పై ఎగ్జామ్స్ అయిదు లక్షల వరకు ఇవ్వాలని వీటితోపాటు కేంద్ర బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ హామీని నిలబెట్టుకునే దాంట్లో భాగంగా ఉప్పల్వాయి వద్దగల గోదాముల దగ్గర వ్యాగన్ వర్క్ షాప్ ను మంజూరు చేసి దానికి నిధులు కేటాయించాలని దీని ద్వారా జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. ఈ మొత్తం బాధ్యత బిజెపి జిల్లా పార్టీ అలాగే క తీసుకోవాలని కోరారు. ఈ పత్రిక సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతి రామ్ నాయక్, కొత్త నరసింహులు, ముదాం అరున్ కుమార్, సురేష్ గొండా తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేట ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ కూల్చివేసిన కారకులపై చర్యలు తీసుకోవాలి : కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి





(భారత శక్తి (ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 31: కామారెడ్డి నియోజకవర్గ పరిధిలోని దోమకొండ మండలం ముత్యంపేట గ్రామంలోని చెందిన ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడ ను ఈ నెల 29 వ తేది రాత్రి ముత్యంపేట మాజీ ఉపసర్పంచ్ శిరీష్ గౌడ్, అతని అనుచరులు డిసిఎమ్ తో ఉద్దేశ పూర్వకంగా గుద్దడం వల్ల ప్రహరి గోడ కూలిపోయిందని , వారిపై చర్యలు తీసుకోవాలని మత్యంపేట గ్రామ ప్రజలు ఈ రోజు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణా రెడ్డికి కామారెడ్డి ఎమ్మెల్యే కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

గ్రామస్తుల పిర్యాదు మేరకు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి జిల్లా ఎస్పికి పోన్ చేసి ముత్యంపేట్ ప్రాథమిక పాఠశాల ప్రహరి గోడ కూల్చివేతకు కారకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్పి కి సూచించారు. నియోజకవర్గంలో ఎక్కడైనా, ఎవరైన ప్రభుత్వ ప్రభుత్వ ఆస్తుల విషయంలో కానీ, ప్రజల ఆస్తుల విషయంలో కానీ చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఊరుకునేది లేదని అన్నారు.

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 31: నిర్మల్ జిల్లా బాసర సరస్వతి వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బాసరలో పర్యటించిన కలెక్టర్ వసంత పంచమి వేడుకలకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా గోదావరి పుష్కర ఘాట్ ను అధికారులతో కలిసి పరిశీలించారు. గోదావరి పుష్కర ఘాట్ ప్రదేశంలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలని సూచించారు. గోదావరి నదిలో స్నానమాచరించిన భక్తులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా అవసరమైన గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నది వద్ద గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రాత్రి వేళల్లో ఇబ్బందులు కలగకుండా అవసరమైన విద్యుత్ దీపాలను అమర్చాలని సూచించారు. అనంతరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారిని కలెక్టర్ దర్శించుకున్నారు. ఆలయ పూజారులు కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం వి ఐ పి గెస్ట్ హౌస్ లో అధికారులతో కలిసి వసంత పంచమి వేడుకల నిర్వహణపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. బాసరలో ఫిబ్రవరి 1 నుండి 3 వరకు వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల పర్యవేక్షణకు భైంసా ఆర్డిఓ ను ప్రత్యేక అధికారిగా నియమించినట్లు తెలిపారు. వసంత పంచమికి బాసరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్శనానికి అనుమతించాలన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, బయోటాయిలెట్ లను ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలను కొనసాగిస్తూ పరిశుభ్రతను పాటించాలన్నారు. శిశువులకు పాలిచ్చేందుకు వీలుగా బేబీ ఫీడింగ్ గదులను ఏర్పాటు చేయాలన్నారు. గోదావరి పుష్కర ఘాట్, ఆలయ పరిసరాలన్నీ సీసీ కెమెరాలు పర్యవేక్షణలో ఉంచాలన్నారు. ఆలయం సమీపంలో 108, అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలని అందుబాటులో ఉంచి ఎటువంటి వాంఛనీయ ఘటనలు ఏర్పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి, వైద్యులను, అత్యవసర మందుల్ని అందుబాటులో ఉంచాలన్నారు. కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ల నుండి భక్తులు ఆలయానికి సులువుగా చేరుకునే విధంగా రోడ్డు మార్గాన్ని తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయంలో ప్రవేశం, నిష్క్రమణ, త్రాగునీరు, మరుగుదొడ్ల వివరాలు తెలిపే విధంగా సూచన బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసు శాఖ సమన్వయంతో పటిష్ట బందోబస్తు చేపట్టాలన్నారు. ఆలయాన్ని అందమైన పూలు, లైటింగ్ తో అలంకరించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, దేవాదాయ శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్ డి ఓ కోమల్ రెడ్డి, బాసర దేవాలయ ఈవో సుధాకర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, మిషన్ భగీరథ ఈ సందీప్, తహసిల్దార్ పవన్ చంద్ర, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ, దేవాదాయ శాఖల అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ త్రాగునీటి పై ఆరా తీసి మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 31 (భారత శక్తి) : ఇంటింటికి వెళ్లి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా పై ఆరా తీయాలని, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ వాటర్ సరాఫర పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు వేసవికాలం సమీపిస్తున్నందున ముందస్తు చర్యల్లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ వాటర్ సప్లై గురించి అడిగి తెలుసుకుని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మూడు నెలలకు గాను ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు. గత సంవత్సరం అనుభవంలో దృష్టి లో పెట్టుకొని వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సమీపంలో ఉన్న బావులు, చెరువులు, హ్యాండ్ పంపులు, లోకల్ బోర్వెల్స్, ట్యూబ్ వెల్స్, వ్యవసాయ బోర్లు గుర్తించి ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కే సురేష్ మిషన్ భగీరథ సి ఈ వరంగల్, మల్లేశం ఎస్ ఈ, ఆర్డబ్ల్యూఎస్ డీఈలు ఏఈలు,





9 మండలాల ఎంపీడీవోలు, ఎంపీఓలు, జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి ఋణాలు పారదర్శకంగా పాస్ మిషన్స్ ద్వారా తిరిగి వసూళ్లు చేయాలి : జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





(భారత శక్తి (ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 31: స్త్రీ నిధి ఋణాలు పారదర్శకంగా పాస్ మిషన్స్ ద్వారా తిరిగి వసూళ్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో పాస్ మిషన్స్ లను స్లం ( ఏరియా లెవెల్ ఫెడరేషన్) సమైఖ్య ప్రతినిధులకు కలెక్టర్ అందజేశారు. రాష్ట్రం లోని మొదటి సారిగా స్లం సమైఖ్య ప్రతినిధులకు అందజేయడం జరుగుచున్నదని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్త్రీ నిధికి సంబంధించిన ఋణాలు సులభంగా, పారదర్శకంగా, బ్యాంకులకు వెళ్ళనవసరం లేకుండా పాస్ యంత్రాల ద్వారా చెల్లించవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాస్ మేషిన్స్ ద్వారా ఋణాలు వంద శాతం సకాలంలో చెల్లించాలని సమైఖ్య ప్రతినీధులకు సూచించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు శ్రీధర్ రెడ్డి, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ కిరణ్ కుమార్, సమైఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా:మంచిర్యాల జిల్లా షి టీమ్ యస్.ఐ.వి. హైమ

మంచిర్యాల, జనవరి 31,(భారత శక్తి):మహిళలు,బాలికలు,విద్యార్థినిలు వేధింపులకు గురైనట్లు అయితే వెంటనే రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 లేదా డయల్ 100 కు పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని షీ టీం ఎస్సై వి. హైమ అన్నారు. జిల్లా లోని దోనబండ శ్రీ చైతన్య హై స్కూల్ లో షి టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించిండం జరిగింది, ఈ సందర్భంగా షి టీమ్ సిబ్బంది ఎస్ ఐ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న షీ టీమ్ దాని యొక్క



ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, మానవ అక్రమ రవాణా,ఫోక్సో చట్టాల గురించి, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టిజింగ్, %ట-ాూఖీజు% అప్లికేషన్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ క్రైమ్స్ మరియు సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజ రుగ్మతల గురించి సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి ,మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని మహిళలు,బాలబాలికలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా రామగుండం షీ టీమ్ నెంబర్ 6303923700 కు ఫిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే షీ టీమ్ నెంబర్ కు తెలపాలని, షీ టీమ్ పోలీసులు ద్వారా విద్యాసంస్థల వద్ద,రద్దీ ప్రదేశాల్లో సివిల్ డ్రస్ లలో నిత్యం తిరుగుతూ నిఘా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా షి టీమ్ మహిళా కానిస్టేబుల్ జ్యోతి, శ్రీలత, భరోసా సెంటర్ కో ఆర్డినేటర్ విజయ,సబ్ ఆర్డినెట్ పుష్పాలత, స్కూల్ కరస్పాండెంట్ రవి , ప్రిన్సిపాల్ దేవేందర్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్. ఆర్. ఎస్. దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల, జనవరి 31,(భారత శక్తి):లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్.ఆర్.ఎస్.-2020 లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ కమిషనర్లు, నీటిపారుదల శాఖ



అధికారులతో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిశీలన ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియను ఫిబ్రవరి 20వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను వేగవంతం చేయాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, వార్డుల నుంచి ప్రతిరోజు ప్రతి ఇంటి నుండి తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డులకు తరలించాలని, బయో మైనింగ్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలో 10 లక్షల రూపాయల నిధులతో కంపోస్ట్ షెడ్డు నిర్మాణ పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రిసోర్స్ పర్సన్ సమన్వయంతో వార్డులలో పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, తడి చెత్త, పొడి చెత్త లను వేరువేరుగా నిల్వచేసి అందించేలా వివరించాలని తెలిపారు. అన్ని వార్డులలో నిరంతరాయంగా ప్రతిరోజు త్రాగునీటి సరఫరా జరిగేలా పర్యవేక్షించాలని, వేసవికాలం సమీపిస్తున్నందున తాగునీటి సరఫరాపై ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ, సరైన అనుమతులు లేని నిర్మాణాలపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, సరైన అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.

# భారత శక్తి 2025 వ సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించిన డి ఆర్ ఓ.



భారత శక్తి బ్యూరో, అనంతపురం, జనవరి 31: అనంతపురం



జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కేశవ నాయుడు మరియు సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు పూలశెట్టి చలపతి భారత శక్తి క్యాలెండర్ను ఆవిష్కరించారు.

డిఆర్ఓ కేశవ నాయుడు మాట్లాడుతూ భార శక్తి దినపత్రిక క్యాలెండర్ చాలా అందంగా ప్రచురించడం వల్ల అద్భుతంగా ఉందని గుర్తు చేశారు. పాత్రికేయులది విధి నిర్వహణలో ప్రజల పక్షం కావాలని సూచించారు.డి ఆర్ ఓ భారత శక్తి ఎడిటర్ కె పి రెడ్డి, బారత శక్తి అనంతపురం బ్యూరో మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# గూడూరు లో వైభవం గా కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

తిరుపతి జిల్లా ప్రతినిధి, జనవరి 31, (భారత శక్తి) : తిరుపతి జిల్లా గూడూరు పట్టణం లోని ఆర్యవైశ్య కుటుంబం ఆధ్వర్యంలో, గూడూరు పట్టణం లోని కన్యకా పరమేశ్వరి అమ్మ వారి గుడిలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, అగ్నిగుండం ఏర్పాటు చేసి అమ్మ వారికి హారతి ఇచ్చారు.వందల సంఖ్యలోవాసవి అమ్మ వారి భక్తులు హాజరై అమ్మ వారిని దర్శంచుకొని, అగ్నిగుండం కి పూజలునిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కి, గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి పాలాభిషేకం నిర్వహించిన గూడూరు ఆర్యవైశ్య కుటుంబ%శీ% కన్యకా పరమేశ్వరి దేవస్థానం మాజీ చైర్మన్ సుధాకర్ మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ఎన్నోసార్లు ఆర్య వైశ్యులు, కన్యకా పరమేశ్వరి అమ్మ వారు అగ్నిగుండం లో ఆత్మార్పణం చేసిన రోజును ప్రభుత్వపండుగగా గుర్తించాలని కోరడమైనది. అలాగే గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి పలుమార్లు ఈ విషయం గురించి చెప్పడం జరిగింది అని, సునీల్ కుమార్, ముఖ్యమంత్రి చంద్రబాబు కి చెప్పడం జరిగింది అన్నారు.ఆర్యవైశ్యుల కోరిక ని మన్నించి నిన్నటి రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కన్యకా పరమేశ్వరమ్మ అగ్ని గుండం లో ఆత్మార్పణం చేసిన రోజు ని ప్రభుత్వపండుగ గా గుర్తించి, ఈరోజు ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికం గా నిర్వహించడం చాలా సంతోషం దాయకం అన్నారు. ఈరోజు గూడూరు ఆర్య వైశ్యులసంఘం ఆధ్వర్యంలోకన్యకా పరమేశ్వరి కి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయ మంత్రి రామనారాయణ రెడ్డి, గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ పేరు మీద విశేషపూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కూటమి ప్రభుత్వం మరో 30సంవత్సరాలపాటు ఆంధ్రప్రదేశ్ లో అధికారం లో ఉండాలని, మా సునీల్ కుమార్ మళ్ళీ మళ్ళీ గూడూరు ఎమ్మెల్యే అయి ఈసారి మంత్రి పదవి అలంకరించాలని కన్యకా పరమేశ్వరి ని వేడుకున్నామని తెలియజేసారు. ఆర్యవైశ్యులు ఎల్లప్పుడూ చంద్రబాబు నాయుడు తోనే ఉంటారని, గూడూరు లో మాత్రం సునీల్ కుమార్ వెంటే ఉంటామని తెలిపారు.అనంతరం గాంధీ బొమ్మ కేంద్రం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రామనారాయణ రెడ్డి, డాక్టర్ సునీల్ కుమార్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.

# బోనకల్ ట్రాక్టర్ ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సౌకర్యం అందించాలి: ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, జనవరి 31: బోనకల్ మండల కేంద్రంలో శుక్రవారం ఉదయం జరిగిన ట్రాక్టర్ ప్రమాదం లో కూలీలు గాయపడ్డ సంఘటన పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన గురించి స్థానిక నాయకులను ఫోన్లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని హాస్పటల్ సూపరింటెంట్ ను ఆదేశించారు. మృతిచెందిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అయితే ఈ ట్రాక్టర్ ప్రమాదంలో బోనకల్ నుండి ఆంధ్ర ప్రాంతానికి మిర్చి కోతకు సుమారు 30 మంది కూలీలు వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తా కొట్టింది.

# విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నిత్యవిద్యార్థే :జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, జనవరి 31(భారత శక్తి):విద్యార్థులు నిరంతరం క్రమశిక్షణతో నేర్చుకుంటూ తమకంటూ ఒక బ్రాండ్ సృష్టించుకునేలా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ నిర్వాహకులు 8 కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన ల్యాబ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్కారు బడుల్లో చదివే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. మన ఆర్థిక నేపథ్యాలు ఎలా ఉన్నా.చదువును నమ్ముకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష



కోఆర్డినేటర్ అశోక్, హెచ్ఎం రాజేందర్, ఫౌండేషన్ సభ్యులు సూర్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# పదవీవిరమణ పొందిన పోలీసులకు సన్మానం

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి31:వరంగల్ కమిషనరేట్ పరిధిలో సుదీర్ఘకాలం విధులు నిర్వహించి పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్. ఐ లు సారంగపాణి, రవీందర్, రమేష్, గోవర్ధన్ లను వరంగల్ పోలీస్



కమిషనర్ అంబర్ అంబర్ కిషోర్ ఝా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ మీసేవలను నేటి తరం పోలీసులకు ఆదర్శంగా నిలుస్తాయని పదవీ విరమణ తర్వాత కూడా మీ గౌరవం తగ్గదని, ఆరోగ్యం శ్రద్ధ వహించాలని నిత్యం వ్యాయామం కొరకు కొద్ది సమయాన్ని కేటాయించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, సురేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి, సురేంద్ర, ఆర్.ఐలు సతీష్ , శ్రీనివాస్ ఆర్. ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించండి:కమిషనర్ ఎన్.మౌర్య



తిరుపతి జిల్లా ప్రతినిధి,జనవరి 31, (భారత శక్తి ): తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని గృహాల వద్ద, వాణిజ్య సముదాయాల్లోను ప్రతి రోజూ తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని కమిషనర్ మౌర్య పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని 33 వ వార్డు స్కావెంజర్స్ కాలని, రైల్వే కాలని, తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్ దూది కుమారి, హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి శుక్రవారం ఉదయం తనిఖీలు నిర్వహించారు. వార్డులోని ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రాంతాల్లోని గృహాలకు, వాణిజ్య సముదాయాలకు ప్రతి రోజు వాహనాలు వెళ్లి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని అన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా తమ సిబ్బందికి అందించాలని అన్నారు. దుకాణాల వద్ద చేత బుట్టలను పరిశీలించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, ప్రతి ఒక్కరు చెత్త బుట్టలు వాడాలని అన్నారు. మురుగు కాలువలు మరమ్మత్తు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. స్కావెంజర్స్ కాలని వాసులకు కావాల్సిన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, డి.ఈ.రాజు, ఏసిపి బాలాజి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# రథ సప్తమి సందర్భంగా సిఫారసు లేఖల దర్శనాలు పూర్తిగా రద్దు: టీటీడి

తిరుపతి జిల్లా ప్రతినిధి, జనవరి 31, భారత శక్తి :- రథసప్తమి నేపథ్యంలో, ఇవాళ్టి టీటీడీ పాలకమండలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. రథసప్తమి సందర్భంగా సిఫారసు లేఖల దర్శనాలు పూర్తిగా రద్దు చేయనున్నారు. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. రథసప్తమి రోజున శ్రీవారి దర్శనానికి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సిఫారసు లేఖల దర్శనాల రద్దుతో పాటు, తిరుపతిలో జారీ చేసే సర్వదర్శనం టోకెన్లు కూడా రద్దు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు వివరించారు. నేరుగా వచ్చే భక్తులకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా అనుమతిస్తామని వెల్లడించారు. పలు ఆర్జిత సేవలను ఏకాంతంగా నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. మాడవీధుల్లో వాహన సేవలకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. మాడ వీధుల్లో భక్తులకు ఎండ, చలి నుంచి రక్షణకు ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని బీఆర్ నాయుడు తెలిపారు. రథసప్తమికి భారీగా తరలి వచ్చే భక్తులను దృష్టిలో ఉంచుకుని 8 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కాగా, రథసప్తమి పర్వదినం సందర్భంగా 2 లక్షల మందికి పైగా భక్తులు తిరుమల వస్తారని టీటీడీ అంచనా వేస్తోంది. రథసప్తమి నాడు తిరుమల శ్రీవారు ఏడు వాహనాలపై భక్తులకు కనువిందు చేయనున్నారు.

# 36 వ రహదారి భద్రతా మాసోత్సవాలు



తిరుపతి జిల్లా ప్రతినిధి, జనవరి 31, (భారత శక్తి) : 36 వ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా తిరుపతి నగరం లోని స్విమ్స్ హాస్పిటల్ సర్కిల్లో స్థానిక జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీమతి అతికానాజ్ మరియు రహదారి భద్రతా విభాగ వైద్యురాలు డాక్టర్ పూజ వాణి ఉపాధ్యాయ గుడ్ సమారిటన్ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారి ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులని తక్షణమే వైద్యశాలకు తరలించే ప్రక్రియలో సహాయపడే ఒక మంచి సమారిటన్ ను గుర్తించి వారికి ప్రోత్సాహకంగా బహుమతి రూపంలో 5000 రూపాయలు నగదు మరియు ప్రశంసా పత్రం ఇవ్వబడునని ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు. రహదారి లో ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రుని తరలించే అంశంలో సహాయపడిన వ్యక్తికి పోలీస్ నుంచి మరియు న్యాయస్థానం నుంచి సరైన రక్షణ ఉంటుందని మోటారోహణ చట్టం 1988 లోని సెక్షన్ 134 %cా%, మరియు సెంట్రల్ మోటార్ వెహికల్ రూల్స్ 168 %cి% 169 ల ద్వారా చట్టబద్ధమైన రక్షణ కల్పించబడిందని మోటార్ వాహనాలు తనిఖీ అధికారి శ్రీమతి అతికా నాజ్ తెలియజేశారు.ఈ చట్టం ప్రకారం క్షతగాత్రులకు సాయం చేసిన వ్యక్తి యొక్క వివరాలు తెలపవలసిన నిర్దిష్ట అవసరం లేదని కూడా తెలియజేశారు. వైద్యురాలు పూజ వాణి జయరాం మాట్లాడుతూ రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంట అంటే గోల్డ్ అవర్ లోపు బాధితులకు సరైన వైద్య చికిత్స అందితే ప్రాణాలు కాపాడవచ్చని అందువలన ఈ గుడ్ సమారిటన్ చట్టం ఉపయోగపడుతుందని తెలియజేశారు. పాత మెటర్నిటీ ఆసుపత్రి నుండి సిమ్స్ హాస్పిటల్ వరకు జిల్లా ప్రధాన వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది తో ప్రచార ర్యాలీ నిర్వహించారు.

# అభయారణ్యంలోని ప్రధాన ప్రాంతం గుండా వెళ్ళే వాహనాలకు పర్యావరణ రుసుము: జిల్లా అటవీ అధికారి శివ్ఆశిష్ సింగ్



మంచిర్యాల, జనవరి 31,(భారత శక్తి):జిల్లాలోని చెన్నూరు డివిజన్ ప్రాణహిత కృష్ణ జింకల వన్యప్రాణుల అభయారణ్యం ప్రధాన ప్రాంతం గుండా వెళ్లే వాహనాల నుండి పర్యావరణ రుసుము వసూలు చేయడం కొరకు ప్రతిపాదించడం జరిగిందని జిల్లా అటవీ అధికారి శివ్ఆశిష్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూరు డివిజన్ పరిధిలోని ప్రాణహిత కృష్ణ జింకల అభయారణ్యంలోకి ప్రవేశించే వాహనాలకు పర్యావరణ రుసుము వసూలు చేసేందుకు యెంచపల్లి రక్షిత అటవీ ప్రాంతంలోని కంపార్ట్మెంట్ నం.329 లో, కోటపల్లి క్షేత్రంలోని పార్పల్లి, చెన్నూర్ క్షేత్రంలోని కిష్టంపేట బీట్ వై -జంక్షన్ వద్ద 2 చెక్ పాయింట్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. అభయారణ్యంలోని ప్రధాన ప్రాంతం గుండా వెళ్లే రహదారిలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, వాటర్ బాటిల్లు, విస్మరించిన ఆహార పదార్థాలు లేకుండా ఉంచడం ప్రధాన ఉద్దేశంగా పర్యావరణ రుసుము వసూలు చేసేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు.

# బోనకల్ ట్రాక్టర్ ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ కమల్ రాజు,మాజీ ఎమ్మెల్యే కొండబాల

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 31:బోనకల్ సాగర్ కాల్వ సమీపంలో జరిగిన యాక్సిడెంట్ లో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెంది చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది అని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు అన్నారు.మృతి చెందిన యార్లగడ్డ వరమ్మ మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి,వారి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు. పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ మండల నాయకులు బానోతుకొండ, బంధం శ్రీనివాసరావు, నమస్తే తెలంగాణ విలేకరి తమ్మారావు బ్రహ్మా%శీ%, వోందుగుల నాగేశ్వరరావు ఉన్నారు.లింగాల కమల్ రాజు మాట్లాడుతూ చనిపోయిన కుటుంబానికి 20 లక్షలు మరియు గాయపడ్డ కుటుంబాలకు 10 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy